రుకొండ సైనిక స్కూల్
పరీక్షల్లో విజయభేరి!
టాటోరియల్ కాలేజి,
రటిపాడు రోడ్, గుంటూరు-7.
ఫోన్ 21702
డిఫెన్స్ కలవు ఎన్ , ఎన్.డి., మిలిటరీ సర్వీసెస్
సిడ్స్ & రిక్రూట్స్ - గలవు.

HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — శుక్రవారం — 29-9-82 — సంపుటం: 65 — సంచిక: 177 — పేజీలు: 8 — వెల: 50 పైసలు ★ HYDERABAD EDITION



పెరియకుళం ఎన్నిక ఫలితం దృష్ట్యా తమిళనాడు పి. సి. సి. (ఐ) రద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28
పెరియ కుళం ఎన్నికలో కాంగ్రెస్ (ఐ) విజయం, పార్టీ అభ్యర్థి ధరాపతుమ్ ఓడిపోవడం పార్టీ కేంద్ర నాయకత్వానికి దిగ్భ్రాంతి, ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని ఈ పరిణామాలు సూచించాయి.

ఈ పరాజయానికి బాధ్యతను తమిళనాడు పి. సి. సి. (ఐ) పై పెడుతూ శ్రీమతి ఇందిరా గాంధి పి. సి. సి. (ఐ)ను పేరెనే రద్దుచేశారు. పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎం.పి. సుబ్రహ్మణ్యంను తొలగించారు.

ఆమె తాత్కాలికంగా పి. సి. సి (ఐ) అధ్యక్షురాలుగా శ్రీమతి ఎం. చంద్రశేఖర్‌ను నియమించినట్లు ఎ. ఐ. సి. సి (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రావు ప్రకటించారు.

రెండు మూడు వారాలలో కొత్త పి. సి. సి. (ఐ) ఏర్పాటు చేయడం పి. సి. సి. (ఐ) అధ్యక్షుడిని నియమించడం జరుగుతుందని. సంస్థను పటిష్టం చేయడానికి పార్టీలో తిమ్మకొనబడతాయని అమె అన్నారు.

సముచిత చర్య

మద్రాసు, సెప్టెంబరు 28
పెరియకుళం ఎన్నికి ఫలితం ఎంతో విశ్రాంతిని, ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని ఈ సందర్భంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దు చేయడాన్ని ఏ. ఐ. సి. సి. (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి తీసుకున్న నిర్ణయం అత్యంత సముచితమైనది. సకాలమైనది అని రద్దు చేయబడిన టి. ఎన్. సి. సి (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎం. పి. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.

ఆయన ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ కొత్తగా టి ఎన్.సి.సి. (ఐ) కి అధ్యక్షురాలిగా నియమించబడిన శ్రీమతి మరగరం చంద్రశేఖర్‌కు తన పూర్తి సహకారం ఉంటుందని కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలంతా ఆమెకు పూర్తి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ (ఐ) ఉపాధ్యక్షులు తన అభ్యర్థిని నిలబెట్టారు. ఏ ఐ ఏ.డి.ఎం.కె. అభ్యర్థి ఉపసంహరించుకోవటం జరిగింది కూడా కాంగ్రెస్ (ఐ) వ్యర్థ ప్రయత్నం చేసింది.

ప్రజల తీర్పును తమిళనాడు రాజకీయాలలో "కలుపు"గా ఉన్న ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. కరుణానిధి తగ్గించగలరని అతనున్న బలమూల్యం. ఏ ఐ ఏ.డి.ఎం.కె నాయకుడు శ్రీ ఎం. రామచంద్రన్ తెలిపారు.

పాలక వర్గం డబ్బును అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, హింసాకాండలకు, పట్టపిడ్డమైన చర్యలకు పాల్పడిందని అయినప్పటికీ డి.ఎం.కె. అభ్యర్థికి 1.5వ లక్షల ఓటు వచ్చాయని డి. ఎం. కె. అధ్యక్షుడు శ్రీ కరుణానిధి ఒక ప్రకటనలో తెల్పారు.

ఈ ఉప ఎన్నిక ఫలితంపై తమిళనాడులని రాజకీయ వర్గాలు తమ తమ చర్యలు జరపవలసి వస్తుంది. అయితే కండక్టరు ఉద్యమం వల్ల తీవ్రమవుతాయి, యంత్రాలు కాని పాడవలేదు.

రసాయనిక ఫ్యాక్టరీలో ప్రేలుడు: 164 మంది పిల్లలకు అస్వస్థత

మనీలా, సెప్టెంబరు 28
ఈ వరిపరిశ్రమల్లో కాలూకిన్ నగరంలో ఒక రసాయనిక ఫ్యాక్టరీలో అమ్మోనియా చేంబర్‌లో ప్రేలుడు సంభవించి ఐదేళ్ల వయస్సులోపల 164 మంది పిల్లలు అస్వస్థతకు గురయ్యారని వారిని ఆస్పత్రిలో చేర్చారని వార్తలు తెల్పుతున్నాయి. ఈ పిల్లలకు డయేరియా, వాంతులు, దగ్గు, తలనొప్పి, గుండెనొప్పి మున్నగు లక్షణాలు కనబడాయి. 3 2 కిలోమీటర్ల వ్యాప్తంలోని ప్రాంతంలో ఉన్న ప్రజలను ఖాళీ చేయించినట్టు పోలీసులు తెల్పారు.

పూనె వాతావరణ కేంద్రంపై పిడుగు

పూనె, సెప్టెంబరు 28
ఇప్పటి కేంద్ర వాతావరణ అబ్జర్వేటరీ భవనంపై ఈ రోజు సాయంత్రం భారీ పిడుగు కూలినప్పుడు నిప్పు గుడిచింది. అయితే కండక్టరు ఉద్యమం వల్ల తీవ్రతనంకావి, యంత్రాలు కాని పాడవలేదు.

రాష్ట్రపతితో ప్రధాని చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:
ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ రోజు ఉదయం రాష్ట్రపతి భవన్ వెళ్ళి రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్‌ను కలుసుకున్నారు. శ్రీమతి గాంధి రాష్ట్రపతితో దాదాపు 45 నిముషాలపేపు మాట్లాడారు.



దొంగతనానికి వచ్చినవారు వదేసిన బీడీతో అంటుకున్న చమురు బావి

బరోడా, సెప్టెంబరు 28
దెబ్బా చమురు క్షేత్రంలోని ఒక చమురు బావిలో మంటలను ఆర్పడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. దెబ్బా చమురు క్షేత్రం ఇక్కడికి 45 కిలోమీటర్ల దూరంలో వున్నది. ఆదివారంరాత్రి అక్కడ చమురు బావిలో మంటలు మొదలయాయి.

సోమవారం సాయంత్రం మంటలు ఆర్పే ప్రయత్నం ప్రారంభమైంది. వీటి కారణంగా రాత్రికి మంటలు ఆగిపోయింది. కక్కుగ్రామానికి చెందిన వీళ్ళు తిమకు వచ్చే ఏర్పాటు చేసినట్టు మంగళవారం ఉదయం అగ్నిమాపక దళం అధికారి చెప్పారు.

నిప్పంటుకున్న చమురు బావి మంటి క్రూడాయిల్ దొంగతనానికి వచ్చినవారు నిర్లక్ష్యంగా వెళిగించిన బీడీలు విసిరి వేయడంవల్ల అగ్ని ప్రమాదం సంభవించి వుండొచ్చని భావిస్తున్నారు.

అగ్నిప్రమాదం గురించి సోమవారం సాయంత్రానికిగాని ఓ. యన్. జి. సి. తమకు తెలియజేయలేదని అగ్ని మాపక దళం అధికారి వివరించారు.

చమురు బావిలోని వివరీతమయిన ఉధృతంతో మంటలు లేస్తున్నాయని, పక్కనున్న చమురు, గాను బావులు అంటుకోకుండా జాగ్రత్త చర్యలు గైకొన్నామని ఓ.యన్.జి.సి. అధికారులు చెప్పారు.

ఆదివారంరాత్రి చమురుబావి వద్దకు వెళ్ళిన వింధుతుని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాల్పు గాయాలతో అస్పత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురిని ఇప్పటికే అరెస్టు చేశారు. చమురుబావి అంటుకున్నప్పుడు వీరికి పక్క కాలిపోయినట్టుందని భావిస్తున్నారు.

వీరిలో ఒకరు మరణించారు.

చమురుబావివద్ద పడివున్న ఆయిల్ టాంకర్‌ను, స్కూటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన చమురు తీసుకు వెళ్ళేందుకు వాడు టాంకర్‌ను తెచ్చాడు.

ఓ.ఎన్.జి.సి. సిబ్బందులు చమురు బావిలో మంటలను ఆర్పడానికి త్రివిధ అత్యవసర వసతాన్ని అమలుపరిచడం ప్రారంభించారు.

ఓ.ఎన్.జి.సి. అధ్యక్షుడు కల్పల్ ఎస్. పి. వర్మ రిత్రమండి వచ్చారు.

అయన ఈ వసతం వివరాలను తెలియజేస్తూ ప్రస్తుతం రసాయనాలతో తడిపివేయడం జరుగుతున్నారని దాని వల్ల ప్రయోజనం లేకపోతే బావిని ధ్వంసం చేయాలని భావిస్తున్నారని తెల్పారు.

వారు సూచించిన మూడో పద్ధతి ఏమిటంటే బిడేశీ నిపుణులను పిలిపించి వారి సలహా అడగడం.

ఈ మంటలవల్ల ఇతర చమురు స్థావరాలకు ఎట్టి ప్రమాదం లేదని కల్పల్ వర్మ తెల్పారు.

పిటి టాంకర్లను తెచ్చిపెట్టడంలో సాయపడినవారిని జిల్లా అధికారులను, సేనాధికారులను కోరినట్టు అయన చెప్పారు.

మంటలు మూడురోజుల్లో అదుపులోకి రాగలవన్న ఆశాభావాన్ని అయన వ్యక్తం చేశారు.

చమురును దొంగిలించే ప్రయత్నం జరగడం చాలా తీవ్రమైన విషయమని, ఈ కుంభకోణాన్ని వెలికి తీయడానికి రహస్య వసాధారణాలనే దర్యాప్తు చేయించాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కుంభకోణంతో కొందరు ఓ. ఎన్. జి. సి. సిబ్బందికి సంబంధం ఉండే అవకాశం లేకపోలేదన్నారు.

★ కేరళలో తాగుబోతులసంఘం

కేరళలో తాగుబోతులంతా తరచు జరుగుతున్న పరిణామాన్ని నిరసిస్తూ ఒక సంఘాన్ని పెట్టుకున్నారు. ఈ సంఘం ప్రధాన కార్యాలయం కొడుంగల్లూరులో పెట్టారు. ఈ సంఘానికి ఎం ఎ షరీఫ్‌ను అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

సంఘం ఏర్పాటుకాగానే తమ కోర్కెలేమిటో వారు ముఖ్యమంత్రి నెచినవరేశారు. కేరళలో బ్రాందీ విస్కీ వగైరాలు, సారా మొదలైన దేశవాళీ ద్రవపదార్థాలు తక్కువ ధరలో దొరకేలమ్మి వ్యాపారులు తాగేవారిని దగా చేస్తున్నారని ఇలా జరగకుండా నిరోధించడానికి వీటన్నిటికి ధర నిర్ణయించి రాష్ట్రమంతటా ఒక ధర వుండేలా చూడాలన్నది వారి మొదటి కోరిక. తాగేవారు ఇతర తాగుడు అనేక మైన సాలను గురవుతున్నారని ఈ మోసాలను ఆరికట్టడానికి ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని కూడా వారు కోరుతున్నారు.

★ పాగతాగడం తగ్గి ఇదికాని....

పొగతాగడం చాలా చెడ్డ అని ప్రపంచంలో అన్నిదేశాలూ ప్రచారం చేస్తున్నారు. అలాగే స్వీడన్ కూడ ప్రచారాన్ని చేస్తూనే వచ్చింది. స్వీడన్ ప్రజలు ప్రభుత్వం మాటలను మన్నించి పొగతాగడం తగ్గించి తక్కువ పొగ్గాకు పీల్చడం మొదలెట్టారని తేలింది.

అయితే గత సంవత్సరంలో స్వీడన్‌లో జర్దా చేయడం పెరిగింది అయింది. పొగ తాగడం ఏ మేరకు తగ్గిందో అదే మేరకు పొగాకు నమలడం పెరుగుతున్నది. నమిలే పొగాకుకు గిరాకీ ఎంత పెరిగిందంటే, స్వీడన్‌లో కూడ కక్కుర్తి, ఆర్థికమాంద్యం వల్ల పార్టీలు మూసివేయబడుతుంటే ఇటీవలనే ఒక జర్దా తయారీ ఫ్యాక్టరీ తెరిచారు.

స్వీడన్ ప్రజలు ప్రస్తుతం ఏడాదికి కాలుగువేల టన్నుల జర్దా నమిలి తన్నారు. తలవరి లెక్కలతోనే ప్రతి ఇద్దరికి ఏడాదికి అర్థికిలో జర్దా కిటు నట్టు శేషమంది అయితే ఈ అలవాటు ఏడు ఏళ్ళు ఏడు నిండిన తరువాత వీరు ఒక్కొక్కరు అయిదు కిలోల జర్దా తింటున్నట్టా లెక్క వేయాలి

★ ఒకే కాన్పులో అయిదుగుర. బిడ్డలు

ఫిన్లాండ్ దక్షిణ ప్రాంతంలోని మంటాపెల్లియర్ పట్టణంలో గత మంగళవారం 32 ఏళ్ళ మహిళ ఒకే కాన్పులో 5గురు పిల్లలనుకన్నది. వారిలో నలుగురు ఆడపిల్లలు, ఒకరు మగ పిల్లవాడు ఒక ఆడ పిల్ల దక్షిణపోగా మిగిలినవలుగురుమాత్రం సజీవంగా ఉన్నారు.

జతకున్న వలుగురు పిల్లలు కిలో గ్రాము, 980 గ్రాములు, 720 గ్రాములు 710 గ్రాముల బరువున్నారు. వారి రోగ్యం గానేవున్నది. ఆమె కాబోయే పెళ్ళికొడుకు విశ్వవిద్యాలయంలో టీచరు. తండ్రి రిటైర్డ్ ఇంజనీరు.

★ మరణించాక శుభాకాంక్షలు

తిరుపతి లోక్‌సభ సభ్యుడు ఎస్ వెంకటరమణ మరణించిన 3 వ్యక్తుల లోక్‌సభ స్పీకర్ బలరాం జాఖర్ తీయన ఇంకా ఇన్నేళ్ళు బతకాలనే అతనికి వ్యక్తం చేస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారట! బాగే అయినప్పటికీ ఏమైనా హడావుడిలో పత్రికలు కూడ జరిపించిన వంగతి ఏమో అంటే అయన ఆధ్వర్యంలోనే లోక్‌సభ సంతాప తీర్మానం కూడా ఆమోదించిందట.

బీరూట్ హత్యలపై ఇస్రాయెల్ న్యాయవిచారణ

జెరూసలేం, సెప్టెంబర్ 28
పశ్చిమ బీరూట్‌లోని రెండు పాలస్తీనా శిబిరాలలో జరిగిన పాలస్తీనా వారుల మారణకాండపై న్యాయ విచారణ జరపడానికి ఇస్రాయిల్ ప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించింది.

నేరిక్కడ జరిగిన ఇస్రాయిలీ మంత్రివర్గ సమావేశంలో పశ్చిమ బీరూట్‌లో జరిగిన తరువాత హత్యాకాండపై న్యాయవిచారణ జరపడానికి ఒక కమిషన్‌ను నియమించడానికి ప్రధాన మంత్రి శ్రీ బెగిన్ నిర్ణయించారు. శ్రీ బెగిన్ ఇంతకుముందు న్యాయ విచారణ జరపడానికి వప్పేమీ అంగీకరించలేదు.

ఇదిలా ఉండగా బీరూట్ నుంచి ఇస్రాయిల్ సైన్యాలింకా వెనక్కి పైదొలగలేదని విశ్వసనీయంగా తెలిసింది. కాని ఇతర స్థావరాల నుంచి ఇస్రాయిల్ సైన్యం వైదొలగినప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రం ఇంకా వారి ఆధీనంలోనే ఉన్నదని.

పి. ఎల్. ఓ. సేనాధిపతి మరణం

డెమాస్కస్, సెప్టెంబరు 28:
పాలస్తీనా విమోచనసంస్థ సైనిక కార్యకలాపాల అధినేత సాదీ సాయిర్ సోమవారం రాత్రి డెమాస్కస్ మైదానంలో దొంగదెబ్బగా జరిగిన కత్తిపులదాడిలో ప్రాణాలు కోల్పోయారు.

పాలస్తీనా వార్తాసంస్థ వఫా ఈ విషయాన్ని వెల్లడించింది. లెబనాన్‌లోని బారెక్ ప్రాంతంలో పాలస్తీనా స్థావరాలను తనిఖీచేస్తున్నప్పుడు అయనపై కత్తులు కాల్పులు జరిపారని వఫా యింతకుముందు ప్రకటించింది.

తలపై గాయం తగిలిన సాదీ సాయిర్‌ను తక్షణం హాస్పిటల్‌కు తరలించారు. అయన మరణించినట్లు వార్తలు ప్రకటించారు.

హుస్సేన్‌సాగర్‌లో రెండు శవాలు

హైదరాబాదు, సెప్టెంబర్ 28:
పోలీసులు నేడు నగరంలో హుస్సేన్‌సాగర్ చెరువులోనుంచి రెండు శవాలను వెలికితీశారు. ఇది వురువుల శవాలు.

ఈ రెండుశవాలలో ఒకదానిని పోలీసులు గుర్తుపట్టారు. అది బాబూ జగజీవన్‌రాం కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిదని. రెండో శవాన్నిమాత్రం ఇంకా గుర్తుపట్టలేదు. పోస్టుమార్టంకొరకు రెండు శవాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సైఫాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

శవాలను గుర్తుపట్టి వారికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవి హత్యలా లేక ఆత్మహత్యలా అనే విషయాలను రేపు చెప్పగలమని సికింద్రాబాద్ పోలీసులు చెప్పారు. (హి. స.)

పట్టాలు తప్పిన రైలు బోగీ

చిత్తూరు, సెప్టెంబరు 28
చిత్తూరు రైలు స్టేషనుకు 16 కిలోమీటర్ల దూరంలో పాయనాపల్లి రామాపురం ఇత్యాదులు మంగళవారం ఉదయం కాట్పాడి-తిరుపతి పాసింజరు రైల్లోని ఒక బోగీ పట్టాలు తప్పింది. ప్రాణనష్టమేమీ సంభవించలేదు. కాని రైలు మార్గం కొంత పాడైంది.

ముందుకాళ్లు లేని దూడ

తమిళనాడు గుడియాత్తంలో ఈ వింత దూడ జన్మించింది. దీనికి ముందుకాళ్లు రెండూ లేవు.

మంత్రివర్గ నిర్మాణంపై ఐ. కాం. లో తీవ్ర అసంతృప్తి: అక్టోబరు 3 తరవాత రాజీనామాలు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 28
రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణంపట్ల కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్‌లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. వివిధ జిల్లాలు, వర్గాలకు చెందిన కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్లు మంత్రివర్గంలో స్థానం కోసం ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డిపై ఒత్తిడులు తేవడం ఎక్కువయింది.

గిరిజన ప్రతినిధి శ్రీ అమర్‌సింగ్ గాక, వారి ఇద్దరికి మాత్రమే మంత్రివర్గంలోకి తీసుకుంటామని, మంత్రివర్గ విస్తరణ ప్రసక్తే లేదని గత ఆదివారం ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై కాపు కులస్థుని మంత్రివర్గంలోకి తీసుకోనందుకు కాపు లెజిస్లేచర్లు తీవ్ర అసంతృప్తిలో వున్నారు. గత ఆదివారం కాకినాడలో రాష్ట్రస్థాయి కాపు మహాసభ జరిగింది. కొన్ని జిల్లాల నుండి దాదాపు వదివేల మంది ఆ సమావేశానికి హాజరైనట్లు చెబుతున్నారు అందుగుడు లెజిస్లేచర్లు మాత్రం ఆ సమావేశానికి హాజరయ్యారు.

తూర్పుగోదావరి జిల్లాలోనే తొమ్మిది మంది కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్లు కాపు కులంవారు వున్నారని, ఆ జిల్లా నుండి కాపు కులంవారిని కాబినెట్ హోదాలో మంత్రివర్గంలోకి తీసుకోవాలని కొందరు అంటున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని తొమ్మిది కాపు లెజిస్లేచర్లలో, ముగ్గురు జనతా పార్టీ టికెట్‌పై ఎన్నికై, కాంగ్రెస్ (ఐ) లో చేరిన వారని కాపు కుల్ల అంతా శ్రీమతి గాంధి అండన వున్నారని వాదించడం తగదని కొందరు అంటున్నారు. తూర్పుగోదావరి జిల్లా కాపులు ఎక్కువ మంది ఇందిరా కాంగ్రెస్ టికెట్ కోసం 1978లో దరఖాస్తు చేశారు, అక్కడ ఎక్కువ మంది గెలిచారని, పశ్చిమ గోదావరి జిల్లాలో కాపులంతా అప్పుడు రెడ్డి కాంగ్రెస్ టికెట్లపై పోటీచేయడం వల్ల పోటీ పోయారని, అందువల్ల కాపులంతా శ్రీమతి గాంధిని బలపరుస్తున్న దనడం హేతుబద్ధంగాలేదని కొందరు అన్నారు.

మంత్రివర్గంలో స్థానం లభించనందున కాపులందరు అంతా లెజిస్లేటర్ పదవులకు రాజీనామా చేయాలని వాదించడం కాకినాడ సభలో ప్రసంగించిన విధంగా ఉందని కొందరు అంటున్నారు.

ఇప్పుడు మంత్రి పదవులు తమకు వర్గాలు యివ్వకపోతే కాంగ్రెస్ (ఐ) పార్టీకి రాజీనామా చేస్తామని బెదరించేవారు ఎక్కువ అయ్యాయి, అక్టోబర్ మూడవ తేదీ తర్వాత మారింది. పార్టీకి రాజీ

(6-వ పేజీ చూడుడు)

ముందుకు సాగని అస్సాం చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:
మంగళవారం సాయంత్రం రక్షణ మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ అస్సాం ఉద్యమ నాయకుల మధ్య ఇష్టాగోష్ఠిగా జరిగిన రెండవ విడత చర్చలలో కూడా అస్సాంలోని విదేశీయుల సమస్యపై ఎటువంటి అభివృద్ధి గోచరించలేదు.

రెండున్నర గంటలసేపు చర్చలు జరిగాక అఖిల అస్సాం గణసంగ్రామ పరిషత్ కన్వీనరు శ్రీ అతులిబోరా అఖిల అస్సాం విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ భృగు పూకన్ విలేకరులతో మాట్లాడుతూ, అస్సాం నుండి విదేశీయుల తరలింపు లేదా కనీసం అసెంబ్లీ ఎన్నికలముందు ఓటర్ల జాబితాలనుండి విదేశీయుల పేర్లను తొలగించడానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై ప్రభుత్వ వైఖరి ఏమాత్రం మారలేదని చెప్పారు.

ఈ సమస్యపై అధికారికమైన త్రైపాక్షిక చర్చలు రేపు ప్రారంభం కావలసి వుండగా ఇష్టాగోష్ఠి చర్చలను కొనసాగించడంవల్ల ఎట్టి ప్రయోజనం ఉండదని ఉద్యమ నాయకులు తెల్పారు.

అయితే శ్రీ వెంకట్రామన్‌తో చర్చలు జరిపాక ఉద్యమ నాయకులు కొందరు న్యాయశాఖమంత్రి శ్రీ జగన్నాథ్‌కౌశల్‌తో ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు. రక్షణమంత్రిసూచనపై ఈ సమావేశం జరిగింది.

శ్రీ వెంకట్రామన్, మరికొందరు మంత్రులతోపాటు అంతకుముందు ఐదుగురు ప్రతిపక్ష నాయకులతో సమావేశమయ్యారు. వారు శ్రీయుతులు రవీంద్ర వర్మ, ఎల్. కె. అద్వానీ, కె. పి. ఉన్నికృష్ణన్ సూర్జిత్‌సింగ్, యోగేంద్ర శర్మ.

అక్టోబరు 4 నుండి పార్లమెంటు సమావేశాలు జరుగుతాయి కాబట్టి వచ్చే నెల మధ్యవరకు ఇష్టాగోష్ఠి చర్చలు కొనసాగించాలని శ్రీ వెంకట్రామన్ భావిస్తున్నట్లు ఉద్యమ నాయకులు తెల్పారు.

అనందోత్సాహాలతో ఈద్ వేడుకలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28
ముస్లిం లందరు గా ఈద్ ఉల్ జుహాను నేడు దేశవ్యాప్తంగా అనందోత్సాహాలతో జరుపుకున్నారు.

దేశంలోని వివిధ ముస్లిములలో ముస్లిమ్‌లు ఉదయం ఈద్ ప్రార్థనలు జరిపి ఒకరి కొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు.

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దేశప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఢిల్లీలో ఈద్‌గా, జామామసీదులో భారీ సంఖ్యలో ముస్లిమ్‌లు సమాజ జరిపారు. ఇదిగాక పిరాముద్దీన్, వజీర్‌పూరీ, మోతీబేట్, పాహాడ్‌గంజ్ ఈద్‌గాలలోకూడా వేలాది మంది ఈద్ ప్రార్థనలు జరిపారు.

సామూహిక నమాజులు ఈ సందర్భంగా మంగళవారమే కార్యక్రమం ఏర్పాటు చేశాయి. ఇతర మత సంస్థలు ముస్లిమ్‌లకు ఈద్ శుభాకాంక్షలు తెలిపాయి.

మీరట్‌లో కాకి ఆదేశాలమేరకు ముస్లిమ్‌లు సామూహిక నమాజు చేయకుండా తమ ప్రాంతాలలోని మసీదులలో నమాజు చేశారు. స్థానిక కాంగ్రెస్ (ఐ) నాయకులు కలతతో ప్రాంతాలలో శాంతి మార్చ్ ఏర్పాటు చేశారు. జమ్మూలో 50 వేల మంది ముస్లిమ్‌లు నమాజు చేశారు.

హైదరాబాద్ ఈద్‌గాలో రెండు లక్షల మందికి పైగా ముస్లిమ్‌లు నమాజు చేశారు. మౌలానా ముఫ్తీ దీన్ ప్రార్థనలకు నాయకత్వం వహించారు.

ఈద్‌గాలో ప్రార్థనలకు ఆంధ్రప్రదేశ్ పక్షోర్చు, పిస్తోలు పైన ఏర్పాట్లు చేసింది.

పాట్నా గాంధీ మైదానంలో వేలాది ముస్లిమ్‌లు నమాజు చేశారు. నమాజు చేసినతరువాత బీహార్ గవర్నర్ శ్రీ అతికాఉర్ రహ్మాన్ కిద్వాయి, రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ నసీరుద్దీన్ హైదర్‌ఖాన్‌కూడా ఉన్నారు.

యు. పి. లో కొన్ని ప్రాంతాలలో నేడు ఈద్ పండుగ జరుపుకున్నారు. కాని లక్నోలో రేపు జరుపుకుంటారని తెలుస్తున్నది. (హి. స.)

ఆంధ్రపత్రిక కార్యాలయంలో మంత్రి మునుస్వామి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 28:
వ్యవసాయ తిరాన్ కాబ మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి మంగళవారం ఉదయం పగరంలోని వార్తాపత్రికల కార్యాలయాలు సందర్శించారు. సంపాదకులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఆంధ్రపత్రిక కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ సిబ్బందితో కొద్ది సేపు గడిపారు.

కలోడోస్టోవ్

మావారు నాలుగు బంగారాలు, నలభై ఎకరాల పొలం, నాలుగు కేజీల బంగారం అంతే మరి ఏమీ సంపాదించలేక పోయ్యారు!

నరసరావుపేట మున్సిపాలిటీ

నవరణ నోటీసు

25.9.82వ తేదిగల ఆంధ్ర దినపత్రికలో టెండర్లు 29.9.82 బుధవారం స్వీకరించబడును అనుటకు బదులుగా 9.9.82 (బుధవారం)గా ప్రచురించబడుట జరిగినది గాన దానిని 29.9.82 (బుధవారంగా) భావించవలెను.

కమీషనరు.

ప్రకటన

డబ్బు సంపాదించండి. ఫీపెట్టుబడి లేకుండా యింటినుంచే ఎగుమతులు. ఎగుమతి విజయ రహస్యం. ఉచిత కరపత్రాలు. ఇంగ్లీషులో వ్రాయండి. Kailash Chandra Nayak, [A. P.] 49/1, Circular Garden Reach Road, Culcutta-23

ప్రకటన

విజయదశమి, దీపావళి పండుగల సర్వదోషహరా దేవీ ప్రసాద కుంకుమాక్షతల యంత్రం కొనుగోలు చేయువారు వెంటనే రు 2 లలో పేరు గోత్రం తెలుప లేదు బుధముఖ కంజలి జ్యోతిషాలయం, ఒంగోలు.

అర్డ్నెన్స్ ఫ్యాక్టరీ,

తిరుచిరాపల్లి 620010

సవరణ

రివరెన్స్ స్టీలు ప్రొడక్టు & రావాలు కొనగోలుకై తగిలించుటకై 3982 వాడు ఈ పత్రికలో ప్రచురింపబడిన ప్రకటన davp 685(296)/82 వక.

టెండరు ఫారం లకు దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేది 2-9-1982 నుండి 30-9-1982 వరకు మరియు టెండర్లు తెరుచుట గడువు తేదీని 5-10-82 నుండి 22-10-82 వరకును పొడిగించబడినదని ఇందుకూలంగా తెలుపడమైనది ఇంకా వివరాలన్ని యథాప్రకారం వుండును.

davp 685(409)/82

బొంబాయి మునిసిపల్ సిబ్బంది సమ్మె విరమణ

బొంబాయి, సెప్టెంబరు 27 : 8రోజుల్లుగా జరుగుతున్న బొంబాయి మున్సిపల్ పనివారల సమ్మె నేడు ఉపసంహరించబడింది. లక్షమంది సివిక్ ఉద్యోగుల సమ్మెపై చర్చలు విఫలం కావడంలో నేటి ఉదయం మున్సిపల్ పారిశుధ్యపు పని వారు బృందాలు బృందాలుగా వీధుల్లోకి వచ్చారు.

సివిక్ అధికార్లకు మున్సిపల్ మజ్దూర్ యూనియన్‌కు జరిగిన విడతగా జరిగిన సంప్రదింపులు 14 గంటలు ఏకధాటిగా సాగి తెల్లవారు జామున 3 గంటలకు ముగిసాయి. మున్సిపల్ కార్పొరేషన్‌కు రు. 15కోట్ల అదనపు జీతాల భర్చు మేరకు వప్పందం కుదిరింది.

మూడు రోజులు హెచ్చరిక సమ్మెగా ఇది గత మంగళవారం ఆరంభమయింది. యూనియన్ వారు రు.25 కోట్ల అదనపు భర్చుకోరడం, మున్సిపల్ కార్పొరేషన్ రు. 9 కోట్లకు మాత్రమే సిద్ధ పడడంతో వరిష్కారం కుదరక అది నిరవధిక సమ్మెగా మారింది. పరిష్కార వప్పందం వివరాలు ఇంకా పూర్తిగా అందలేదు.

మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. ఎం. సుక్తాంకర్, మేయరు డా. పి. ఎస్. పాయ్, కార్పొరేషన్‌లోని పార్టీల నాయకులు సమ్మె నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్, కార్మిక ప్రతినిధుల మధ్య ఈ వప్పందం కుదిరింది.

ఎన్. జనార్దనరెడ్డి, చంద్రశేఖరరెడ్డి స్నేహ సూచనలు

నెల్లూరు సెప్టెంబరు 28 : నిన్న ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో జరిగిన కరువు నివారణ సభలో ఎం.ఎల్.ఎ. శ్రీ జి. సుందరరామయ్య ఇది నిజమైన కరువు కాదని కల్పించబడినకరువని పేర్కొన్నారు. పెన్నారుకు న్యాయ బద్ధపరంగా నీరు వదలనప్పుడు మైలవరం ప్రాజెక్టు ఇతర చిన్న ప్రాజెక్టులు కట్టి మనకు నీరు రానివ్వకుండా చేసినప్పుడు ఆడిగే హక్కు మన్నునాయకులకు లేదా అని ప్రశ్నించారు.

ఈ సభలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎన్ జనార్దనరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉండినా సమాధానంచెప్పలేదు

ఇది ఇలా ఉండగా నిరంతరం తమకు జనార్దనరెడ్డి ఒక్కడే విరోధి అన్నట్లు భావించే నల్లపురెడ్డి సోదరులలో ఒకరైన శ్రీ చంద్రశేఖరరెడ్డి (మాజీ మంత్రి శ్రీ రామలురెడ్డి సోదరుడు) ఉన్నట్లుండి సభలో జనార్దనరెడ్డిని పొగిడినరికి కొంత మంది ఎం ఎల్ ఎ లకు ఎం ఎల్ సి లకు గొంతులో వెలక్కాయ పడ్డట్లయింది. గూడూరు ప్రాంతములో అధికంగానిమ్మతోటలున్నాయని అందువల్ల ఒకపరిశోధనా కేంద్రాన్ని గూడూరుతాలూకాలో పెట్టాలని దీనిని జనార్దనరెడ్డి ఒక్కడే సాధించగలదన్నారు. వెంటనే ఎం.ఎల్.సి. వేమారెడ్డి, రామచంద్రారెడ్డి లేని నిమ్మతోటలు వెంకటగిరి, రాపూరు ప్రాంతాలలోకూడా ఉన్నాయని మరచి పోకూడదన్నారు.

గత నెలలో జనార్దనరెడ్డి స్వగ్రామమైన నవాకాడులోనికి గ్రామీణబ్యాంకుకు శ్రీ ఎన్. తంగదేశభరెడ్డి పారంభం చేసినప్పుడు ఆయనను మంత్రి తన ఇంటికి పిలుచుకొనిపోవడం, ఇంటికి వంపేటప్పుడు కారు వద్దకు వచ్చి ఎక్కించడం అప్పుడు మంత్రిని శ్రీ చంద్రశేఖరరెడ్డి పొగడడం చూసినప్పుడు వీరికి విరోధం ఉంటే మన పట్టం గడుపుకోవాలనే మందరరామిరెడ్డి లాంటి వారు జిల్లా అభివృద్ధి కావాలని కోరుకునే వారు మాత్రం వీరి కలయికకు హర్షం తెలియజేస్తారు. (స్వ.వి.)

★ భార్య హత్య : భర్త ఆత్మహత్య

25 సంవత్సరాల వయసు గల ఒక యువకుడు కుటుంబ కలహం మూలంగా భార్య మెడ మలిమి చంపి, ఆ తర్వాత పసుం తిని ఆత్మహత్య చేసుకున్నాడు.

తంజావూరుకు సమీపాన గల వీరవంగుడిలో ఈ సంఘటన జరిగింది.

పుల్లబేరుకు రావడానికి వెళ్లిన సమయంలో ఆ యువకుడు ఆ పని చేశాడని పోలీసులు చెప్పారు.

★ "చూడగల" మరమనుషులు

పరిశ్రమల్లో మరమనుషుల ఉపయోగాలు వానా రకాలుగా ఉంటున్నాయి దానితో క్రొత్త రకాలమరమనుషులు తయారుచేస్తున్నారు ఈ సంవత్సరాంతానికి చూడగల, మరమనుషులను వ్యాపారరీత్యా తయారుచేయనున్నారు. సారిడ్‌స్ట్రీట్‌లోనున్న 'ఇమేజింగ్ డివైస్, ఆల్ఫా సానిక్ సెన్సర్లతో వీటిని నిర్మిస్తారు. ఇవి కన్వేయరు బెల్టులపై కదుల్తుండే వస్తువులతో పనిచేస్తాయి. ఇవి త్రోవలో అడ్డంగాఉన్న వస్తువులను తొలగించగలవు. పలు ఇమేజింగ్ డివైస్‌లను అమర్చి పిలాచి కంపెనీ వారు మరో మరమనిషిని తయారుచేస్తున్నారు. ఇది వివిధరకాల వస్తువులనుగుర్తించి వాటితో క్రొత్త ఉత్పత్తులను కొనసాగించగలదు. ఇవి కాక చేతి చివర 'స్పర్శ'ను తెలిపే మరమనుషులను అనేక కంపెనీలవారు తయారు చేస్తున్నారు.

విశాఖలో కరువు పనులకు మొదట కనీసం 10 కోట్లివ్వాలి: బాట్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 28:

విశాఖపట్నం జిల్లాలో కరువు నివారణ కార్యక్రమాలకు మొదటి విడతగా కనీసం పదికోట్ల రూపాయలు విడుదల చేయాలని మాజీమంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి పోలవరం ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ బాట్టం పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ, ఉపాధి గారంటీ పథకాన్ని ఇస్తారు ప్రభుత్వం అమలులోకి తీసుకురావాలని పట్టిపీడించకుండా తియ్యం పనపనా చేయాలని, చిన్నపిల్ల పనులు కేంద్రానికి పంపే అన్ని చెరువులను బక్లర్ పద్ధతిలో ప్రమాణాల మేరకు మరమ్మతులు చేయాలని పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. తరువులేలాగా ప్రకటించబడిన బోట్ల సమగ్రంగా పై పర్యాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు

అనావృష్టివల్ల విశాఖ జిల్లాలో రూ. 60 కోట్ల విలువగలపంట నష్టపడినట్లు అంచనా వేయబడింది అని శ్రీ బాట్టం చెప్పారు. జిల్లాలో 12 లక్షల మంది వ్యవసాయంపై జీవిస్తున్నారు. ఇందులో 6 లక్షలమంది చిన్న సన్నకారు రైతులని, వీరికి నష్టం మేపడానికి కల్పించబడలని ఉండదు అయిన విజ్ఞప్తి చేశారు.

విశాఖజిల్లాలో మధ్యతరహా నీటి పథకాలకు రూ. 35 లక్షలు, చిన్న తరహా పథకాలకు రూ. 5 లక్షలు, మంచినీటికి రూ 30 లక్షలు యిచ్చారని యిచ్చి ఎంతమాత్రం చాలదని, మంచినీటికి రూ 50 లక్షలు అవసరమని ఆయన చెప్పారు.

ఈ ఏడాది 50 శాతం ప్రాంతంలో వరి పండలేదని మెట్టపైర్లు పూర్తిగా ఎండిపోయాయని, శ్రీ బాట్టం పేర్కొన్నారు. జిల్లాలో కరువుప్రాంతంగా ప్రకటించినందున కన్సెషనల్ యిమ్యూనిటీ రుణాలు పునర్వ్యవస్థీకరించాలని తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో కరువు నివారణకు ప్రభుత్వం కేంద్రంనుండి ఎక్కువ నిధులు రాబట్టాలని ఆయన సూచించారు.

ఉక్కు ఫాక్టరీ నిర్వాసితులు

విశాఖ ఉక్కు ఫాక్టరీ నిర్మాణానికి 18 వేల ఎకరాలు భూమి సేకరించారని ఇందులో మెట్టకు రూ 1270, మాగాణికి రూ 1000 చొప్పున ఎకరానికి పరిహారం చెల్లించడం జరిగిందని శ్రీ బాట్టం చెప్పారు. కోర్టులకు వెళ్లిన వారికి మాగాణి ఎకరాకు 4 వేల రూపాయల మంది 8 వేల రూపాయలు మెట్టకు ఎకరాకు 4 వేల రూపాయల మంది 6 వేల రూపాయల పరిహారం చెల్లిస్తున్నారని, కోర్టులకు వెళ్ళనివారికి కూడా ఆ మేరకు చెల్లించాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పరిహారం కమిటీలో హైకోర్టు తీర్పుప్రకారం సుప్రీంకోర్టుకు అపీలు పెట్టినవి, అపీలు ఉన్న సంగతి తెలుసుకొని వోటిపి కేసు జరిగిన వ్యక్తి తన్న మార్కెట్ ధరకు భూములకు పరిహారం చెల్లించాలని విద్యావంతులైన వారందరూ చిన్న సన్నకారు రైతులని శ్రీ బాట్టం పేర్కొన్నారు.

ఉక్కు కర్మాగారం ప్రతిపాదించిన మరో 12 వేల ఎకరాలలో భూమి సేకరణను ఉపసంహరించుకోవాలని శ్రీ బాట్టం కోరారు శ్రీ బాట్టం ఉక్కు ఫాక్టరీ నిర్వాసితుల సమస్య గురించి ఇటీవల కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి శ్రీ ఎస్ డి. తివారీతోను, ముఖ్యమంత్రి శ్రీ కె విజయభాస్కర రెడ్డితోను చర్చించారు.

భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించే తయారీలో రాష్ట్ర ప్రభుత్వం మాతోనాయాయం సృష్టించిందని తమ ముఖ్యమంత్రితో చెప్పామని ఆయన మాతోనూ ఏకీభవిస్తానన్నారని శ్రీ బాట్టం తెలియచేశారు.

పాడ్‌నగరర్ వద్ద రోడ్డు ప్రమాదం : ఇద్దరి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

పాడ్‌నగర్, సెప్టెంబరు 27:

మహబూబ్‌నగర్ జిల్లా పాడ్‌నగర్ సమీపంలో గతరాత్రి జరిగిన రోడ్ ప్రమాదంలో ఇద్దరు మరణించారు, ఎనిమిది మంది గాయపడ్డారు.

హైదరాబాదు నుండి కిష్టాపూర్ వైపు వెడుతున్న ఒక టాక్సీ మహబూబ్‌నగర్ నుండి హైదరాబాదు వస్తున్న ఆర్. టి. సి. బస్సును ఇక్కడికి సుమారు 10 కిలో మీటర్ దూరంలో కొత్తపల్లిలో టాక్సీలో ప్రయాణించిన ఒక వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు. మరో వ్యక్తి గాయాలతో హైదరాబాదులోని ఆసుపత్రిలో మరణించినట్లు ప్రమాదస్థలం నుండి పోలీసు అధికారి చెప్పారు.

గాయపడిన వారు హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పూర్తి వివరాలు ఈ ప్రమాదంలో టాక్సీ తునాతునకలైంది. ప్రమాద స్థలంలో దగ్ధమయిన వ్యక్తి వివరాలు తెలియలేదు.

ఆకస్మికంగా ఉద్యోగం

సాయంత్రం 7 కి మాత్రమే. 7-07 ఉత్తరాలకు సమాధానాలు 7.22 వ్యవహారాలు సాయంత్రం 7-34 కు టుంబ సంక్షేమం-ఎం. శ్రీచిత్ర 8 హిందీ కార్యక్రమం—ఆరోహి, సమర్పణ నరేంద్ర శర్మ 8.30 రాయలసీమ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి పర్యటనపై ప్రత్యేక కార్యక్రమం.

ఎనుకబడిన తరగతులకు హాస్టల్ సీట్లు పెంచకపోతే ఆందోళన

హైదరాబాదు, సెప్టెంబరు 28:

వెనుకబడిన తరగతుల కళాశాల విద్యార్థులకు ప్రతిజిల్లాకు వెయ్యి, జంట నగరాలకు రెండువేల హాస్టల్ సీట్లు వంతున పెంచుతూ 8 రోజులలోగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయగలమని రాష్ట్ర వెనుకబడిన తరగతుల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రోజు రోజుకు పెరుగుతున్న బి సి విద్యార్థులకనుగుణంగా ప్రభుత్వం హాస్టల్ సీట్లు పదుపాయం కలిగించబడలేదని ఆయన ఆరోపించారు. గతసంవత్సరం కూడ ఆ దోరణి చేయగా జిల్లాకు 500 వంతున హాస్టల్ సీట్లు పెంచారని ఈ సంవత్సరం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటికి ఒక సీటు కూడా పెంచలేదని పేర్కొన్నారు. సూపర్‌న్యూమరరీ సీటు అయిన తెలిపారు.

జంటనగరాలలో దాదాపు పదిగుంపేం దరఖాస్తులు హాస్టల్ సీటుకైనవే. ఈ సంవత్సరంఒక్కటిగూడా సీటు ఇచ్చే అవకాశం లేదని గత సంవత్సరం రెస్పాన్సిబిలిటీ అన్ని సీట్లు పోయాయని అధికారులు అంటున్నారని శ్రీకృష్ణయ్య చెప్పారు.

ప్రతిజిల్లాలో సరాసరిగా ఈ సంవత్సరం కనీసం 10 వేలవరకు దరఖాస్తులు వస్తుంటే కేవలం రెండుమండి మూడు వందల హాస్టల్ సీటు మాత్రం ఉన్నాయని ఇవి విద్యార్థుల అవసరాలకు ఏమాత్రం సరిపోవని శ్రీ కృష్ణయ్య అన్నారు.

బి.సి. విద్యార్థులకు హాస్టల్ సీట్లు ఇమన్నామనే ప్రభుత్వ ధోరణిని ప్రదర్శిస్తూ చూసి చాలామంది బి.సి. పదుపుకోవడానికి ముందుకు వస్తున్నారని ఈ పంతం ఏర్పడిన హాస్టల్ సీట్లకోసం తీవ్రమైన తరుపు పరిస్థితి వలన నేలాది విద్యార్థులు పదుపు మానుకొనే పరిస్థితి ఏర్పడినదని శ్రీ కృష్ణయ్య తెలిపారు. ఈసంవత్సరం రాయలసీమ తెలంగాణాలోని జిల్లాలలో విపరీతమైన కరువు ఏర్పడిన దృష్ట్యానైనా ప్రతి జిల్లాకు బి.సి. విద్యార్థికి హాస్టల్ పదుపాయం కలిగించాలని శ్రీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని హైస్కూలు స్థాయిలో 3 లక్షలకు పైగా బి.సి. విద్యార్థులుండగా కేవలం 48 వేల మందికి కళాశాలస్థాయిలో 3 లక్షలమంది ఉండగా సుమారు 25 వేల మంది విద్యార్థులకు మాత్రమే హాస్టల్ సీట్లు అమర్చుతున్నందున కనీసం 50 శాతం విద్యార్థులకైనా హాస్టల్ వసతి కల్పించాలని శ్రీ కృష్ణయ్య కోరారు. (హి.స.)

ఉచిత నేత్ర శిబిరానికి ఇంగ్లాండు రోటరీక్లబ్ విరాళం

హైదరాబాదు, సెప్టెంబరు 28:

కిటిపూర్ కాగజ్ నగర్‌లో ఈ నెల 19 నుండి 24 వరకు ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని నడిపిన రోటరీ క్లబ్ ఇంగ్లాండులోని న్యూ కాసిల్ అండర్ లైమ్ రోటరీ క్లబ్ రు. 20 వేల విరాళం ఇచ్చారని.

రాష్ట్ర ప్రభుత్వం నేత్ర చికిత్స సలహాదారు డా. పి శేషారెడ్డి, వారి బృందం శిబిరాన్ని నడిపి 200 మందికి శస్త్రచికిత్సలు జరిపి కంటి అద్దాలు అందించారు.

టీవీలో ఈరోజు

సాయంత్రం 7 కి మాత్రమే. 7-07 ఉత్తరాలకు సమాధానాలు 7.22 వ్యవహారాలు సాయంత్రం 7-34 కు టుంబ సంక్షేమం-ఎం. శ్రీచిత్ర 8 హిందీ కార్యక్రమం—ఆరోహి, సమర్పణ నరేంద్ర శర్మ 8.30 రాయలసీమ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి పర్యటనపై ప్రత్యేక కార్యక్రమం.

బందరులో మట్కాజూదం: కౌన్సిలర్ అరెస్టు

బందరు, సెప్టెంబరు 28 : నిన్న రాత్రి ఇక్కడ బలరాము సినిమాటలోని ఒక ఇంటిపై దాడి చేసి మూడు బస్తాల పేకలు, పేకాటలో ఉపయోగించే రెండు చేతి సంచులు టోకెనులు, బందరు, పెడన, చల్లపల్లి, నూజివీడు మట్కా జూదం జరిగే వాటికి చెందిన వేల సంఖ్యలో చీట్లు, భాతా పుస్తకాలు సుమారు నెయ్యి రూపాయల నగదు పట్టుకున్నారని, ఇంత పెద్ద ఎత్తున పట్టుబడటం ఈ ప్రాంతంలో ఇదే ప్రథమమని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. సి. హెచ్. తిరుపతిరావు విలేకరులకు వివరించి పట్టుబడిన సొమ్ము గ్రిల్ కూడా చూపారు.

డి. ఎస్. పి శ్రీ డి. నాగేశ్వరరావు పర్యవేక్షణ క్రింద తాను తమ క్రింది సబ్ ఇన్‌స్పెక్టర్లతో ఈ దాడి నిర్వహించామని, వీటికి నాయకుడని చెప్పబడుతున్న ఒక మునిసిపల్ కౌన్సిలర్‌తో సహా ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఆ తరువాత జామీను మీద వదిలిపెట్టినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలియచేశారు. (ఆం)

విజయవాడ హోటల్‌పై దాడి : 8 మంది అరెస్టు

విజయవాడ, సెప్టెంబరు 28 : ఇక్కడ ఒక పెద్ద హోటల్‌గదిపై పోలీసులశనివారం రాత్రి దాడిచేసి జూదం ఆడుతున్న 8 మంది వ్యక్తులను అరెస్టుచేశారు. వారి వద్ద నుంచి రు. 33,919.90లు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకొన్నారు.

ఎ. ఎస్. పి. శ్రీ ఎస్. కె. జయచంద్ర పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి హెచ్ పాతాలెడ్డి, 7, 8 టవున్ ఎస్. ఐ. లు ఎ. రహ్మాన్, శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ ఈ దాడి చేశారు.

అలీనోద్యమ సభకు 70 దేశాల నాయకులు హాజరు

లండన్, సెప్టెంబరు 28:

మార్చి మొదటివారంలో ఢిల్లీలో జరిగే అలీనోద్యమ దేశాల అధినాయకుల సమావేశానికి 70 దేశాల ప్రభుత్వాధినేతలు హాజరవుతారని తెలుస్తోంది.

ఈ సమావేశాన్ని బాగ్దాద్ బదులు న్యూఢిల్లీలో జరుపాలన్న అలీనోద్యమ ప్రస్తుత అధ్యక్షులు డా. కాస్ట్రో సూచనను అలీన దేశాలన్నీ అమోదించాయని ఇందిరా వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. పింగ్ తెలిపారు. డా. కాస్ట్రో కూడా పాల్గొనే ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధి అధ్యక్షత వహిస్తారు.

రమణ మహర్షి శివలింగ ప్రతిష్ఠ ?

హైదరాబాదు, సెప్టెంబరు 28:

న్యూయార్కులో రామాయణంలోని శక్తిని గుర్తించి కనిపించేది శివలింగం కాదు, భగవాన్ రమణ మహర్షి విగ్రహం అని ఇతర ఆకర్షణలు గర్భగుడి ఉండకూడదని అగమశాస్త్రవిదులు హరిహరాలంకార శ్రీహరి యిచ్చిన మూరులకు తెలియచేసి కాదు శివలింగాన్ని రమణ మహర్షి ప్రతిష్ఠించాలని కోరారు. మరో ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ గుండవరపు వేణేశ్వరరావు తీర్మానం ప్రతిపాదించారు. మరో ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రతిపాటి వెంకటేశ్వర్లు బలపరచగా సమర్పణ చేశారు.

జనగామ వాణిజ్య కేంద్రానికి ఆంధ్రాబాంకు ఋణ సదుపాయం

జనగామ, సెప్టెంబరు 28 :

జనగామలో కేంద్ర ప్రభుత్వ విధులతో రాష్ట్ర ఉత్పాదక మండలి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న గ్రామీణ వాణిజ్య సేవా కేంద్రాన్ని ఆంధ్రా బాంకు డైరెక్టర్ శ్రీమతి రీనా జాబ్ వాల, రిజర్వ్ బాంకు మాజీ డిప్యూటి గవర్నరు, థిల్లిన్ గ్రామీణ విద్యుద్దీకరణ అధ్యక్షులు కిషన్ వెంకటప్పయ్య 22 న సందర్శించారు.

ఆర్థిక సహాయ ఏర్పాటుల ద్వారా చేనేత వృత్తి కుటుంబాలలో శిక్షణ పొందిన వారికి మార్జిన్ మనీ, పరికరాలు ఇప్పించడం జరుగుతున్నదని జనగామ వాణిజ్య సేవా కేంద్రం అధికారి శ్రీ కె. సాంబ శివరావు తెలిపారు.

1980 లో ప్రారంభమయిన ఈ కేంద్రంలో ఇంటర్వ్యూలకు వెళ్లిన 350 కుటుంబాలకు ఉపాధి కల్పించినట్లు ఆయన తెలిపారు.

ఈ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్నవారు ప్రాథమిక దశలో 300 రూపాయల నుండి 500 రూపాయల వరకు సంపాదన పెరుగుతున్నట్టు, వచ్చింగి పరిక్రమలో శిక్షణకై ఎంపిక చేసిన 100 మందిలో 64 మంది శిక్షణ పూర్తిచేసారని, వారికి జనగామ ఆంధ్రా బాంకు రు. 2,50,000 రుణం సమకూర్చినదని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రా బాంకు ప్రధాన జనరల్ మేనేజర్ శ్రీ జి. మూలకాండా రెడ్డి సమక్షంలో శిక్షణ పొందుతున్న చిర్మ కారులకు రు. 1,50,000 లు రుణం పంపిణీ చేయబడినట్లు తెలిపారు.

శ్రీమతి రీనా జాబ్‌వాల 21 మందికి కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.

శ్రీమతి రీనా జాబ్‌వాల శ్రీ బుర వెంకటప్పయ్య పెంబర్లలోని పర్యటనలో రాగి, ఇత్తడి పారిశ్రామిక సహకార సంస్థల సందర్శించి, అక్కడి ఉత్పత్తి అభివృద్ధి విధి విధానములు తిలకించారు.

జనగామ ఆంధ్రా బాంక్ మేనేజర్ శ్రీ పి. శ్రీరామ చంద్రమూర్తి పథకం సమర్పణ చేశారు.

గద్వాల సమితి ఉపాధ్యాయ యూనియన్

హైదరాబాదు, సెప్టెంబరు 28:

గద్వాల సమితి టీచర్స్ యూనియన్ సమావేశము మాజీ కార్యవర్గం ఎన్నికయినది. అధ్యక్షులు శ్రీ టి. వెంకటరాములు, ఉపాధ్యక్షులు శ్రీ కె. నరసింహ కార్యదర్శి శ్రీ కె హుమిదుల్లా, సంయుక్త కార్యదర్శి శ్రీ గుండప్ప, కోశాధ్యక్షులు శ్రీ వినాయకరావు.

మదనపల్లెలో ముద్రణాశాల

మదనపల్లె సెప్టెంబర్ 28

మదనపల్లెలో ఇటీవల ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఎస్.ఎస్.సి. ఇండియన్ బ్యాంకు సహకారంతో దాదాపు పదహేడు లక్షల ఖర్చుతో నిర్మించిన మోడర్న్ ప్రింటర్స్‌కు మదనపల్లె ఎ.సి.పి. శ్రీమతి అరణా బహుగుణ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ప్రేమ్ గిరిధర స్వాగతం చెప్పారు పలకల మునిసిపల్ అధ్యక్షులు శ్రీ ఆర్. రెడ్డప్ప నాయుడు అధ్యక్షత వహించారు శివన్ అబ్బయ్య ప్రత్యేక అతిథిగా హాజరయినారు.

నేత్ర చికిత్సా శిబిరాలకు స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 :

నేత్ర చికిత్సా శిబిరాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు, ప్రస్తుతమే కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్నది. ఇకమీదట ఈ స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయక విషయంలో, ఏటువంటి జాప్యం జరుగకుండా వుండేందుకై ఆయారాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈ నేత్ర చికిత్సా శిబిరాలకు ఇంప్రూవ్ ఆఫలర్ అవసరమున్న జరిగేందుకు వీలుగా, విజయవాడ దృష్టిలో వుంచుకొని, ఆర్థిక సహాయాన్ని అంద చేయాలని నిర్ణయించుకున్నాయి.

జాతీయ అంధత్వనివారణకార్యక్రమాన్ని 20-సూత్రాల కార్యక్రమం క్రింద ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రారంభించారు. ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈ నేత్ర శిబిరాలకు అందించే ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వము తీర్చివేస్తుంది.

1982 సెప్టెంబర్ 1 నుండి నేత్ర చికిత్స శిబిరాల్నింటికీ, ఇది వర్తిస్తుంది కాబట్టి ఆపరేషన్లు అవసరమున్న నిర్వహించేందుకు మరిన్నో నేత్ర చికిత్సా శిబిరాలు బహు ఆసక్తిని చూపిస్తున్నాయి.

జాతీయ అంధత్వనివారణకార్యక్రమాన్ని 20-సూత్రాల కార్యక్రమం క్రింద ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రారంభించారు. ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈ నేత్ర శిబిరాలకు అందించే ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వము తీర్చివేస్తుంది.

1982 సెప్టెంబర్ 1 నుండి నేత్ర చికిత్స శిబిరాల్నింటికీ, ఇది వర్తిస్తుంది కాబట్టి ఆపరేషన్లు అవసరమున్న నిర్వహించేందుకు మరిన్నో నేత్ర చికిత్సా శిబిరాలు బహు ఆసక్తిని చూపిస్తున్నాయి.

బీహార్ ప్రెస్ బిల్లుకు న్యాయవాదుల ఖండన

హైదరాబాద్, సెప్టెంబరు 28:

పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించే బీహార్ ప్రెస్ బిల్లును ఆంధ్ర ప్రదేశ్ డెమొక్రాటిక్ న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలువురు వక్తలు ఖండించారు.

ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన ఈ సభకు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. పద్మనాభరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ బిల్లుకు ఆమోదం లభ్యమయితే రాష్ట్రపతికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు బీహార్ ప్రభుత్వానికి అభినందనలు తెలుపుకోవాలని సభలో ఇవ్వబడిన తీర్మానాన్ని కోరారు. జర్నలిస్టులతో వస్తున్నకు దగుతున్న బీహార్ ముఖ్యమంత్రి జైలుకెళ్లి అందించారు

ప్రముఖులు శ్రీ కాళేశ్వరరావు, శ్రీ వరాయణరావు, వి. పి. రామచంద్రధారి, కె. ఎల్. మహేంద్ర, పంచాగం ప్రభాకరరావు, కె వి. రమణ రెడ్డి, వి కె రాజా ప్రభృతులు సభలో ప్రసంగించారు

న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మనోహరరావు సభ్యులు ప్రారంభంలో స్వాగతం పలికారు. మరో ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ గుండవరపు వేణేశ్వరరావు తీర్మానం ప్రతిపాదించారు. మరో ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రతిపాటి వెంకటేశ్వర్లు బలపరచగా సమర్పణ చేశారు.

తాడిపత్రి కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు కొత్త కార్యవర్గం

తాడిపత్రి, సెప్టెంబర్ 28

తాడిపత్రి కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ క్రింది వారు నూతన కార్యవర్గానికి ఎన్నిక అయినారు.

అధ్యక్షుడు — శ్రీ దర్శం మల్లారాయుడు ఉపాధ్యక్షుడు శ్రీ కాపారెడ్డి సూర్యప్రతాపరెడ్డి దొరెడ్డి — శ్రీయుతులు గాండ్ల తిరుపాలయ్య, కైపు తిరుపతిగిరిస్వామి, ఎస్ రంగయ్య, నసీర్ అబ్దుల్ కాదర్, ఎ. రామాంజనేయులు, ఆకుల రామమోహన రెడ్డి, టి. జి. రంగన్న, పి ఆంజనేయులు, శ్రీమతులు ఆకుల హైమవతమ్మ, వాకం వన్నారమ్మ

నంగనూరు కాలువ నిర్మాణ సంకల్పం విరమణకు విజ్ఞప్తి

చేర్యాల సెప్టెంబరు 28

వరంగల్లు జిల్లా చేర్యాల తాలూకా యువజన కాంగ్రెసు (ఐ) ఉపాధ్యక్షులు శ్రీ బావనోని రాజయ్యగౌడ్ ఒక ప్రకటన చేస్తూ పెద్దతాండ నుండి లింగాపురంవద్ద నంగనూరు కాలువ నిర్మాణం సంకల్పం ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కాలువ నిర్మిస్తే లింగాపురం, దూతిమిట్ట జాలపల్లి గ్రామాలలో కొన్నివేల ఎకరాల సేద్యపు భూమి విధుపయోగం కాకుండా పోవడం ఈ విషయమై సమావేశ పరుచుడు శ్రీ పిదయ్య పై ఒత్తిడి తీసుకొస్తారు ముఖ్యమంత్రి, పోలీసు పాలనమంత్రి వ్యాయమయిన నిర్ణయం చేయాలని కోరారు.

ఎన్. టి. ఆర్. కి 'చా' రామస్వామి ఫోన్ సలహా

హైదరాబాద్, సెప్టెంబరు 28.

రాష్ట్రంలో జరగబోయే విధానసభ ఎన్నికలలో "తెలుగుదేశం" పార్టీ ఎన్నికలపోటీకి శ్రీ ఎన్టీఆర్‌లో కర్నూలు జిల్లా పెద్దకడబూరు కి. శె. వి. అధ్యక్షులు శ్రీ అబ్దుల్ రహీంఖాన్ తన పంపిణీ ప్రణాళిక వ్యక్తం చేసినప్పుడు శ్రీ ఎన్టీఆర్ ఉపయోగించుకోవలసి వుంటుందని అవి స్థానికి "చా" రామస్వామి పోటీ చేస్తే శ్రీ టి. రామారావు పోటీ చేస్తారు అని వినబడుతున్నది.

రాబోవు ఎన్నికలలో ఎలా పనిచేయకపోవడం కంటే రాష్ట్రప్రజలకు ప్రత్యామ్నాయం ప్రభుత్వం ఏర్పాటు చేయగలమో అన్నదియే ముఖ్యమని శ్రీ ఎన్టీఆర్. ఆలోచించాలని ప్రజలకూర్చి అలోచించే తమ కార్యకర్తలలో ఎంత మంది అభ్యర్థులు వున్నారో ఎంతమంది పార్టీ పక్షంగా పనిచేస్తే కార్యకర్తలున్నారో తన వెంట ఎంతమంది వచ్చేయగల కార్యకర్తలున్నారో అయన ఒక్కమారు ఆలోచించుకోవాలని ఒక సలహా పనిలో శ్రీ రామస్వామి సలహా ఇచ్చారు.

రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశించిన వారంగా ప్రజాస్వామ్యవాదులు ఏమీ చేయలేకపోయారు. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్టీఆర్ పేరుతో కలిసి చర్చలు జరిపి ఎన్నికలకు పోటీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారం ప్రజాప్రతినిధులు కి. శె. వి. పై ఉన్న ప్రజాప్రతినిధులు ఏమీ కలిగించుకుని రాష్ట్రానికి బలమైన ప్రజాస్వామ్యం అందించాలని అయన అభిప్రాయపడినట్లు శ్రీ ఎన్టీఆర్. కు విజ్ఞప్తి చేశారు. (హా. న.)

తాండూరులో తెలుగు దేశం

తాండూరు, సెప్టెంబరు 28:

తాండూరు నియోజకవర్గంలో తాండూరు గుడిశెల నాయకులు శ్రీ సిద్దప్ప పోలవోళ్ళ పార్టీ సభ్యత్వ ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీయుతులు కిలారి నెహ్రూ, ఎ. నరేష్, టి. లోక్, కి. వీరంగన్న సహకరిస్తున్నారు. మొదటి దిపాళా తాండూరు మున్సిపల్ వార్డు పార్టీకారు వెంటనే 15 లో శ్రీ లొట్టి శేవ పేట అంజన్న, అధ్యక్షతన పార్టీ సభ్యుల సమావేశం జరిగినది. అధ్యక్షులు శ్రీ దిరుపతిపతి రాములు, ఉపాధ్యక్షులు శ్రీ ఈదేశి, కార్యదర్శి శ్రీ చెన్నారం నరేష్, కోశాధికారి శ్రీ కిలి వెహ్రూ, తెలుగుదేశం కార్యకర్తల సభ్యులు పలుగురు ప్రజాప్రతినిధులు పాల్గొనియారు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు కార్మికమంత్రి అయిన సందర్భంగా ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన వివిధకార్మిక సంఘాలు హైదరాబాదులో ఆయనను సన్మానించినప్పటి చిత్రం.

'స్థానికసంస్థలు శక్తిమంతం కావడం అవసరం'

ఆలేరు, సెప్టెంబరు 28: పేరుకు ప్రజాస్వామ్యం అనేగాని వాస్తవానికి పదవులు పెత్తందారులకు కట్టబెట్టేందుకు స్థానిక సంస్థలు పనిచేస్తున్నాయని, సంస్థలు శక్తిమంతం కావాలని కేంద్రమంత్రి మర్రిచెన్నారెడ్డి మునిసిపల్ కౌన్సిల్‌పాలకులకు తుకు జరిగిన పౌర సన్మానానికి బదులు చెబుతూ పేర్కొన్నారు. ఈ సంస్థలు ప్రజలకు మరింత బాగా సేవ చేయాలిగేందుకు గాను అధికార వికేంద్రీకరణ జరగాలని ఆయన నొక్కివక్కాణించారు.

మురుగు పారుదల, రక్షిత నీటి సరఫరా పథకాలకు కల్పనకు ఆరు లేక అంతకు మించి గ్రామాలను కలిపి పథకాలు అమలు చేయాలని ఆయన సూచించారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ కె.ఎస్.ఎస్. సాగరం సభకు అధ్యక్షత వహించి మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. ఆలేరులో మరొక పెట్రోల్ ఆఫీసు ఏర్పాటు చేయాలని, తపాలా సిబ్బందికి వసతి గృహాలు సమకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మత్స్యశాఖ మంత్రి శ్రీ పి.వి. రాజు పులు మాట్లాడుతూ, ఆలేరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తోడ్పడవలసిందని పుర ప్రముఖులకు విజ్ఞప్తి చేశారు.

లోక్ సభ సభ్యులు శ్రీ కె. కృష్ణమూర్తి, రాజ్యసభ సభ్యులు శ్రీ కె. కృష్ణమోహన్, శాసనసభ్యులు శ్రీ పి.ఎ.ఎస్. రామారావు, మాజీ శాసనసభ్యులు శ్రీ ఎ. కె. ప్రభాకరరావు తదితరులు సభలో పాల్గొన్నారు.

ఆ తర్వాత మరొక సభలో తమకు సమర్పించబడిన వినతి పత్రాలకు శ్రీ మర్రిచెన్నారెడ్డి సమాధానాలు ఇస్తూ, పెద్దలు కులాలు, తెగలకు చెందిన ఉద్యోగులు కీర్తిశేషుడు డాక్టర్ అంబేద్కర్ ప్రియవాదాన్ని నెరవేర్చడానికి, కేంద్ర ప్రభుత్వం అమలుచేసే వివిధ పథకాల నుంచి ప్రయోజనం పొందడానికి సమైక్యంగా ఉండాలని హితవు చెప్పారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కుసుమ కృష్ణమూర్తి, సభ్యులు అధ్యక్షత వహించారు. శ్రీ (ఆర్.డి.ఓ.), శ్రీ వి.వి. రమణయ్య (ప్రస్తుత ఎస్. పి. పోలీసులు) మంత్రులకు స్వాగతం తులు ప్రసంగించారు. శ్రీ ఎస్. మదన్ మోహన్ (పోలీసులు) శ్రీ ఆర్. సుందరసింగ్ మోహన్ వందన సమర్పణ చేశారు. (సం.)

సిబ్బంది లేక విద్యార్థుల ఇబ్బంది

13 మందిని వెరిగా కాల్చి చంపిన జైలు గార్డు

పెన్సిల్‌వేనియా, సెప్టెంబరు 28:

ఫ్లోరిడా రాష్ట్రంలోని రాష్ట్ర జైలు గార్డు ఒక్కడు పేర్గా కాల్పులు జరిపి 13 ప్రాణాలు బలిగొన్నాడు. అందులో 6 గురు తన తిట్టిలే. 4 గురు వారిని కన్న తెలకాత్రీలు.

మొత్తం అతను చంపిన వారిలో 7 మంది పిల్లలు, 6 మంది స్త్రీలు. ఒక పురుషుడు ఉన్నారు. వారందరినీ బంధించి అతను పోలీసులకు తొంగి పోయాడు.

అతని పేరు రస్సీ బాంక్స్ (42) ఒక హత్యాప్రయత్నంలో పట్టుబడి ఆరేడు కైదుకి అమలవుతున్నాడు. గత రెండేండ్లుగా ప్రిజన్‌ఆఫీసర్ పద్ద అత పని గార్డుగా పనిచేస్తున్నాడు.

ధూల్‌పేట్ యువజన కాంగ్రెస్(ఐ) కార్యవర్గం

వరంగల్, సెప్టెంబరు 28:

వరంగల్లు జిల్లా చేర్యాల తాలూకా ధూల్‌పేట్ గ్రామ యువజన కాంగ్రెస్ (ఐ) సంఘానికి క్రింది కార్యనిర్వాహకులు ఎన్నికయ్యారు—

అధ్యక్షుడు— శ్రీ కె. వెంకయ్య, ఉపాధ్యక్షుడు—శ్రీ ఆర్. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి— శ్రీ ఎస్. నరసిమ్మలు, సంయుక్త కార్యదర్శి - శ్రీ ఎస్. యాదయ్య, అగ్గినెత్తి—శ్రీ చేపెళ్ళ, సెప్టెంబరు 28:

రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ తాలూకా పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా పౌరుల కమిటీ తరఫున విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. దయానందం తెలియజేశారు.

కళాశాలకు ఇద్దరు క్లర్కులు, ఒక టైపిస్టులు, ఇద్దరు అసిస్టెంట్ కాలాలని వారు లేక పోవడం వల్ల రిక్రూట్ ఆఫీసు పనులు చేయాల్సి రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు ప్రిన్సిపాల్‌కి తెలిస్తే వెళ్లడైనదని ఆయన అన్నారు.

అదే కళాశాలలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు ఇవ్వడానికి ఒక లెక్చరర్‌ను నియమించగా ఆయన విద్యార్థుల మెస్ ఛార్జీల మండి ఐదు రూపాయల వంతున వసూలు చేయడాన్ని ఆయన విమర్శించారు.

ఉన్నత పాఠశాలలో విద్యార్థులపద్ద వంది పనులు చేసుకొన్న ప్రత్యేకమైన పీజులు, వరికి పీజులు ప్రభుత్వం మాఫీ చేసినప్పటికీ పాఠశాల అధికారులు విద్యార్థులకు ఇవ్వడం లేదనీ, కొన్ని పాఠశాలలో విద్యార్థులకు ఇవ్వాల్సిన పీజు 45 రూపాయలుండగా 30 రూపాయలు మాత్రమే ఇచ్చారని విద్యార్థులు ఫిర్యాదు చేశారని ఆయన ప్రభుత్వానికి తెలియజేశారు. (హా. న.)

సెక్రటరీ—శ్రీ ఎం. శ్రీనివాస్, కోశాధికారి - శ్రీ ఎస్. రాములు, సలహాదారు-శ్రీ మందలి నారాయణ.

డిపో ముందు ఆర్‌టిసి.సిబ్బందిధరణా

జనగామ, సెప్టెంబరు 28:

జనగామలో ఆర్.టి.సి.డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ శ్రీయుతులు ఎస్.ఎల్. అలి, డి.ఎం.డి యూనస్, కె.ఆర్.సి. రాజు, జి. మోహన్ రావు ఆధ్వర్యంలో ఎస్.ఐ.టి ఆఫీసు ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేసి మెనేజిమెంటు మీద పైకారికి శ్రీ పి. ఆదినారాయణ ఆర్.టి.సి. శ్రీ వెంకటి బందిస్తూ నినాదాలు చేశారు. ధర్నా తర్వాత సమస్యలతో కూడిన మెమోరాండం యివ్వడం జరిగింది. అందులో తమ న్యాయమైన కోరికలు 3 9-82 లోపల పరిష్కరించవలసి మొదలు ప్రత్యక్ష చర్యలకు పూనుకోవలసి వస్తుందని, అందుకు పూర్తి బాధ్యత మేనేజిమెంటు వారే వహించవలసి యుంటుందని తెలిపారు.

నాటో విన్యాసాల్లో 11 మంది మరణం

బాన్, సెప్టెంబరు 28:

నాటోదళాలు ఈ సంవత్సరంలో పశ్చిమ జర్మనీలో జరిపిన విన్యాసాలలో సంభవించిన ప్రమాదాల్లో 11 మంది మరణించారనీ, వారిలో ఐదుగురు పౌరులనీ, మరో 180 మంది గాయపడ్డారనీ అమెరికా సైన్యం ప్రకటించిన వివరాలమేరకు తెలుస్తోంది. ఉత్తమ పౌరులను తయారు చేయడానికి ఈ మాత్రం మూల్యం చెల్లించక తప్పదని అమెరికా సైన్యం ప్రతినిధి ఒకరు అన్నారు. ఈ విన్యాసాలు సెప్టెంబరు 13 నుంచి 23 వరకు జరిగాయి.

'యువతరంలో నైతిక విలువలు పెంచాలి'

చింతలపూడి, సెప్టెంబరు 28:

ప్రేమనే పదాన్ని ఉచ్చరించడానికి కూడా ఈ నాటి యువతీ యువకులకు ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులకు అర్హత లేదనీ, ప్రేమనే పవిత్ర భావానికి వక్రభాష్యం సృష్టించి ప్రేమ పేరుతో పశు ప్రవృత్తితో కామదాహం తీర్చుకుంటున్న ప్రవృత్తి యువతరంలో బాగా పెరిగిందని పాశ్చాత్య నాగరికతా విధానాన్ని గుడ్డిగా అనుసరిస్తూ, అనుకరణే జీవిత లక్ష్యముగా మలచుకొని ప్రతి విషయంలో నిర్వీర్యులవుతూ, భారతీయ సంస్కృతి వైభవానికి గొడ్డలి పెట్టుగా తయారయారని విశ్వహిందూ పరిషత్ సంస్కృతిరక్షా యోజనకృష్ణా విభాగ్ ప్రచారక్ శ్రీ అమరశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు.

వ్యాపార నరళిలో, ధనార్జనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని తీస్తున్న సినిమాలలోని హింస, ప్రతీకార చర్యలు, హత్యలు దోపిడీలు, మాన భంగాలు, సెక్సుదుత్యాలు పడకగది ప్రహసనాలు వంటి అసభ్య సన్నివేశాలు, ద్వంద్వార్థాల పాటలు, పిచ్చి గంతులు, బజార్లో దొరికే చెత్త, సెక్సు సాహిత్యం, అర్థం పర్థం లేని సినిమా సాహిత్యం, సమాజంలోకి నిత్యం జరుగుతున్న కులం, వర్గ, మత సంఘర్షణలు నేటి యువతరాన్ని పెడత్రోవ పట్టిస్తున్నాయని శ్రీ అమరశ్రీ విమర్శించారు.

రోజు రోజుకు యువతరంలో దిగజారి పోతున్న నైతిక విలువల్ని, శీల నిర్మాణాన్ని సామాజిక స్పృహను, దేశభక్తిని యువతరంలో కలిగించడం సామాజిక ధార్మిక సంస్థలు ప్రధాన లక్ష్యంగా భావించాలని, అలా కాక పోతే యువతరం నిర్వీర్యమై సమాజాభివృద్ధికి ఒక సవాల్‌గా నిలుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ విశ్వనాథ నుటంలో విశ్వ హిందూ పరిషత్ సంస్కృతిరక్షా యోజనఆధ్వర్యంలో ఏర్పాటైన "యువతావేదిక' నందర్భంలో శ్రీ అమరశ్రీ ప్రధాన వక్తగా పాల్గొన్నారు.

ప్రతి నెల ఒక రోజు యువతా వేదికను ఏర్పాటు చేసి యువకులను సమాజాభివృద్ధికి దోహదం చేసే విధంగా శీలనిర్మాణాన్ని పెంపొందించే విధంగా సంస్కృతి రక్షా యోజన ఈ కార్యక్రమం చేపట్టింది. స్థానిక న్యాయవాది శ్రీ మోచర్ల వెంకటరావు అధ్యక్షత వహించారు.

విశ్వనాథ మఠం పీఠాధిపతి శ్రీ బోధానందపురి మహారాజ్ యువతా వేదికను ప్రారంభిస్తూ ఈ నాటి యువకులు ఆనేక కాలేజాలకు గురి కాకుండా అర్థరహిత మైన వితండ వాదనలకు చోటివ్వకుండా దేశ భక్తిని, దైవ భక్తిని పెంపొందించ కోవాలన్నారు.

అశ్రమ కార్యదర్శిని యోగినీ మాత కార్యక్రమానికి మార్గదర్శకం చేశారు.

విశ్వహిందూ పరిషత్ భారత కళ్యాణ మంచ్ జిల్లా ప్రముఖ్ శ్రీ కె. వివేకానంద సంస్కృతి రక్షా యోజన, యువతా వేదిక ఆశయాలను వివరించారు.

తొలుత యువతా ప్రముఖ్ శ్రీ పి.హెచ్. వి. సత్యనారాయణ స్వాగతం పలికారు.

మహిళా యువతా ప్రముఖ్ కుమారి ఎం. జ్యోతి వందన సమర్పణ చేశారు. చింతలపూడి యువతా వేదిక కన్వీనరుగా శ్రీ ఎం. నరేంద్రబాబు నియమించబడ్డారు.

తలుపుల సహకార సంఘంపై ఆరోపణలు:

కడప, సెప్టెంబరు 28

కడపజిల్లా తలుపుల పశుల సహకార పరపతిసంఘానికి సంబంధించి ఇటీవల ఆంధ్రపత్రికలో వెలువడిన వార్త నిరాధారమైనదని సంఘాధ్యక్షుడు, పాలకవర్గసభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు.

అధ్యక్షుని పనితీరులో సభ్యులకు చెక్కులద్వారా ఋణాల పంపిణీ జరిగిందని, అధ్యక్షుని, సంఘాన్ని అప్రతిష్ట పాలు చేసే ఉద్దేశంతో పేరు కాసింపీరా తప్పుడు ప్రకటన కావించాడని ప్రకటన తెల్పింది.

కాసింపీరా భార్యపేట పోరంబోకు భూమిపై ఋణం మంజూరు చేయనందుకు, ఇద్దరిలో అతని బాకీపై దర్శి తీసుకున్నందుకు కక్ష పాదింపు చర్యగా అతని [illegible] దుష్ప్రచారా [illegible]

సమస్యల పరిష్కారంలో తోడ్పాటు: పట్టాభి హామీ

రామచంద్రపురం, సెప్టెంబరు 28:

జనాభా, ఆయుధ సామగ్రి, కట్టుదిట్టమైన పరిపాలన ఉండి కూడ దేశం క్లిష్ట పరిస్థితిలో ఉందనేది మనం మరువరాదని, ప్రక్కనఉన్న పాకిస్తానే మనకికలిలంపటానికి పూని ఉందని కేంద్ర ఆర్థిక శాఖమంత్రి శ్రీ ఎన్. టి.పి.పట్టాభిరామారావు అన్నారు.

నమీపంలోని కపిలేశ్వరపురంలో నమితి కార్యాలయంలో ఏర్పాటయిన సభలో నమితి సభ్యులను ఉద్దేశించి శ్రీ పట్టాభిరామారావు ప్రసంగించారు.

దేశ దేశాలలో ప్రధాని ఇందిరకు అపూర్వ స్వాగతం లభిస్తున్నదని పెద్ద దేశాలన్నీ ఈ విధంగా గౌరవించబడ్డ పాకిస్తానే ఆమెను చూసి భయపడుతున్నదని శ్రీ పట్టాభిరామారావు అన్నారు.

కట్టమంచి, రాజా జీ, ప్రకాశం, సంజీవరెడ్డి, సంజీవయ్య వంటి పెద్దల పద్ద శిక్షణ పొందటం వలనే తనకు ఈ విధమైన గౌరవం లభించిందని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరమ్మ తలపెట్టిన పథకం వలన దేశం ముందుకు పోగలదని ఆలాకాక పోతే మనకు మరల బలహీనతలు తప్పవని ఆయన హెచ్చరించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వంటి సీనియర్ నాయకులు ఎందరో ఉండగా అర్థిక శాఖ తనకు లభించిందని, అయినా ఈ శాఖకు సంబంధించిన ఉద్యోగులు ఎలా ఉంటారో మాకు తెలియుండి కాదు అని ఆయన అన్నారు. దీనివల్ల ఈ శాఖను సమర్థవంతంగా నిర్వహించగలనో లేక మధ్యలోనే చేతగాని వాడినని ఆమె అంటుందో అనేదే తనకు భయంగా ఉందని శ్రీ పట్టాభిరామారావు అన్నారు.

విమానపోటీల విజేతలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:

దేశంలో మొట్టమొదటగా జరిగిన, కొన్ని ముగిసిన విమాన పందాలలో ఢిల్లీ చెందిన కెప్టెన్ అమర్జీత్ సింగ్ ఆయనను విజేతగా ప్రకటించారు.

గతిశక్తిమంత్రి (శ్రీ వెంకట్రామన్) కెప్టెన్ జార్జియాకు ఐ.ఎ.ఎఫ్.స్వర్ణోత్సవ ఏరోస్ కప్‌ను బహూకరించారు.

హెచ్.ఎ.ఎల్‌కు చెందిన పింగ్ కమాండర్ ఎం.దేవయ్య తొలి స్థానాన్ని ద్వితీయులు గాను, పాటియాలా ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన కెప్టెన్ కామేంద్రసింగ్ తృతీయులుగా ను బహుమతులు పొందుతున్నారు. వీరు వరుసగా రు 20 వేలు, రు 15 వేలు, రు 7వేల వేలు నగదు బహుమతులు అందుకున్నారు.

ఎంఆర్‌ఎఫ్‌కు చెందిన కామేంద్రసింగ్ నీడూ బిస్టు పాబ్లాండింగ్ పోటీలో పశ్చిమ కమాండ్ ప్రథమ గెలుచుకున్నారు.

ముఖ్తల్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం

ముఖర్, సెప్టెంబరు 28

మహబూబ్‌నగర్ జిల్లా ముఖర్ ప్రాథమిక పాఠశాలల అవరణలో ముఖ్తల్ రాష్ట్ర 4వ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం రాత్రి అధ్యక్షులు శ్రీ కె. నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ఈ ఎన్నికలలో శ్రీ కె. నారాయణ రాష్ట్ర సంఘ అధ్యక్షులు విశ్వాసంతో సంయుక్త కార్యదర్శి శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు.

అధ్యక్షులు శ్రీ కె. కుర్మన్న (పి. హెచ్, పి. దత్వాధ్) ఉపాధ్యక్షులు శ్రీయుతులు యం. డి. రజాక్ (పి. యస్. మఖర్) గోకరన్న (జడ్. పి. హైస్కూల్ మాగనూర్) కార్యదర్శి శ్రీ యం. డి. కాం అలి (పి యస్ మఖర్) సంయుక్త కార్యదర్శి శ్రీ కె. లక్ష్మణ్‌గౌడ్ (పి యస్ మఖర్) అగ్గనెత్తింగ శ్రీ కేకి గూడుసాబ్ (మఖర్) ఆఫీసు శ్రీ యం. డి. జావిద్ (పి హెచ్ పి ఉజుర్) కోశాధికారి శ్రీ యం. డి. ఉస్మాన్ ఖాన్ (పి యస్ మఖర్)

కర్నూలుమినిస్టీరియల్ సిబ్బంది సంఘం

కర్నూలు, సెప్టెంబరు 28

మినిస్టీరియల్ సిబ్బంది పట్టణ శాఖ సమావేశమై నూతనకార్యవర్గం ఎన్నుకున్నది. అధ్యక్షులు శ్రీ ఆబుల్ ఆజీజ్, ఉపాధ్యక్షులు శ్రీ దస్తగిరి రెడ్డి, కార్యదర్శి శ్రీ కె. బాబు, కోశాధికారి శ్రీ ఆదిశేషయ్య, ఇంకా ఐదు గురు సభ్యులు, ఇద్దరు సంయుక్త కార్యదర్శులు.

యం.జి. బ్రదర్స్ లారీ సర్వీసు సిబ్బంది సమ్మె

గుంటూరు, సెప్టెంబరు 28

20 సంవత్సరాల క్రితం ఏర్పరచబడిన యం.జి. బ్రదర్స్ లారీ సర్వీసులో పనిచేస్తున్న సిబ్బందిలో ఒక వర్గం సెప్టెంబరు 24 నుంచి సమ్మె చేస్తున్నారు. రాయబారాలు, సంప్రదింపులు మొదలగు పద్ధతులు అవలంబించినప్పటికీ సిబ్బంది సమ్మె చేయడం దురదృష్టకరమనీ మొత్తం మీద ప్రజలకు ఇబ్బందుల పడ్డారని ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నదని యాజమాన్య ప్రతినిధి విమర్శించారు. (సం)

కొత్త ఫిట్టింగ్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJ BHAN & CO.
అమ్మకం మరియు కొనుగోలు
సుల్తాన్ బజార్ హైదరాబాద్ ఫోన్: 42714
లోపుంపు GANESH & CO.
అబిడ్స్ రోడ్ హైదరాబాద్
ఫోన్: 32868
సుల్తాన్ బజార్ ఫోన్: 41387

నోట్ల కట్టలకు బదులు ఉప్పు మూటలు!

పోలీసు సంఘాలపై నిషేధం: కేంద్రం ఆదేశాలు ఇవ్వదు

రక్షణ, సెప్టెంబరు 28:

పోలీసుల సంఘాలపై నిషేధం విధించవలసి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ఆదేశాలు కేంద్రం ఇవ్వబోదని దేశీయాంగ మంత్రి శ్రీ పీఠీ సింగ్ తెలిపారు. పోలీసుల వ్యాయమయిన కార్యకలాపాలు రాజ్యాంగ రాష్ట్రాలకు సంబంధించినవి అన్నారు. పార్లమెంటులో శ్రీ ఎం. శివశంకర్ రాహిత్యానికి దారి తీసిన కారణాలున్నవని తెలిపారు. ఆర్. ఎస్. ఎస్. వంటివారు వంటి వారు ఈ విభాగంలో జనతా పార్టీ పాలనలో చేసారని వారిని గుర్తించి తొలగించిన దాలా శిక్షించమని స్పష్టం చేశారు.

కరవుతాలూకాగా గుర్తింపునకు విజ్ఞప్తి

తాండూరు, సెప్టెంబర్ 28

రెవిన్యూమంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ రంగారెడ్డిజిల్లాలోని తాండూరు మినహాయించి అదు తాలూకాలను మాత్రమే దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించి ఉదారపై రంగారెడ్డిజిల్లా తెలుగుదేశం పక్షాన్నాయ పక్షులు, శాసనసభ యోజకవర్గ నాయకుడు శ్రీ సిద్దన్నహోళి చెళ్ళ పదారిం వ్యక్తం చేశారు.

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేకంగా తాండూరు తాలూకాలో వరదైనవర్షాలు లేక పరిసిట్ట ఒక అరీపీడనలు పెట్టి పెట్టిన రైతులు చాలా నష్టపోయి గరి అయినారని తాండూరు తాలూకాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించాలని అయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా కె. యస్. పశుపతినాథ్

సిద్దిపేట, సెప్టెంబర్ 28

మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా సిద్దిపేట పురపాలక సంఘ కౌన్సిలర్ కె. యస్. పశుపతినాథ్ సంగారెడ్డిలో ఎన్నికైనారు.

తెనాలి, సెప్టెంబరు 28: ఒకటికి రెండుసార్ల దొంగ నోట్లకై ఆశపడి 20 వేల రూపాయలను పోగొట్టుకున్న సంఘటన ఒక చిక్కుడ జరిగింది. కృష్ణాజిల్లా పామర్రుకు చెందిన టి. సుబ్రమణ్యేశ్వరరావు అను వ్యక్తి తన స్నేహితుడొకరు దొంగ నోట్ల ముఠాకు పరిచయం చేయగా వారివద్దనుండి 20 వేల రూపాయల అసలు కరెన్సీకి 50 వేల రూపాయలు దొంగనోట్లు పొందేందుకు ఒప్పందం మూడు వారాల క్రితమే అయింది. వీరిచ్చిన అయిదు వేల రూపాయలు కాంపిల్ నోట్లు మార్చడంలో ఏమీ ఇబ్బందులు ఎదురు కాకపోవటంతో 20 వేల రూపాయలు వారువారు పద్దతిమీద ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.అందులో 15 వేలరూపాయలు ఇదివరకే చెల్లించి, చివరి వాయిదా 5 వేలు 23న తెనాలిలో నిర్ణయ స్థలంలో ఇచ్చి 50 వేల దొంగ కరెన్సీ తీసుకునేందుకు 22 న సుబ్రమణ్యేశ్వరరావు తెనాలి వచ్చి లాడ్జిలో మకాం చేశాడు. మరునటి రోజు అనుకున్న సమయానికి తెనాలి రైలు స్టేషన్ వద్ద కారులో వచ్చిన ముఠా ప్రతినిధులను కలసి 5 వేల రూపాయలు ఇచ్చి వారి వద్దనుండి ఒక సూటు కేసును తీసుకున్నాడు.

ఇంతలో ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, అతని అనుచరు డొకరు వచ్చి హడావిడి చేసి సుబ్రమణ్యేశ్వరరావును అరెస్టు చేస్తున్నట్టు, అతని వద్దనుండి సూట్‌కేసును లాక్కొని రిక్షా ఎక్కమని బెదిరించగా సుబ్రమణ్యేశ్వరరావు కేకలు వేయడంతో జనం మూగారు. జనాన్ని చూసి సబ్ ఇన్‌స్పెక్టరు, అతని అనుచరుడు పరుగెత్తడం ప్రారంభించగా జనం వెంబడించి వారిని పట్టుకొనగా యస్. ఐ. మేదారి బహదూర్‌సింగ్ అని, అతని అనుచరుడి పేరు వెంకట కృష్ణారావని, వీరిరువురు గుంటూరుకు చెందిన వారని ఇలాంటి అనేక మోసాలలో వీరిరువురుకు ఇంతకు ముందు సంబంధం ఉన్నట్లు తేలింది.

తెనాలి 2 టౌన్ యస్. ఐ. శ్రీశాయి బాబా వారిని అరెస్టు చేశారు.

సుబ్రమణ్యేశ్వరరావు తన కంద చేసిన సూట్‌కేసుని తెరచి చూడగా అందులో కనుగొన్న ఉప్పు మూటలు అతన్ని హతాశుణ్ణి చేశాయి. (కం)

తండ్రీ కొడుకుల హత్య

వెంకటగిరి, సెప్టెంబరు 28: నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకా చింతలసాలెం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన శ్రీ నాగినేని మునయ్య (వయస్సు 50 సం.) అతని కుమారుడు పిచ్చయ్య (వయస్సు 26 సం.) వీరిరువురు యూనెల 24వ తేదీ రాత్రి పొలము వద్ద కాపలి వుంటూ నిద్రించుచున్న సమయంలో ఎవరో అజ్ఞాత వ్యక్తులు వారిరువురిని దారుణంగా కొట్టగా పిచ్చయ్య అక్కడికక్కడే మరణించారు. తండ్రి మునయ్యకు బలమైన గాయాలు తగలగా అతనిని రాపూరు వైద్యశాలకు తరలించుచుండగా మార్గమధ్యమున మరణించాడు.

రాపూరు పోలీసువారు హత్యాస్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేపట్టారు.

తండ్రి తనయుల భౌతిక కాయాలను శవ పరీక్షకు పంపారు.

వెంకటగిరి సోరీను సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ చంద్రశేఖర్ పర్యవేక్షణలో దర్యాప్తు [illegible]

హైదరాబాద్ బజార్



Dyanora

ఆథరైజ్డ్ డీలర్స్:
హైదరాబాద్ రేడియో హౌస్
అబిడ్స్, హైదరాబాద్ - 500 001
Phone: 221687

లాంసా స్పెషల్ టీ
లాంసా చాక్లెట్ టీ
ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి, మళ్ళీ వదలి పెట్టరు
నీలగిరి టీ
ఎంపోరియం
మోజాంజాహి మార్కెట్, హైదరాబాదు.

హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా
ప్రసిద్ధికెక్కిన
చాందేరి చీరల
ఎగ్జిబిషన్ మరియు అమ్మకం
సరాసరి వీవర్ల నుంచి వచ్చినవి
మరియు
ప్రత్యేకమైన ప్రింటెడ్ చీరలు
1982 సెప్టెంబరు 27 నుంచి
అక్టోబరు 1 వ తేదీ వరకు
అంకూర్ వద్ద
సెక్రటేరియట్ రోడ్
టెలిఫోన్ భవన్ ఎదురుగా
హైదరాబాద్

ఆంధ్రసచిత్రవారపత్రికతప్పకచదవండి

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. ఆశ్వయుజ శు. ద్వాదశి : బుధవారం

1982 సం సెప్టెంబరు 29, బుధవారం, తి. ద్వాదశి 24.00, ధనిష్ట : రా 24 00, వర్జ్యం : వ. 8.50 మొదలు 10.33 వరకు.

1982 వ సం సెప్టెంబరు 30, గురువారం తి. ద్వాదశి : ఉ 6.53; ధనిష్ట ఉ. 6 20 వర్జ్యం: వ. 1.53 మొదలు 3.34 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. ఆశ్వయుజ శు. ద్వాదశి బుధవారం

సుస్థిర మైత్రి

శ్రీమతి గాంధీ, శ్రీ బ్రెజ్నేవ్ ఇద్దరూ కలిసి చేసిన భారత-సోవియెట్ సంయుక్త ప్రకటనలో విశేషం ఏమీలేదు అణ్వస్త్రాల పరీక్షలు ఆపాలనీ, వాటి ఉత్పత్తి పెరగరాదనీ, భారత-సోవియెట్ మైత్రి ఆదర్శనీయమయినదనీ, ఆర్థిక రంగంలో రెండు దేశాల మధ్యనా పరస్పర సహకారం అవసరమనీ, పశ్చిమ ఆసియాలో ఇస్రాయిలీ చర్యలు ఖండించతగినవనీ, ఇరాన్-ఇరాక్‌ల మధ్య వైరం తగ్గాలనీ, ఒక దేశం యొక్క అంతరంగిక వ్యవహారాలలో ఇతరుల పెత్తనం ఉండరాదనీ, హిందూమహాసముద్రాన్ని శాంతి మండలం చెయ్యాలనీ ఈ సంయుక్త ప్రకటన చెబుతోంది.

అణ్వస్త్రాల పరీక్షలు, వాటి ఉత్పత్తిని గురించి నీతులు చెప్పే వారికి కొదువ ఉండదు. అవరణలోకి వచ్చేవరికి రక్షణ-అవసరాలదే పయిచెయ్యి అవుతూ ఉంటుంది. ఇది సహజం. భారతదేశం, రష్యాల మధ్య స్నేహభావాలు అన్ని రకాల పత్తిదులనీ తట్టుకొనగలిగాయి. ఇది ప్రశంసనీయం. ఆర్థిక రంగంలో భారతదేశానికి సోవియెట్ యూనియన్ ఏదయినా సహాయం చెయ్యగలిగితే సంతోషమే కాని ఇది అంతగా ఉండదనే అనిపిస్తుంది. రూపాయల పద్ధతి మీద జరిగే వ్యాపారంవలన కొన్ని ఇబ్బందులు ఉంటాయి. సాంకేతిక రంగంలో భారతదేశానికి సోవియెట్ యూనియన్ ఇవ్వగలిగిన చేయూత మొత్తంమీద తక్కువే. రష్యావారు పాశ్చాత్య దేశాల వద్ద తినుకుంటున్న "సహాయం" భారతదేశమే నేరుగా ఆ దేశాల వద్ద తినుకొనవచ్చు. ప్రపంచం అంతటా 19వ శతాబ్దంలో, ఈ శతాబ్దం మొదట దశాబ్దాలలో ముఖ్యంగా కనిపించిన భారీ పరిశ్రమల నిర్మాణం పట్ల కొత్త వైఖరులు ఉద్భవిస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ప్రయోజనాలు కలిగే యంత్రసామగ్రినే నెలకొల్పుకొనటం మంచిదనిపిస్తుంది. ఆయుధాల సరఫరాలలోనే రష్యా సహకారం భారతదేశానికి ఎక్కువ అవసరం అనవచ్చు. ఇస్రాయిలీ చేస్తున్నదంతా ఏహ్యంగా ఉంటోంది కాని తోటి అరబ్బు దేశాలే పాలస్తీనావారి పట్ల ఉదాసీనంగా ఉంటున్నారు. శ్రీ అరాఫత్ వి మాటలలో బలపరిచేవారు ఆయన సంస్థకి నిజంగా ఆపద వచ్చినప్పుడు ఏమీ సహాయం చెయ్యటంలేదు. అసలు ఇరాన్-ఇరాక్‌ల మధ్య యుద్ధం ఎందుకు రావాలో అర్థం కాదు. దీనిని నివారించటానికి తక్కిన దేశాలవారు ఎవరూ ఏమీ చెయ్యలేదనే అనాలి ఇతరుల వ్యవహారాలలో కలుగచేసుకొనటం సరి కాదు కాని ఆఫ్‌గనిస్తాన్, పోలాండు, కాంపూచియా, చెకోస్లొవాకియా మొదలయిన దేశాల విషయంలో జరుగుతూ వస్తున్నది ఇదే. అందు చేతనే కావచ్చు ఇస్రాయిలీవారు లెబెనాన్ మీద దాడిచేస్తూ ఉంటే అందరూ తమకి పట్టనట్లు ఊరుకుంటున్నారు. హిందూమహాసముద్రం భారతదేశానికి ముఖ్యమయినది. ఇక్కడ ఏమి జరిగినా భారతదేశానికి చాలా ముఖ్యం హిందూమహాసముద్రం ప్రాంతంలో ఉన్న అన్ని దేశాలవారూ ఇది ఒక శాంతిమండలంగా ఉండేందుకు కృషి చెయ్యాలి.

తటస్థ విధానంగా పిలువబడేది ప్రస్తుతం అంత పలుకుబడి కలిగిలేదు. కీ. శే. పండిత నెహ్రూ, మార్షల్ టిటో, అబ్దుల్ గెమాల్ నాసర్‌లు ప్రారంభించిన ఈ ఉద్యమం ఇప్పుడు చాలా వరకు ఒక చారిత్రిక అంశంగానే స్థరించబడుతోంది. కీ శే. నాసరి తమ దేశంలోని కమ్యూనిస్టుపార్టీ వారిని హింస పెడుతూనే రష్యాతో స్నేహంగా ఉన్నట్లు మాటలాడేవారు. ప్రస్తుతం ఆ దేశంలో రష్యావారి పలుకుబడి తక్కువగానే ఉంటోంది. యుగోస్లావియా చిన్న దేశమే అయినప్పటికీ కీ. శే టిటో ధైర్యం దేసి కీ. శే. స్టాలిన్‌కి ఎదురు తిరగటం వలన ఆయనకి పాశ్చాత్య దేశాలలో కొంత పేరు వచ్చింది. ఇప్పుడు యుగోస్లావియా పేరు అంతగా వినపడటంలేదు. శ్రీమతి గాంధీకి ఆమె తండ్రికన్నా మొహమాటాలు తక్కువే అనిపిస్తుంది. కాంగ్రెసు వార్షీలో తమ స్థానానికి నవాలు లేదని తెలుసుకున్న తరువాత ఆమె సోవియెట్ యూనియన్ పట్ల అవలంబిస్తూ వచ్చిన వైఖరి కొంత మారిందని కూడా అనిపిస్తుంది. కీ. శే. సంజయగాంధీ అసలే భయం లేకుండా మాటలాడేవారు. శ్రీమతి గాంధీ అంత దూరం వెళ్లకుండానే తమకి కావలిసినది సాధిస్తున్నారు. తాము అమెరికా సంయుక్త రాష్ట్రాల వయిపు ఎక్కువ మొగ్గు చూపిస్తున్నారన్న "ఆరోపణ"కి సమాధానంగా శ్రీమతి గాంధీ ఈ సోవియెట్ యూనియన్ పర్యటనని ప్రదర్శించవచ్చు. భారతదేశంలోని పరిస్థితులు, పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నట్లు అనేవారే ఎక్కువ మంది. అంతర్జాతీయ రంగంలో కన్నా దేశంలోనే అభివృద్ధి అధికంగా సాధించటం అవసరం అన్న యదార్థం శ్రీమతి గాంధీ గుర్తించకుండా ఉండరు. సోవియెట్ యూనియన్‌తో మైత్రి దీనికి తోడుపడగలదని ఆశించటం సముచితంగా ఉంటుంది.

తూర్పుగోదావరిజిల్లా ప్రగతి సమీక్ష

తూర్పు గోదావరి జిల్లా విస్తీర్ణము 10807చదరపుమైళ్లు కలిగి ఇటీవల లెక్కల ప్రకారముగా జనాభాయున్నది ఏడు లక్షల ఏబది వేలుగా గణాంకశాఖవారు అంచనా వేసిరి. జిల్లా గణాంకశాఖవారు సేకరించిన అంచనాల ప్రకారం ఆరు లక్షల ఏబది నాల్గువేల మంది షెడ్యూల్డు తరగతుల వారు, ఒక లక్ష నలుబది మూడు వేల మంది షెడ్యూలు తెగల వారు గలరు.

జిల్లాలో యిరువది పంచాయతీ సమితులు, పదిహేడు పట్టణములు గలవు. ఈ జనాభా మూడు ప్రాంతములుగా విభజించవచ్చును. అందు ఒకటి డెల్టా ప్రాంతము. అందు 9 పంచాయతీ సమితులు, రెండు మెట్టప్రాంతములు. ఇవేవి ఏడు సమితులు, 3ఏజన్సీ ప్రాంతములు. ఇందు నాలుగుసమితులు గలవు. తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రములో పెద్దజిల్లా అయి, అధిక నాభా కలిగి యున్నది. జిల్లాలో మంచి నీటి సమస్య ఒక్కొక్కప్రాంతములోఒక్కొక్క విధముగా యున్నది. సరాసరిలో వర్షము పడక పోవుట వలన ఈ సంవత్సరము వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొవలసి వచ్చినది.

డెల్టా ప్రాంతపు సమితులలో వున్న అతిప్రభరమైన వాటిని శుభ్రపరచి వాడవలసి యుండగా, మెట్ట ప్రాంతపు సమితి ప్రాంతములలో నమ్మదగిన భూగర్భ నీటివనరులను ఏర్పాటుచేయవలసి వున్నది. ఏజన్సీ ప్రాంతములో పై రెండు విధాల నీటిని అంద జేయవలసి వున్నది. 1513 గ్రామములు గలవు. ఆయా ప్రాంతాలు గ్రామాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మొదటి జాబితాలో307గ్రామాలకు రెండవ జాబితాలో314 గ్రామాలకు నీటి సరఫరా అంద జేయుటకు ఇబ్బంది కలవైన గ్రామాలుగా జిల్లా యంత్రాంగం పరిగణించారు.

ఈ సంవత్సరము ఏప్రిలు ఆఖరుకి మొదటి జాబితాలో 224 గ్రామాలు రెండవ జాబితాలో 77 గ్రామములలో నీటి సరఫరా ఏర్పాటు చేశారు. పోగా మొదటి జాబితాలో 83 గ్రామములు, రెండవ జాబితాలో 213 గ్రామాలు నీటి సరఫరా సమస్యను అయిదుసంవత్సరములలో పరిష్కరించనున్నారు. ఈ గ్రామములలో మంచి నీటి సరఫరా భర్చులో ప్రభుత్వము నుండి జిల్లాకు పది కోట్ల రూపాయలు కేటాయింపు రాగందని భావిస్తున్నారు. జిల్లాలో వివిధ గ్రామములలో ఇప్పటివరకు, 44 రక్షిత నీటి సరఫరా పథకములు 73 చిన్న తరహా రక్షిత నీటి సరఫరా పథకములు పూర్తి చేయబడెను. ఇవిగాక 567 గొట్టపు బావులు, 126 బహిరంగ నూతులు ఏర్పాటుచేసిరి. ఈ 126బహిరంగనూతులలో38ఏజన్సీప్రాంతములోని వాలుగు సమితులలో ఏర్పాటు చేశారు. అంతే కాక 23 రక్షిత నీటి సరఫరా పథకములు వివిధ దశలలో నిర్మాణము జరుగు చున్నది. అదే కాక నీటి కొరతను శాశ్వతముగా నివారించుటకు రాజమండ్రి వద్ద చాగలనాడు నీటి పథకాన్ని అమలు జరుపుచున్నారు. ఈ పథకాలకి ప్రథమ దశలో ఏబది అయిదు లక్షల రూపాయలు మంజూరు చేశారు. రాజానగరం పంచాయతీ సమితిలో 14 గ్రామములు ఈ పథకము వలన పూర్తిగా ప్రయోజనము పొంద గలవు. తూర్పు గోదావరి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను వివిధ ప్రాంతములలో జరుపుకొనిరి.

ఆయా ప్రాంతములలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలోని అధికారులు, అనధికారులు జిల్లా స్థాయిలోను, సమితి, గ్రామ స్థాయిలలోను వెల్లడించారు తూర్పు గోదావరి జిల్లాకి కేంద్రము అయిన కాకినాడలో జిల్లా కలెక్టరు శ్రీ డి.కె. వన్వారులవారోజున పతాకావిష్కరణ జరిపి గౌరవ వందనము స్వీకరించారు. ఈ సందర్భముగా ప్రసంగిస్తూ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి గారు ప్రవేశ పెట్టిన నూతన ఇరువదిసూత్రముల కార్యక్రమములు అమలు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు రూపుదాల్చి దిద్దుకొను చున్నవని వెల్లడించారు. జిల్లాలో మొదటి పారి 17 తాలూకాలకు, 13 తాలూకాలలో ప్రయోగాత్మక పద్ధతి పై ఈ ఖరీఫ్ కాలమునుండి వరి పంటకు జీమూత పథకము ప్రవేశ పెట్టబడెను. 81—82 ఆర్థిక సంవత్సరములో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమముల ద్వారా కేటాయింపబడినశాతము కన్న హెచ్చుగా21163 కుటుంబీకులు జిల్లాలో ప్రయోజనం పొందారు. ఈ ఆర్థిక సంవత్సరమునకు కేటాయించిన పథకాలలో మూడవ వంతు యింతవరకు ప్రయోజనము పొందారు.

సమగ్ర గిరిజన అభివృద్ధి కార్యక్రమముల ద్వారా లక్ష్యముకన్న 13 శాతం హెచ్చుగా గిరిజనులు ప్రయోజనము పొందారు. ఈ ఆర్థిక సంవత్సరములకి నాల్గు మాసాలలో లక్ష్యములో 66 శాతం మంది ప్రయోజనం పొందారు. బలహీన వర్గాల వారే కాకుండా ఈ ఆర్థిక సంవత్సరములో 2754 మంది షెడ్యూలుకులాల వారు ,1250 మంది షెడ్యూలు తరగతుల వారు యింతవరకు ప్రయోజన పొందారు. జాతీయ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమముల పథకాన్ని జిల్లా యంత్రాంగం చేపట్టింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2180 మందికి యిళ్ల స్థలాలు, మరియు 3949 మందికి గృహనిర్మాణానికి ఆర్థిక సహాయము అందజేశారు. ప్రస్తుత విద్యుచ్ఛక్తికి ప్రత్యామ్నాయముగా విద్యుచ్ఛక్తి ఉపయోగించుటకు 350 బయో గ్యాస్ ప్లాంట్సు కూడా ఈ ఆర్థిక సంవత్సరములో ఏర్పాటు చేయనున్నారు.

వారణాసి సూర్యనారాయణ.

యుద్ధకాండ

మూలపుల పద్మనాభస్వామి

21 వ సర్గ

అశ్వమద్వా జవిర్భగ్నైః
మకరైర్మ కరాలయమ్ 17
నిర్దిష్టతోయం సౌమిత్రే ;
స్లవద్భిః పక్ష్యసర్పకైః
నాగానాం పక్ష్యకీర్ణానీ
మయాలోగాని లక్ష్మణ ; 18

కాబట్టి ఇప్పుడు చెయ్యవలసేదివిను. నా బాణాలతో చర్మాలూ, తలలూ, ఎముకలూ కోకలూతెగి చిందరవందరవుతూ కిందికి మిదికీ ఎగురుతూ మొసళ్లూ పాములూ యీ సముద్రాన్ని క్రిందు మిదువెయ్యాలి చూడు.

(నా బాణప్రయోగముతో ఈ సముద్రం అల్ల కల్లోలమయేట్టు చేస్తాను చూడు.)

మహతోగాని మత్స్యానాం
కరిణాం చ కరానిహ
వశంభ కుక్తికా జాలం
సమీనమకరం తథా 19
ఆత్రయుద్దేన మహతా
సముద్రం పరిశోషయే

ఆ వరుసనే పెద్ద పెద్ద సుడిగుండాలూ, ఏనుగులతొండాలూ తెగి పైకి తేలుతూ ఉంటే అడ్డుగునుఉన్న శంఖాలూ, ముత్తెపుచిప్పలూకూడా వాటితోతుప్పున మీదికిరావాలి - అలాటి దురవస్థ యీ సముద్రానికి వచ్చేట్టుచేసే ఎండిబెట్టు తాను చూడు.

క్షమయాహి సమాయుక్తం
మామయం మకరాలయః 20
అసమర్థం విజానాతి
దిక్షమా మీదృశేజనే
న దర్శయతి సామ్నామే
సాగరో రూపమాత్మనః 21

నా ఓర్పునుచూసి యీ సముద్రుడు నన్ను అసమర్థుణ్ణిగా చూస్తున్నాడు. (దేవగానివాడనని అనుకుంటున్నాడు.) యీలాటివానిదగర ఓర్పు చూపడమేమిటి తెలివితక్కువతనంగాని. నా మెత్తదనమునుచూసి సముద్రుడు దారికివచ్చేడా ? దర్శన మిచ్చాడా ? కనుక ఇలాటి వ్యక్తిదగ్గర ఓర్పుకి మర్యాదలేదు. దీనికి తగినపని చేస్తాను చూడు.

దావమానయ సౌమిత్రే ;
శరాంశ్చాశీ విషోపమాన్
సముద్రం శోషయిష్యామి
పద్భ్యాంయాంతు ప్లవంగమాః 22

సౌమిత్రి! ఏదీ నా విల్లు ఇలాగుతే ! దానికి ఆ బాణాలు. ఏవి ? చూపులతోనే విషంగ్రక్కే పాములాటి బాణాలు తే. త్వరగా. యీ సముద్రాన్ని ఎండిబెట్టుతాను. మన వానరులు పైదృగ నడిచి అవలి గట్టుకు చేరుతారు.

[సశేషం]

దినఫలం

29-9-1982 బుధవారం
శక సం. 1904 ఆశ్వయుజం-7

• మేషం : పెనుక ముందులు చూడకుండా వ్యాపారంలో గాని వ్యవహారాలలో గాని శ్రమించాలి. మీ కిష్టానికి తగిన ఫలం చేకూరగల దినమే. ఆరోగ్య లోపంలేదు.

• వృషభం : ఆదాయంలో ఎలాంటి యిబ్బందీరాదు అన్నివిధాల అనుకూల వార్తలు వినగలరు. అనేకంగా కూడా మీకు అనుకూల దినమే. అప్పులు సమూలావుతవి.

• మిథునం : అనుకొన్నట్లే ప్రణాళికాసుసారమే. మీ కార్యాచరణం సాగిపోతుంది. లాభప్రదాయకమవుతుంది. స్థిరాస్తి వ్యవహారం కూడా మీకు అనుకూలమే.

• కర్కాటకం : ఆదాయమున్నది. ఇతరుల చేతినుండి రావలసిన పైకం సమయానికి అందుతుంది, అవసరాలు కూడా తీరిపోతాయి.

• సింహం : ముఖ్య బంధువులనో, మిత్రులనో కలిసికోవటం తటస్థిస్తుంది. రాజకీయంగా మేలు చేకూరుటకు అవకాశం గల దినం కూడ.

• కన్య : ప్రయత్నంలోవంలేకుండే అన్నింటా మీకు మేలు చేకూరుతుంది. కొందరకు ఆశించిన మార్పు రాజకీయ రంగాన గాని, సాహితీరంగాన గాని కనిపిస్తుంది.

• తుల : ధనాదాయానికి, ఉద్యోగమందు పదవకాశాలు లభించుటకు, యత్నకార్యసిద్ధికి, రాజకీయంగా మేలు చేకూరుటకు అనువైన దినం, గ్రహించండి.

• వృశ్చికం : సాటివారి పోటీ అన్ని రంగాలలో ఎదుర్కొనవలసి వస్తుంది, ముఖ్యంగా రాజకీయ రంగాన అని గ్రహించాలి.

• ధనుస్సు : మీ ప్రతిభ రాణించే ఉత్తమ దినం. మీ ప్రయత్నాలు సఫలీకృతం కాగలవు. రాజకీయంగా మీరు చేసే ప్రయత్నాలు పేరు ప్రతిష్టలు అందించగలవు.

• మకరం : ఎంతో ఉత్తమ ఫలాన్ని అందుకోగలరు. ఆదాయంలో ఎలాగో కించిత్తు అభివృద్ధి కూడా కనిపిస్తుంది. నూతన విషయాలు తెలిసికొంటారు.

• కుంభం : వస్తువాహనాలు కొనుగోలు చేయగలుగుతారు. కొందరు విలువగల వస్తువులు సంపాదించే అవకాశం ఉన్న దినం. గ్రహించండి.

• మీనం : అన్ని వ్యవహారాలు ముఖ్యంగా రాజకీయంగా మీకు అనుకూల దినమే. మీ మాటకు విలువ పెరగటం గమనించనున్నారు. అర్థికంగా మీకు అనుకూల దినమే.

విద్వాన్ కోటనిత్యరంగయ్యశాస్త్రి

ఏమిటీమార్పు !?

ఆర్యా, ఈ మధ్య ఆంధ్రపత్రిక లేఖలశీర్షిక చూస్తుంటే చాలా ఆశ్చర్యం కలుగుచున్నది లోగడ ఈ శీర్షికలో పాఠకులలేఖలు చాలా ఎక్కువగా ప్రచురించేవారు కాని ఈ మధ్య లేఖలు చాలాతక్కువ ప్రచురిస్తున్నారు. ప్రచురించే ప్రతి రెండులేఖలలో ఒకటి మత ప్రచారానికసంబంధించినది రెండవది సినిమాల రికార్డులకు సంబంధించినది. ఇటువంటి చెత్తలేఖలను ఎలా ప్రచురిస్తున్నారో అర్థంకావటంలేదు

ఒకరాజకీయదినపత్రికలో ప్రభుత్వ లోటుపాటులను సమర్థించుచూ సమస్యలనుఎత్తిచూపే లేఖలు, అవినీతిని అన్యాయాన్ని ఖండించేలేఖలు వుండాలి. అటువంటిలేఖలు రాయాలి గాని. మా మతంలోకిరితే దేవుడు రక్షిస్తాడనేలేఖలు మా హీరోసినిమా యిన్నిరోజులు ఆడిందని వ్రాయటం కాదని మనవిచేస్తున్నాను

బాడిగ వెంకట్, స్నేహనగర్, కురెళ్ళగూడెం. (వ. గో.)

మంత్రులనుమార్చటమే మా కర్తవ్యం

ఆర్యా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతివారు గతసంవత్సరం జూనియర్ లింగ్విస్టిక్ స్పీడిబ్రూవు కరస్పాండెన్స్‌కోర్సునుప్రవేశపెట్టారు

"మే 1982 వరకే పరీక్షలు నిర్వహించాల్సిఉంటే పరీక్షలతేదీల్ని రెండు మూడుసార్లు మార్చేసి చివరకు 29,30 సెప్టెంబరుగా నిర్ణయించారు. కాని 30 సెప్టెంబరు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వజూనియర్ కళాశాలకు లాస్ట్‌వర్కింగ్‌డే అక్టోబరు ఒకటవతేదీ నుండి సెలవులు మొదలవుతాయి. ఈ కోర్సు లెక్చరర్లకుమాత్రమే నిర్వహిస్తున్నారు అటువంటపుడు జూనియర్ లెక్చరర్లుకూడా ఇందులోచేరారు. వాళ్ళపుడు ఈ తేదీల్లో పరీక్షలురాయడం కష్టం- అందుకోసం ఈ పరీక్షల్ని అక్టోబరులో నిర్వహించాలని విశ్వవిద్యాలయ అధికారులకు మనవిచేస్తున్నాను

డా॥ గోపు లింగారెడ్డి జూ. లెక్చరర్ 3/7-1-4/52 మంకిమ్మళోట కరీంనగర్ - 505002.

మంత్రులనుమార్చటమే మా కర్తవ్యం

ఆర్యా ఎన్నికలు నిర్వహించడానికి శ్రీ భవనం వెంకట్రామ్‌గారు సరైనవారుకానని ఇంకొకర్తైతే చక్కగా నిర్వహిస్తారని మన ఇం. కాం నాయకుల ఉద్దేశ్యము. ఎన్నికలు నిర్వహించడానికేమో శ్రీ భవనం వెంకట్రామ్‌గారు అర్హులుకానపుడు ముఖ్యమంత్రిపదవికి అర్హులా ? అప్పటికే మన ముఖ్యమంత్రిపనితీరులు స్వీడ్లాంగు అన్యజనులవలే తయారైంది. "ప్రజాసేవయే మా కర్తవ్యం"అనే ఒకప్పటినా మాట "మంత్రులను మార్చటమే మా కర్తవ్యం"అన్నట్లుమారింది ఈనాడు. ముఖ్యమంత్రిమారితే ఎన్నికలలో విజయం తమదేనని లేకపోతే ఓడిపోవడం తథ్యమని భావించడం హాస్యాస్పదం. అలనాడు అంజయ్యగారు సరైనవారుకారని ఈనాడు శ్రీ భవనం వెంకట్రామ్‌గారు అనలుండి పాడిదని రేపు మరొకరు అతరువాత ఇంకొకరు ఇలా మార్చినంతమాత్రాన ఏమి ప్రయోజనంఉందనని భావించి ఈ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలోనే ఎన్నికలుజరుగుతాయని ఆశిద్దాం.

మెడతాటి మదుసూదనరావు. భట్టిప్రోలు (గుంటూరు)

నవరణ

ఆర్యా 22-8-82 ఆంధ్రపత్రికలో "గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి బస్" అను లేఖ ప్రచురింపబడినది. ఆ లేఖలో కొవ్వూరు నుండి జంగారెడ్డిగూడెంకు రాత్రి 8-30 నిముషముల తరువాత బస్సువేస్తే గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో కొవ్వూరులో దిగేవారికి చాలా సౌకర్యముగా నుండునని వ్రాసిరి కాని ఇది సరిగాదు. కొవ్వూరుకు గోదావరి ఎక్స్‌ప్రెస్ వచ్చేది రాత్రి 10-11. బొకారో మద్రాసు రైలు రాత్రి 9-34 కు వచ్చును మద్రాసు హౌరా జనతా రాత్రి 10 29 కి వచ్చును. అందువలన రాత్రి 11 గంటలకు బస్సు వుంటే యీ మూడు బండ్లకు వచ్చే ప్రయాణీకులకు వసతిగా వుంటుంది.

మండవ వెంకటరత్నం 2-1-6/4. తాడేపల్లిగూడెం. 534 101.



లేఖలు

అంతర్జాతీయ రంగంలో కన్నా దేశంలోనే అభివృద్ధి అధికంగా సాధించటం అవసరం అన్న యదార్థం శ్రీమతి గాంధీ గుర్తించకుండా ఉండరు. సోవియెట్ యూనియన్‌తో మైత్రి దీనికి తోడుపడగలదని ఆశించటం సముచితంగా ఉంటుంది.

ఆర్.టి.సి.

సమస్యలకి కారణాలు

3

(నిన్నటి సంచిక తరువాయి)

ఆర్.టి.సి.లో పరిపాలనా అసమర్థత కూడాఎక్కువగనేవుంది. ఏదయినా తప్పు జరిగితే కార్మికుల మీద, మేనేజర్ వైజర్లు మీద వర్తు తీసికొంటారు. కాని ఆఫీసర్లు మీద మాత్రము ఈగ కూడ వాలదు. ఏదో ఒక మార్పు తీసికొస్తున్నట్లు కనిపించటానికిఎప్పుడూ బస్సురంగులూ, సీటీ బస్సుల నంబర్లు మారుస్తుంటారు. కమాలుద్దీన్ గారు ఆర్. టి.సి. చైర్మన్‌గా వున్నప్పుడు జంటనగరాలలో బస్సు నంబర్లతో బాటు వున్న ఏ.పి.సి.డి. లను తీసి వేసి వరుసగా నంబర్లు ఇచ్చారు. కాని మరల అన్ని రూట్లలో ఏ నుండి ఎల్ దాకా అక్షరాలు ఉదయించాయి. అదే జంట నగరాలలో కొద్ది సంవత్సరాల క్రిందట కొన్ని రూట్లలో ఎక్స్‌ప్రెస్ బస్సులు లేడీస్ స్పెషల్స్ ప్రవేశ పెట్టారు. అవి భారీగా నడుస్తున్నాయని తీసి వేశారు. ఈ మధ్యన మరల ప్రవేశపెట్టారు. క్షుణ్ణంగా పరిశీలిస్తే ఒక విషయము అర్థమవుతుంది. రద్దీగా వున్న సమయములో మాత్రము ఇటువంటి రకము బస్సులు నడిపితే ఉపయోగకరముగా ఉంటుంది. రోజంతా తిప్పితే డీజిల్ ఖర్చు కూడ రాదు. ఈ విషయము మరి ఆర్.టి.సి. అధికారులకు అర్థం కాదా? లేక పాత అనుభవాల నుండి ఏమీ నేర్చుకోరా? ఆలాగే కొన్ని సంవత్సరాల క్రిందట బస్సు బాడీల ఖర్చు తగ్గించాలని, బయటవైపు రంగు వేయుటము మానివేశారు. రంగు వేయక పోతే అంతకంటే ఖర్చని కొన్నాళ్లకు తెలుసుకున్నారు. బస్సు బాడీకి అల్యూమినియంతో చేసిన డబుల్ షిట్స్‌కు బదులు, సింగిల్ షీట్స్ వేయటము మొదలు పెట్టారు. పలితం ఏమిటంటేనేమి, వాన అంతా బస్సులోపలికి రావటము మొదలయింది. యాక్సిడెంట్ అయితే బాడీ అంతా కుప్ప అగుతుంది. బ్రేకు కొట్టి తగిలినా బాడీకి రంధ్రము పడుతుంది. ఈ విషయము ఆర్.టి.సి. అధికారులకు తేలు మధ్యనే అర్థమయినట్లుంది. ఈ మధ్యనే ఆర్.టి.సి. జనరల్ మేనేజరు గారు విజయవాడలో మాట్లాడుతూ బస్సు రేడియేటరులో నీళ్లు పోయకపోతే, వర్కు షాపు నుండి మధ్యాహ్నము 12 గంటలకే కార్మికులు వెళ్లి పోతే జనరల్ మేనేజరు కారణమా? ఆర్.టి.సి. యాజమాన్యము కారణమా? అన్నారు. అంటే అసమర్థులయిన ఆర్.టి.సి. అధికారులను ఆయన వెనకేసుకొస్తున్నారన్నమాట. ఆయన చెప్పిన ప్రకారము అంతా సవ్యంగా సమర్థవంతంగా కార్మికులే నడిపిస్తే మరి మానేజర్లు వైజర్లు, ఆఫీసర్లు, అవసరమే లేదు. 12 గంటలకే కార్మికులను వదిలి వేయటాన్ని కొద్ది మంది ఆఫీసర్లు తమ అవినీతిని, అసమర్థతను ఎత్తి చూపకుండా అలవాటు చేశారు. అధికారులు వదిలి వేయకపోతే కార్మికులు 12 గంటలకే ఎలాగ బయటకొస్తారు?

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ప్రైవేట్ ఆపరేటర్లు దోపిడీని అరికట్టడానికి, ప్రజలకు ఇంకా మెరుగయిన సౌకర్యాల కోసరం బస్సు రూట్లను జాతీయకరణ చేయాలనే డిమాండు వస్తున్నది. ప్రైవేటు ఆపరేటర్లు ఆధిక లాభాలకు ఆశపడి విశాఖ, విజయవాడ నగరాలలో ఒకరితో మరొకరు పోటీ పడుతు విపరీత మయిన వేగంతో బస్సులను తిప్పుచున్నారు. అవి ప్రజలకు చాలా ప్రమాదకరముగా పరిణమించాయని, ఈ నగరాలలోని బస్సు రూట్లను జాతీయము చేయాలని కొద్ది కాలము క్రితము ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. పలితంగా ఈ నగరాలలో పూర్తిగా జాతీయం చేయక పోయినా, కొన్ని రూట్లలో ఆర్.టి.సి. బస్సులను ప్రవేశపెట్టారు ఇది సరిపోయి, కొద్ది మంది ఆర్.టి.సి. లోని అసమర్థతకు విసిగి మరల ప్రైవేట్ ఆప్రేటర్లకు ఆర్ టి సి రూట్లను అప్పగిస్తే బాగుంటుందనే సూచిస్తున్నారు. సలహాలిస్తున్నారు. ఇది చాలా తప్పు. ఆర్ టి సి లోని అసమర్థతనుఅడ్డం పెట్టుకొని బస్సుల జాతీయకరణ లోని సంచిని మరచిపోతాము. "చెడును చూస్తాయి కాబట్టి కండ్లే పెద్దు" అన్నట్లు పురుటుంది. అసమర్థతను తొలగించటానికి సలహాలివ్వాలి. ఆర్.టి.సి అధికారుల మీద, ప్రభుత్వము మీద వత్తిడి తేవాలి. అంతే గాని, జాతీయకరణ వలన ప్రజలకొనగూడిన లాభాలను మరచి పోరాదు. బస్సుల జాతీయకరణ అయినతరువాతనే అనేక పట్టణాలలో అన్ని సౌకర్యాలు వున్న అధునాతన బస్సు స్టేషన్లను నిర్మించుటము జరిగింది. అంతకు ముందు మున్సిపల్ బస్సు స్టాండులో నీళ్ల సౌకర్యము, మరుగు దొడ్లు సౌకర్యము కూడ సరిగా వుండేది కాదు.అదే విధముగా ఆర్. టి.సి. ఆవిర్భవించిన తరువాతనే అనేక దూర ప్రదేశాలకు బస్సు సౌకర్యములేని పల్లెలకు సైతము బస్సు సౌకర్యము కల్గించి ఏదైనా గ్రామంకు బస్సు సౌకర్యం కావాలంటే ఆర్. టి.సి. అధికారులకు దరఖాస్తు పెట్టుకోవచ్చు. అదే ప్రైవేట్ ఆపరేటర్లు అయితే ప్రజలకు అవసరములు వున్ని చోట్ల బస్సు సౌకర్యము ఎవరు ఏర్పాటు చేస్తారు? ఆర్.టి.సి. వచ్చిన తరువాతనే ప్రజలకు బస్సు సౌకర్యము పెరిగాయి ఇది ఎవరూ కాదనలేరు వేసవిలాలములోగాని, ఏదయినా పండుగలప్పుడు గాని, జాతర సందర్భంలో గాని ఆర్ టి సి స్పెషల్ బస్సులు నడుపుతున్నది ప్రైవేట్ వ్యాపారి చేతుల్లో మొత్తము బస్సులుంటే అదనపు బస్సు సౌకర్యాల కోసరం ఎవరిని అడగాలి? అదే విధముగా ఆర్ టి సి. వలనఅనేక మందికి ఉపాధి కల్పన కూడ జరిగింది ఇది కూడ మరుపురాని విషయము జాతీయకరణ గురించి కంటే అసమర్థతను తొలగించటము ఎట్లా అన్నది ఆలోచించవలసిన విషయము ఆర్.టి సి సర్వీసులను మెరుగుపర్చటానికి దానిలోని లోపాలను ఎత్తి చూపుతూ ఆర్ టి సి లోని యూనియన్లు అనేక సందర్భాలలో బాధ్యతయుతంగా సలహాలివ్వటం జరిగింది. అరుదే వారిచ్చిన సలహాలన్ని బుట్టదాఖాలు అయ్యాయి కారణాలు జ్యూరీ క్రికెటీ ఆర్ టి సి వంటి ప్రజోపకరమయిన సంస్థ ఒక్క జ్యూరీ క్రికెటికే అధికార్ల మీద మాత్రంఆధారపడి నడువ కూడదు ఆర్ టి సి నిర్వహణలో అందులోని కార్మికులకు, ప్రజలకు ప్రజా సంఘాలకు సమ చిత మయిన పాత్ర వుండాలి నిజంగానే సలహాలను బిచ్చితముగా అమలు పర్చాలి అప్పుడే ఆర్.టి.సి. సామర్థ్యతపెరుగుతుంది. పూరికో ఉత్పత్తి పెంచండి. సామర్థ్యత పెంచండి." అని కార్మికులకు పిలుపు న

ఐదు కార్యక్రమాలకు 200 కోట్లు విడుదల చేయాలి: బి.జె.పి. విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబర్ 27

రాష్ట్రంలోని ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొనడానికి వెంటనే 200 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆంధ్ర ప్రదేశ్ భారతీయ జనతా పార్టీ కోరింది.

ఒంగోలులో ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానం చేశారు. ఈ తీర్మానం ప్రకారం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ ఒక పత్రికా స్టేట్‌మెంట్ విడుదల చేశారు.

రాష్ట్రంలోని ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా, నెల్లూరు, ప్రకాశం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో ఏర్పడిన కరువు పరిస్థితిని ఎదుర్కొనడాని పార్టీ కార్యవర్గం అనేక సూచనలు చేసిందని అయన చెప్పారు. దుర్భిక్ష సహాయ కార్యక్రమాల నత్తనడకను గమనించి ప్రధానులు ప్రత్యక్షంగా అమలుజరుగుతోందా లేదా చూడటానికి రాష్ట్రానికి వచ్చి ఆలూరు నుంచి ఇచ్ఛాపురం వరకూ అఖిల పక్ష సంఘాలను వెంటనే విడుదల చేయమని కేంద్రాన్ని కోరవలసిందిగా కార్యవర్గ సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అక్టోబరు 15 నుంచి బి. జె. పి. సంస్థాగత ఎన్నికలు

హైదరాబాదు, సెప్టెంబరు 28:

భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ సంస్థాగత ఎన్నికలు 1982 అక్టోబరు 15 నుంచి జరుగుతాయి.

పార్టీ రాష్ట్ర విభాగం కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ ఈ విషయం తెలియజేశారు.

ఈ ఎన్నికల తరువాత నవంబరు 28 న రాష్ట్రమండలి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటుందని, పార్టీ రాష్ట్ర శాఖలు రిటర్నింగ్ అధికారులను ఎన్నుకున్నారని అయన తెలిపారు.

ఇ. ఎస్. ఐ. పథకం: సమీక్ష సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

ఇ. ఎస్. ఐ. పథకం పనితీరును సమీక్షించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయబడిన పోషణ్ గి వెంటనే ఈ పథకం నుంచి రోజుకు అయిదు పాయలకు తక్కువ జీతం తీసుకొనే వారిని మినహాయించాలని, నెలకు రు 1600 వరకూ జీతం తీసుకుంటున్న వారిందరినీ పథకంలో చేర్చాలని సిఫార్సు చేసింది.

ఈ సిఫార్సును వెంటనే అమలు చేయాలని కూడా కోరింది.

ప్రస్తుతం రెండు రూపాయలకు తక్కువ దినసరి వేతనం పొందేవారికి, నెలకు వెయ్యి రూపాయలకు పైబడి జీతం తీసుకొనే వారికి ఈ పథకం వర్తించడం లేదు.

హాస్పిటళ్ల నిర్మాణంలో సహా ఇ. ఎస్. ఐ. పనులను మెరుగుపరచడానికి ఎంచదగ్గ ప్రణాళికలు వాటుగా ఆయుర్దాయ వసతులను యాపాందించాలని కూడా సిఫార్సు చేసింది.

ఇ. ఎస్. ఐ. లో చేరిన నత్తులందరికీ కుటుంబాలకూ పూర్తి వైద్య సౌకర్యాలను రు 15,16 వాటికి కలిగించేందుకు వీలుగా రక్షణ దళ్లను తీసుకోవాలని సంఘం సిఫార్సు చేసింది.

పనిచేసే ఆరోగ్యకర కార్మికుల ఆరోగ్యానికి గురైన సందర్భాలలో బాధితులకు ఆర్థిక సహాయం అందజేయాలని, కాలపరిధి కూలీల పనిచేయగల తరగతి కార్మికులకు తారీఖు నుండి పథకం వీక్షకరించి కుండనే వైద్య ప్రయోజనాలు కల్పించాలనీ, ఆ తరగతుల వారికి ఆర్థిక సహాయం అందజేయరాదనీ కమిటీ అభిప్రాయపడింది.

జె.టి.ఎస్. విద్యార్థుల ఆందోళన నిలుపుదల

హైదరాబాద్, సెప్టెంబరు 28:

జె.టి.ఎస్. విద్యార్థుల రాష్ట్రవ్యాప్తిక ఆందోళన ప్రారంభమై నెలరోజులు గడచిందని విద్యార్థి ప్రతినిధులకు పాంతరిక విద్యాశాఖామంత్రికి మధ్య జరిగిన చర్చలలో పాల్గొన్నారు. జె.టి.ఎస్. కొనసాగించాలనే డిమాండును అంగీకరించారని, గతం నుండి సాగుతున్న రిజర్వేషన్ రద్దుచేసి జి. ఓ. హోదా కలిపి వేసిందని తెలిపారు. ఇప్పటివరకు సాగుతున్న ఆందోళనను విరమించి తరగతులకు హాజరు కావలసిందిగా టి.హెచ్.ఎస్. విద్యార్థులకు ప్రభుత్వం విద్యార్థి వంద్ర ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణ విజ్ఞప్తి చేశారు. అవసరమైతే సమస్యల పరిష్కారానికై సంబంధం కావలసిందిగా విద్యార్థులకు అయన విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ కర్నూలు బస్సు దోపిడి

హైదరాబాదు, సెప్టెంబరు 28:

కర్నూలు వెళ్తున్న ఒక ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్సును అదివారం రాత్రి నలుగురు బందిపోటు దొంగలు దోచుకున్నారు. ఆర్. టి. సి. ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయం వెల్లడించింది.

రాత్రి 11-30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరిన ఈ బస్సు తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో నవనర్తి దాటింది. బస్సు ప్రయాణికులలో కలిసి ప్రయాణం చేస్తున్న బందిపోటు దొంగలు బస్సు డ్రైవర్, కండక్టర్‌లను బెదిరించి బస్సును ఆపేశారు.

కండక్టరు వద్దనుండి రు. 1600 ను దోచుకున్నారు. బస్సులో ప్రయాణం చేస్తున్న 30 మంది మందీ దాదాపు రు. 30 వేలు కలుపగల అభిరణాలు పోగొట్టుకొని తిరుగుతూ ఉండాయి. దాదు,

నవనర్తి పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

గీత పనివారి హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబరు 29:

రింగు రెడ్డిపాలా గీతకార్మికులు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఎక్సైజుశాఖ కమీషనరు కార్యాలయంవద్ద ధర్నా జరిపారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘం పిలుపు ఇచ్చింది.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచకపోతే ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసి వస్తుందని గీత పనివారల సంఘం అధ్యక్షుడు శ్రీ ఉ. ధర్మకీర్తం హెచ్చరించారు.

బందిపోటు అరెస్టు

బిండ్, సెప్టెంబర్ 28

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పేరు మోసిన బందిపోటుదొంగ పారిపుల్లాను అరెస్టు చేశారు. అతడు అగ్రాకు చెందినవాడు.

పారిపుల్లా ఫిరోజ్ పుర్నాదివి పోలీసు వర్గాలకు తెలియగానే పలవన్ని అరెస్టు అరెస్టు చేశారు. ఇతడిని పట్టుకున్నవారికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రెండువందలయాభై రూపాయల్ని బహుమతిగా ప్రకటించింది. (హిం.స.)

వెండి, బంగారు ధరలు

బొంబాయి, సెప్టెంబర్ 28:

వెండి ప్రారంభధర	రు. 2615.00
ముగింపు ధర	రు. 2625.00
స్టాండర్డు బంగారం	రు. 1665.00
ముగింపు ధర	రు. 1670.00
22 కారట్లబంగారం	రు. 1526.00
ముగింపుధర	రు. 1531,00



చిత్తూరుజిల్లాలో కరువు పరిస్థితిని తెలియజేసే ప్రదర్శనను తిలకిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి. జిల్లా కలెక్టరు శ్రీ ఎ. కె. గోయల్ వివిధ తాలూకాలలో కరువు పరిస్థితిని వివరిస్తున్నారు. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీమతి జి. కుతూహలం, మంత్రి చంద్రబాబునాయుడుగార్లను పటంలో చూడవచ్చు.

మంత్రివర్గ నిర్మాణంపై ఇం. కాం. లో తీవ్ర అసంతృప్తి

(1-వ పేజీ తరువాయి)

వారూ పరంపర ప్రారంభమవుతుందని అని ఒక తాజా పత్రికా ప్రతినిధితో అన్నారు.

శ్రీ విజయ భాస్కర రెడ్డి మంత్రి వర్గ నిర్మాణంతో, రాష్ట్రంలో ఏదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావువారు తుదిని పెద్దకు పోయిందనే చెప్పవలసి వచ్చింది. శ్రీ వరసింహారావుకు నమ్మిన హితులనని చెప్పుకుంటూ, ఇంతవరకు మంత్రులుగా చేసిన అయిన శ్రీయుతులు ఎన్. అమరనారెడ్డి, పి. వి. చౌదరి, పట్టి తుంపీ దాస్, టి. హయగ్రీవాచారి గార్లకు శ్రీ విజయభాస్కర రెడ్డి మంత్రివర్గంలో స్థానం లభించలేదు.

మంత్రివర్గ విస్తరణలో శ్రీ విజయ భాస్కరరెడ్డి ఎక్కువగా పార్టీ పనిచేసిన సభ్యుల అభిప్రాయానికి విలువ ఇస్తారని కొందరు అభిప్రాయపడ్డారు. లోక్ సభ సభ్యులు ఇద్దరు "తాటి పెళ్ళి కొంటలుగా ఎన్నికలయినవారని, ప్రజలకు వారి ముఖ రూపాలు తెలియనివి, కనీసపక్షం వచ్చిన లోక్ సభ ఎన్నికలలో ముడిచేసిపోవడంతో, ఇప్పుడు వారు ఢిల్లీ వెళుతుంటారో జిల్లలో పెత్తనం చేయడం ప్రారంభించారని, దీని వల్ల వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పార్టీకి మేలు గాక, కీడు జరుగగలదని కొందరు అంటున్నారు.

శ్రీకాకుళం లోక్ సభ సభ్యుడు శ్రీ టి. రాజగోపాలరావు తోక్కిం వల్ల శ్రీ మజీదనకు మంత్రి పదవి రాలేదని అంటున్నారు. విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు శ్రీ కె. అప్పలస్వామి, అనకాపల్లి లోక్ సభ సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పల నాయుడు ప్రోద్బలం వల్ల శ్రీ దీనం వన్నాని నాయుడుకు మంత్రి పదవి లభించిందని, అందువల్ల విశాఖ జిల్లాలో అత్యధిక మెజారిటీ గల వర్గాన్ని నిర్వీర్యం చేయడం జరిగిందని కొందరు అంటున్నారు. లోక్ సభ సభ్యులు, శాసనసభ ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థులను గెలిపించగలరా అని వారు ప్రశ్నిస్తున్నారు.

అమలాపురం లోక్ సభ సభ్యుడు శ్రీ కె. కృష్ణమూర్తి ఒకరిది మూలంగా తూర్పు గోదావరి జిల్లా నుండి శ్రీ పి. వి. రాపులకు మంత్రి పదవి యిచ్చి, జిల్లాలో ప్రధాన వర్గాన్ని ఉపేక్ష చేశారని ఆ జిల్లా వారు అంటున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా నుండి శ్రీ అట్లీమ కేబినెట్ మంత్రిగా తీసుకోవడం, పార్టీ బలపరచడానికి దోహదం కాదని అక్కడి రెడ్డి సేవ్ అంటున్నారు. లోక్ సభ సభ్యులు శ్రీ అయారి సుబ్రహ్మణ్యేశ్వర్, శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరి ఒత్తిడి వల్ల శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజుకు సహాయ మంత్రి పదవి యిచ్చారని, జిల్లా పరిషత్తు అధ్యక్షుని వర్గానికి మంత్రి పదవి, సహాయ మంత్రి పదవి లభించాయని, కాపున ఈ రెండవ వర్గం వారు కాంగ్రెస్ (ఐ) పార్టీలో పుండడమా, విత్రమించడమా అని ఆలోచిస్తున్నారని కొందరు చెప్పారు.

దళితులంగా అభ్యసాభాగానికి పోయిన వారు మళ్ళీ వచ్చారు కండు తాలతో పాకెట్కిస్తున్నారని, ముఖ్యంత్రి వద్ద వారి మాట చెల్లుతోందని, ఇక తమకు దిక్కులేదని వారిపై ఏర్పడిందని, కొందరు కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచరు వ్యాఖ్యానించారు. వారి దృష్టి శ్రీ కాను ప్రధానందరెడ్డి వర్గం మళ్ళీ తలపెట్టడని, వారు తమను అణచి వేస్తారని భీతి ఎర్పడినట్లు తెలియజేస్తున్నారు.

శాసన సభ్యుల గ్రూపు సమావేశాలు, రహస్య వర్గాలవలె మరుకగా జరుగుతున్నాయి. వచ్చే నాలుగేడులోజాలో గణనీయమైన పరిణామాలు సంభవించవచ్చని కొందరు వ్యాఖ్యానించారు. ఇంకా మంత్రి అవ్వలేకోని కొందరు ఢిల్లీలో ఉన్నారు. అక్టోబరు మొదటి వారంలో పరిస్థితి ఒక కొలిక్కి వచ్చగలదని అంటున్నారు.

మేనకపై మరాప్పనార్ ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:

సంజయ్ విచార్ మంచ్ కార్యకర్త ఉపన్యసించిపోయిన గొరీగజ్ సంఘటనకు శ్రీమతి మేనకా గాంధీ, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ వ్యవస్థయోజనాలను వినియోగించుకుంటున్నాయని ఎ ఐ సి(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కె. మూప్పనార్ కోరారు. శ్రీ నీతా రామ్ కేసరి ఆరోపించారు.

శ్రీమతి గాంధీ తన రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీ సంజయ్ గాంధీ పేరు వినియోగించుకుంటున్నారని కూడా తారు ఏమన్నారు. శ్రీ సంజయ్ గాంధీ జతి. పున్న రోజుల్లో అయినను వ్యక్తిగతంగా చెప్పుదేశంలో ఇప్పుడు శ్రీమతి మేనకా గాంధీ పున్నారని తాడు అన్నారు.

గాంధీ ఇంటి పేరు పెట్టుకునే హక్కు శ్రీమతి మేనకా కొల్పయింది. ఆ కేవలం మేనకా అనేది మాత్రమేనని శ్రీ కేసరి వ్యాఖ్యానించారు.

"శ్రీ సంజయ్ గాంధీ కాంగ్రెస్(ఐ) వారుండు, జి. జి. పి. విజయరాజేంద్రియా సూర్య' పత్రికా కొన్న సరార్ యస్. సి. అండ్ డి అలాచే (ఇయిరి కె అన్నాని శ్రీ రాజ్ నారాయణ్ శ్రీ హెచ్. యస్. బహుగుణ వంటి ప్రతిపక్ష నాయకులు శ్రీ సంజయ్‌గాంధీ పద్ధతి దాడులుగా ఎన్నడు మాట్లాడలేదు. శ్రీ సంజయ్ గాంధీ జతి. పున్న రోజుల్లో అయినను ఆయన పెయిరాకి ప్రయత్నించిన శక్తులే శ్రీమతి మేనకకు ఇప్పుడు మారదర్శకం కావలసిందిగా కార్యవర్గ సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

త్వరలో హర్యానా మంత్రివర్గం విస్తరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:

ఈ వారాంతంలోగా హర్యానాలో శ్రీ బిజన్‌లాల్ మంత్రివర్గం విస్తరించే అవకాశం వుంది. ఈ విషయమై పార్టీ అధ్యక్షవర్గం ఆదేశాలకై ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చారు.

ముఖ్యమంత్రి కొంతమంది మంత్రుల శాఖలను మార్చుతారని, మరో ఇద్దరు మంత్రులను తొలగిస్తారని తెలుస్తున్నది. కొంతమంది మంత్రులు పదవి తీసుకుని ముఖ్యమంత్రికి సంపూర్ణంగా లేదనుకు శాఖలను మార్చాలనుకుంటున్నారని, తమ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో ముఖ్యమంత్రి పదవికోసం కృషిచేస్తున్న ఒక ప్రముఖమంత్రిని తొలగించాలను కొన్నట్లుకూడా తెలిసింది. ఈ మంత్రిపై భజనలాలు ఇంతకుముందే అవిశ్వాస పర్యాదికి ఏర్పాటు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

నవంబరు 27 న బి.జె.పి. ప్రదర్శన

హైదరాబాదు, సెప్టెంబరు 28:

ప్రభుత్వ అసమర్థ, అవినీతి పరిపాలనకు నిరసనగా నవంబరు 27 న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ర్యాలీ జరపనున్నట్లు బి. జె. పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తాత్రేయ తెలియజేశారు.

తులకు కాపాడడంలో ఘోరంగా విఫలమైనందుకు నిరసనగా కూడా జరుపనున్న ఈ నిరసన ప్రదర్శన ఆరోపణ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పిస్తుందని, బి. జె. పి. అఖిల భారత అధ్యక్షుడు వాజ్‌పేయి ప్రధాన ప్రదర్శన మధ్యలోనే ప్రసంగిస్తారని అయన తెలిపారు. (హి. స.)

సజీవ సమాధిని తప్పించుకున్న యువకుడు

పొంటాపెజ్(పెన్సా), సెప్టెంబరు28:

సజీవంగా సమాధిచేయబడిన ఒక యువకుడు నాలుగురోజుల తరవాత మళ్ళీ ప్రాణాలతో ప్రపంచంలో అడుగు పెట్టి సంచలనం సృష్టించాడు.

మైకేలిజాకోం వయసు 20. సత్తిపోయిన మంగళవారంనాడు ఎవరో ఇటివంటి తీతుకుపోయాడు. నన్నెవరో పట్టుకున్నారు. తాళ్ళుదీసిన దిక్కిచ్చి బాస్రాదాలు కాపాడండి అని అతడు చేత తల్లిదండ్రులకు ఒక సందేశం పంపించి దాన్ని రికార్డు చేశాడు. ఆ తరవాత అతన్ని 78 సెంటీమీటర్లు వెడల్పు, 65 సెంటీమీటర్లతూ, రెండు స్థర మీటర్ల లోతుగల ఒక శవపేటికలోపెట్టి సమాధి చేసేశారు. గాలి రావడానికి ఒకగొట్టాన్ని అమర్చారు. కానిస్తి పిల్చుకోవడానికంత రొట్టె వదేశారు అందులో.

ఆ తరవాత పైపేర్ మాట్లాడేవుని అంని తెలియంద్రులకు పంపి, పోయినదేశ 75వేల డాలర్లస్తేగానీ అతన్ని వదిలి పెట్టబోమని చెప్పారు.

ఎత్తుకు పోయిన వారు తీసుకు రమ్మన్న డబ్బుతో పైపేర్ వదిలంత్రులు దిబ్బ తీసుకెళ్ళారు. అయితే కిడ్నాపర్లు పోలీసులను కూడా తీసుకొచ్చి పుంటారనే భయంతో దుండగులు ఆ దరి దాపుల్లోకి రాలేదు.

పిల్లవాడే పైకి పోతున్నాడనే ఆందోళనకొద్దీ తిరిపంత్రులప్పుడు పోలీసులకి పిర్యాదు చేశారు. పోలీసులు ఈ దుండగులెవరో తెలుసుకోడానికి నాలుగురోజులుపట్టింది. పైపేర్ ఈ నాలుగు రోజులూ నిద్రపోకుండా గడిపాడు. నిద్రపట్టేస్తే ప్రాణం పోతోందని అతని భయం. నిద్ర పట్టకుండా ఉండటానికి ఈ నాలుగు రోజులూ ఐ లవ్ యూ, ఐ లవ్ యూ అంటూ కాలక్షేపం చేశాడు.

ఈ లోగా పోలీసులు ముగ్గుర్ని అనుమానం మీద అరెస్టు చేశారు. వారికి తగిన శాస్త్రోపదారాలు చేయగా అ అబ్బాయిని ఎక్కడ పాతిపెట్టనదీ తెలిపారు. పోలీసులు అక్కడికి వెళ్ళి శవపేటికను తవ్వి బయటకి తీశారు.

ఈ నాలుగు రోజుల్లో కొన్ని లక్షల పౌండ్లు ఐ లవ్ యూ అనే పదాన్ని అన్నవనివి తనకు తెలిసిన ప్రతివారి పేరు అనుకోవడం ఆ తరవాత ఐ లవ్ యూ అనడం ఇలా నాలుగు రోజులు గడిపానని అతను చెప్పాడు.

జెరూసలెం విముక్తికి "పవిత్ర పోరాటం"

కైరో, సెప్టెంబరు 28:

పాలస్తీనా విమోచనసంస్థ నాయకుడు శ్రీ అరాఫత్ ఇక్కడ సుమారు 10 లక్షల మంది ముస్లింల సమావేశంలో ప్రసంగిస్తూ ఇస్రాయేల్ ఆక్రమిత అరబ్ జెరూసలెంను విముక్తి పొందించడానికి పవిత్రపోరాటం సాగించవలసిందిగా [illegible] అన్నవనీయ [illegible] విమోచనం సాధించడానికి పోరాటం అవసరమని ఉద్బోధించారు. ఇది ముస్లిం పవిత్ర కర్తవ్యంగా తెలిపారు.

పాలస్తీనా యోధులు ఇస్రాయేల్ వలలను ఎదుర్కొనగలరని సభలో పాలస్తీనా యోధులపై సాగుతున్న దమన కాండను ఖండించారు. అబా యాన్ని శరణార్థులపై సాగిస్తున్న హత్యాకాండను విరోధించగలరని స్పష్టపరిచారు. లెబనాన్‌లో జరిగిన క్షుద్రలో అమెరికాకు భాగం వుందని బహుశా తాని కాదనిపించం ఉపసంహరించబడిన శరణార్థులను పాడలను బిభత్సకాండకు గురిచేసిందని అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ ఇస్తున్న హామీలు పాటించబడలేదని వివరించారు.

జనతా యువమోర్చా సమావేశాలకు రాష్ట్రం నుంచి 200 మంది హాజరు

హైదరాబాదు, సెప్టెంబర్ 28

అక్టోబర్ 2 నుండి 4 వరకు జరిగే భారతీయ జనతా యువమోర్చా జాతీయ స్థాయి సమావేశాలు అలహాబాద్‌లో జరుగుతాయి. దేశం నలుమూలలనుండి ఈ సమావేశాల్లో 15 వేల మంది ప్రతినిధులు పాల్గొనగలరని అంచనా.

భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. చెంగల్‌రాయుడు ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి 200 మంది యువమోర్చా కార్యకర్తలు ఈ సమావేశాలకు హాజరు కాగలరని ఆ ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంనుండి వెళ్తున్న 200 మంది కార్యకర్తలకోసం ఈ నెల 30 న హైదరాబాద్‌లో దక్షిణ ఎక్స్‌ప్రెస్‌కు ఒక ప్రత్యేక బోగీని తగిలిస్తారని అయన తెలిపారు. (హి. వ.)

జనగామ పురపాలక సంఘం సమావేశంలో కౌన్సిలర్ల వాకౌట్

జనగాము, సెప్టెంబరు 28:

జనగాము పురపాలక సంఘం సమావేశం అయినప్పటి తమను మాట్లాడనీకి అనుమతి ఇవ్వనందుకు విరసనగా తాము వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించి ఎనిమిది మంది కౌన్సిలర్లు బయటికి వెళ్ళిపోయారు.

పురపాలక సంఘం 20 మంది కౌన్సిలర్లలో నిన్నటి సమావేశానికి 16 మంది హాజరైనారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ వి. భాస్కరరెడ్డి తమను ప్రాంతాలు పర్యటించ, రైతుల సమస్యలు తెలుసుకొని, వారికి పెంటకోత అదుకునేందుకు రు. 1,34 కోట్ల కేటాయింపులతో కార్యాలయంవద్ద ధర్నా జరిపారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘం పిలుపు ఇచ్చింది.

కర్నూలులో హిందూ-ముస్లిం సహజీవనం: కలెక్టర్ హర్షం

కర్నూలు, సెప్టెంబరు 28:

ముస్లిం పోడియలకు జిల్లా కలెక్టరు శ్రీ ముదిరత్నం ఈదీ శుభాకాంక్షలు తెలిపారు.

కర్నూలు జిల్లాలో ముస్లిం హిందువులు బాయి, బాయిగా ఎంతో సఖ్యతతోనే కలిసి జీవించడం సంతోషకరమైన అయిన తెలిపారు.

రాయలసీమలోని కరువు పరిస్థితిని రూపుమాపి ప్రజలను సుఖ సంతోషాలతో చూడవలసి [illegible] ప్రార్థించి వలసిందిగా ముస్లిం పోడియలను అయన కోరారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షులు శ్రీ టి. జి. వెంకటరావు, ఐ. జి. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. ఇ. త్రినేత్రమూర్తి ముస్లిం పోడియలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి కరువు ప్రాంతాలు పర్యటించ, రైతుల సమస్యలు తెలుసుకొని, వారికి పెంటకోత అదుకునేందుకు రు. 1,34 కోట్ల కేటాయింపులతో కార్యాలయంవద్ద ధర్నా జరిపారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘం పిలుపు ఇచ్చింది.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

మేఘసందేశం — దేవి 70, మీరా
థియేటర్ అలంకార్, కోరస్, ప్రేమకు పాదాభిషేకం — సత్యం 70
[illegible] — పారిజాత
ఇంట్లో రామయ్య
వీధిలో కృష్ణయ్య — ప్రభాత్
వేటగాడు — దీపక్
దెబ్బకు దెబ్బ రాముడు — బాలాజీ
ప్రేమసమాధి — శాంత
గోపాలకృష్ణుడు — స్వామి టాకీస్
జస్టిస్ చౌదరి — నోబుల్
కృష్ణావతారం — సుదర్శన్ 70, తిరుమల, విమల్, రాధిక, మీరా, శ్రీదేవి, కోణార్క్
జగు — కార్తికరామా చిత్రాలి,
దేవత — జనతా, అంజలి,
పగిలిపోయిన సింహం — సంధ్య 70,
జగన్నాథ రథచక్రాలు — వెంకటేశ్వర 70,
తోడుకొండి అబ్బాయి — సంగం,
వ్యయసంవరం — శాంతి,
కొత్తపిలుపు — సుదర్శన్ 35,
కలిసిన — సంధ్య—35
బంగారు రామి — శ్రీ లక్ష్మీటాకీస్
ప్రతీకారం — సత్య
అల్లూరి సీతారామరాజు — సాగర్
పరిణామం — రాజేశ్వర్

హిందీ:

బస్ కే షెహరాదాద్ — విక్రాంతి, ప్రభాత్ 35, సామ్, ప్రకాశ్, సుధాదీక్స్, కోహినూర్, రాజాదీక్స్
నికా — కంగోష్ 70, మారుత్, అంబ 70, మంజు
లుక్కా — సుధా 35
దిల్... ఆఖిర్ దిల్ హై — జమ్మూ, ఆనంద్ ఆశ
జంజీర్ — సుభాష్
కాలియా — తిల్లన
దీవార్ — పాలా
[illegible] — పైలట్

ఏక్ దజే దిలేయే — ఫ్రీ థియేటర్
సదుయార్ — క్రాస్
లావారిస్ — జయ
ఉమ్రాజాన్ — కామ
అమర్ అక్బర్ అంతోనీ-కిరణ్ 70
నసీమ్ తేరే కసమ్ — మనోహర్, కృష్ణ, శేషమహల్
ఫ్రీ ఫ్రేట్ గాంబ్లర్ — సరోజిగ్
దేశ్ ప్రేమీ — అలంకార్ వెంకటరమణ-70
మెహర్బాన్ — విద్యాపతి, సాయి,
అవరాధీ కౌన్ — రామకృష్ణ-35
భగవతి — పరమేశ్వరి,
నమక్ హలాల్ — రాయలి,
గిజబ్ — రామకృష్ణ 70,
ప్రేమరోగ్ — దిలీప్,
ఖుద్-దార్ - పర్హీన్ 70, సత్యరాజ్,
నమక్ హలాల్ — మహేశ్వరి, పరశి.
దారస్ — అశోక్
బుల్బుల్ — యశోధరా
యాదాన్ — గగన్
అక్షయ్ — లత
ప్రేమ రహస్య — మిని పాలెస్

ఇంగ్లీషు:

స్నేక్ ఐస్ ది మంకీస్ షాడోస్ — సైరింగ్
రోలర్ కోస్టర్ — అమరావతి 70
మెటి హిమ్మాలయన్ మాన్ — లిబర్టీ
ది లాంగ్ రిడర్స్ — టోటి
సైడర్ మేన్ ది డ్రాగన్స్ థ్రాలెంజ్ — పద్మ
ఐ 36 క్ థా ఎంబర్ ఆఫ్ పారాడిస్ — సంగీత-70
తర్ యువర్ బన్‌వోస్లీ - ప్రభాత్ 70
[illegible] — శ్రీనివాస 35
"టంటోరేరా" — కిషోర్

మలయాళం

కామరవ. — లిబర్టీహౌస్

64 రాత్రులు - ప్రింటాడ్

ఉదయం సినిమాలు

తెలుగు:

దేవదాసు — చిత్రాలి
రాగి హృదయాలు — కల్పన
రామ్ రహీమ్ రహీం — సత్యం
చిత్ర కుటుంబం — సంగీత
ఐ లవ్ యు — విద్యావతి
ఇంద్ర ధనుస్సు — వెంకటరమణ
దిబ్బకు లోకం దాసోహం - కిషోర్
సతి సక్కుబాయి — అంజలి
వయసు పిలిచింది — నిర్మాణ
బంధాలు-గుండెమ్మ — మీరా
కియ్యాల అమ్మాయి
కిలారి అబ్బాయి — పరమేశ్వరి శ్రీదేవి
జాంబేరి — కోణార్క్
దెబ్బకు దొంగలు తుర్రా—దేవి 70,
కొట్టాలి పుట — అలంకార్
మాస్టర్ ఎలాడి — శాంతి
రాజనందిని — శ్రీ లక్ష్మీటాకీస్
ప్రేమకు పాదాభిషేకం — దివాకి, అమరావతి 70
పరదేశీ బాబు — మనోహర్
కృష్ణావతారం — సుదర్శన్, తిరుమల, విమల్, రాధిక, మీరా, శ్రీదేవి, కోణార్క్
చెలాకి చెలెమ్మ — సుధ 35
మగాడు — జనంత్
పిరికివాడు — శ్రీనివాస 35
పరకీయం — సంధ్య-35, లత,
మల్లెపూవు — సుదర్శన్-35.
వెంకటేశ్ మాత — విమల్,
పరమానందయ్య శిష్యులకథ— మహేష్
పరందిరదాను — వెంకటేశ్ 70
లాయర్ విశ్వనాథ్ — అంజలి,
ఈ పరిత్ర ఏ సిరాలో - ప్యారడైజ్ సుదర్శన—70,
సిద్ధికా సాయిబాబా — సంధ్య 70, రాజేశ్వర్

హిందీ:

లూట్నా — మహేశ్వరి
జెసే కే తెన — అశోక్
బుమారతి — జమ్మద్
షాబాష్ — మిని పాలెస్
ఝుక్కా ఝుక్కే — మీరా థీటర్స్
అవరాధి కౌన్ — మంజు
హమ్ పాంచ్ — మహేశ్వరి,
అజనబి — ఆనంద్
దలారీ — ప్రభా—35
వన్ గ్రామ్ — సత్యరంగ
మస్తమజన — సంగీత్
నదియా కెపాలి — ప్రభాత్ 70
షాఖ్యా — ఎం హెచ్
ఇన్దిరాజీ ధామ్ — దిలీప్
నవతర్ కిలాడి — రాయల్,
ఏక్ బార్ ఏక్ — జహీన్,
బరార్ — సంతోష్
ఉన్నీస కిస్ — సన్ 35

ఇంగ్లీషు:

ప్రిన్సెస్ అండ్ వెర్బ్ బర్డ్ — అశోక్
ఏ పెర్ ఫెక్ట్ ఫిక్షన్ — సంగీత్
అక్షట్ "లాస్ బూస్" - శిల్ప(1.45)

గొడ్డలితో భార్య హత్య

నల్గొండ సెప్టెంబర్ 28

పానుగుళ్లు గ్రామం లో కోయల కొండ కోటయ్య అనే వ్యక్తి తన భార్య రంగమ్మను గొడ్డలితో నరికి అతి దారుణంగా హత్యచేశాడు. అతని వయసు 50 సంవత్సరాలు. కుటుంబ కలహాలే ఈ హత్యకు కారణమని గ్రామస్థులు తెలుపుకున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (హిం స)

సభలు - సమావేశాలు

సాయంత్రం 5.30 గంటలకు దోమలగూడ శ్రీ రామకృష్ణ వర్మలోని విద్యాసౌధం హాలులో మతానికి ధర్మవిధి సమర్పణ మహోత్సవం జరుగుతుంది. సీనియర్ బ్యాంకర్ భారీ వ్రసంగం మంత్రి శ్రీ సి. జగన్నాథరావు అధ్యక్షత వహిస్తారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అంధ్రాబ్యాంకు తెలుగు సంఘ అధ్యక్షుడు శ్రీ ఎండీ తారం రామచంద్రరావు పథకం వివరాలను ఆవిష్కరిస్తారు. మతాధిపతి శ్రీరంగనాథ పంథ సమిధి ఉపన్యసిస్తారు.

మహిళా మండలికి ఆ

పల్లెసీమ

'పల్లెసీమ' శీర్షికలో పద్య లేఖలు వ్రాసిన వారికి ఒక్కొక్కరికి రూ. 15 ల వంతున బహుమతి పంపిస్తాము. [సం.]

నాయకులారా నడుం కట్టండి

శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం తాలూకాలో రణస్థలానికి 6 కి. మీ దూరంలో ఉన్నగ్రామం బొడ్డపాడు. ఈ గ్రామానికిఉండే నదు పాయాలకన్నా సమస్యలెక్కువ ఈ గ్రామజనాభా సుమారు 2 000 వరకు ఉంటుంది.

ఈ గ్రామంలో వర్షాలు చుట్టుప్రక్కలగ్రామాలతో పోల్చిచూస్తే తక్కువేఅని చెప్పాలి. అది దైవకోపమో, ఈగ్రామ పాపమో తెలీదు. ఈగ్రామం చుట్టుప్రక్కల 6 కి. మీ దూరంలో ఒక్క కాలువైనా లేదు. ఒక్క వాగైనాలేదు ఇక్కడి వ్యవసాయమంతా వర్షంపైనే ఆధారపడి ఉంది. ఈ ఊరికిఉన్న వ్యవసాయిబావులు తక్కువే దావులు త్రవ్వ డానికి, మోటారులు కొనుక్కోడానికి ప్రభుత్వం సర్వరాయితీలు మంజూరుచేయాలి. చిత్తనాలు రణస్థలంలోగాని, దగ్గరలోనేఉన్న చీపురు పల్లిలోగాని దొరకనిపక్షంలో అటు విజయనగరమో ఇటు శ్రీకాకుళమో పోవాలి. కినుక చిత్తనాలు రణస్థలంలోనే దొరికేఏర్పాటు చేయాలి.

వైద్యసదుపాయానికి ఈగ్రామం నోచుకోలేదు. 6 కి. మీ దూరంలో ఒక్క వైద్యశాలగాని, ఒక్క వైద్యుడుగాని లేరు. ఏదైనా రోగం వస్తే రోగిపరిస్థితి ఇక అంతే. వైద్యసదుపాయం కల్పించాల్సిన అవ సరం ఎంతైనాఉంది. పశువైద్యం మాటకొస్తే 8 కి. మీ దూరంలో పశువైద్యశాలఉంది. ఆ విషయంలో పెద్దసమస్య లేదు.

నిత్యావసరవస్తువుల సంపదే కేవలం చక్కెర పామోలిన్ మాత్రమే) సక్రమంగా జరగటంలేదు సరిసరా ఉన్న కొంచెమూ అక్ర మంగా జమకుపోంది. ఈ ఊరిప్రజలకు అడిగే ధైర్యం లేదు అక్రమాలను అరికట్టాల్సినబాధ్యత ప్రభుత్వానిదే.

విద్యాసదుపాయం విషయానికొస్తే 8 నెలల క్రితం స్కూలు భవన మేలేదు. ఉపాధ్యాయుడు ఉన్నాడో లేడో తెలియనిపరిస్థితి. ఇక్కడ అందరసమస్య విద్యారుణకొఱత. గ్రామస్థులు తమపిల్లల్ని ఏ కూలి పనికో పంపించేస్తారు. ఈసమస్య ఏదో ఒక పూరిపాకయినా వేసారు పనోజనవిద్య అసలులేదు ఏదో సామెతలా (మొదటిదానికి మొగుడే లేకు కిడదానికి కళ్యాణమట) ప్రభుత్వం ఈ సంగతుల్లో ప్రవేశ పెట్ట నున్న "నవకారవేతన"పథకం ఈఊరికి ప్రస్తుతపరిస్థితుల్లో అనవసరం అది దుర్వినియోగమవకుండా ప్రభుత్వం ముందే జాగ్రత్తపడడం మంచిది.

పారిశుద్ధ్యంమాట ఈ ఊరిసమస్యల ప్రస్తావనలో ముఖ్యమైనది. ప్రభుత్వం త్రివ్వించినబావి మురికినీరుతో నిండిపోయింది. ఆ బావి ప్రక్కకే ఎవరూపోరు. దానిని బాగుచేయించాలి. మరొకటి త్రవ్విం చాలి. వీధిస్థంభాలైతే వేశారుగాని కిరెంటువదలేదు. వీధిదీపాలులేవు. రోడ్డుసదుపాయానికి నోచుకోనిగ్రామం ఈ బొడ్డపాడు. గ్రంథాలయం మరుగుదొడ్డి మొదలైనవాటిప్రస్తావన ఎందుకులెండి. ముందు పై ప్రాథ మికసమస్యం పరిష్కారంజరిగితే ఈ ఊరు భూతలస్వర్గమైనట్లే.

ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి గ్రామాలింకెన్నో. గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రజాశాకలు ఏమవుతున్నాయో అ పైనున్నవాళ్ళకే (!)ఎరుక. గ్రామీణాభివృద్ధికోసం "నాయకులారా నడుంకట్టండి."

ఎమ్. రవీంద్రనాథ్, కేర్ ఎ. కామేశ్వరరావు, బొడ్డపాడు గ్రామం మరియు పైడి భీమవరం రణస్థలం తాలూకా, (శ్రీకాకుళం)

ఉన్న ఊరు కన్నతల్లి

"ఉన్న ఊరు కన్నతల్లి" అనే సామెతగా ఒకప్పటి పల్లె ప్రజలు పరస్పర ప్రేమానురాగాలతో సమిష్టిధ్యేయంతో "ఈ పని నాది, ఆ పని నాది" అని సగర్వంగా చెప్పుకునేవారు. పల్లెమీద తల్లి కున్నంత ప్రేమ పొంగిపోయేది. యిప్పుడు పల్లె ప్రజల్లో ప్రొద్దున లేచి మొదలు తిగాదాలు. స్వార్థపరత్వము, వ్యక్తి దురహంకారము పెరుగుతున్నాయి. కలిసికట్టుతనము పోయి విచ్ఛన్నకర ధోరణులు పెరుగుతున్నాయి. కలిసికట్టు పనులవలన ఎన్ని ప్రయోజనాలున్నాయో తెలిసికూడా సహకార ఉద్యమాన్ని గూర్చి ఆలోచించటములేదు.

ఇప్పటి పల్లెలను గమనిస్తే బతుకులు పోరుగా తయారగు చున్నవి. దానికి కారణము మనమే. ఈ పరిస్థితులను తప్పించు కోవటానికి పట్టణాలకు కొందంత ఆశలతో, పిచ్చి మోజులతో ఎగబడు చున్నారు. పట్టణాల్లోని గుడిసెవాసుల, మురికి పేటల్లో నివసించే వారి దుర్గతి పరిస్థితులను చూస్తేగాని వీరికి కనువిప్పు కలకదు. పట్టణ నాగరికత పల్లెలను కలుషితము చేస్తుందనుటలో ఎట్టి సందేహములేదు. కాబట్టి "ఉన్న ఊళ్ళో లేనిదేదో ఎక్కడో వుంటుందనే. భ్రమలు వారిలో తొలగించాలి". "ఒక్కడికోసము అందరూ; అందరికోసము ఒకడూ" అనే నినాదము ప్రతి పల్లెలోను మారుమ్రోగాలి.

జలగం శ్రీనివాసులు నాయుడు, ముచ్చివోలు, శ్రీకాళహస్తి తా॥, (చిత్తూరు).

వెలుగు చూడలేదు

పల్లెసీమలు పట్టణాలకు ఆయువుపట్టు అని చరిత్ర గ్రంథాలలో రాజకీయ నాయకుల ఉపన్యాసాలలో మనం గమనిస్తుంటాం. నేడు పల్లెల్లో ఏమున్నదీ? రైతుల శ్రమ తప్ప. దేశానికి జీవనాడివంటి రైతు శక్తిని చమటగా మార్చి పండించిన పంటకు తగిన గిట్టుబడిలేక సంక్షోభములోపడి యుండిగా మధ్య దళారులు చేతులలోపడి అవ స్థ పడుతుండగా ఎరువుల ధరలు రాకెట్‌లా దూసుకుపోతున్న ఏం చేస్తున్నాడు మన ప్రజానాయకులు 8000 జనాభా గల మా గుర్రంపేట గ్రామములో ఇలాంటి సమస్యలు ఎన్నో. అక్కడే కాదు రైతులు ఉన్న ప్రతిచోట ప్రయాణానికి బస్సు సౌకర్యములేదు. కనీసం కచ్చారోడ్డు కూడాలేదు. ఆరోగ్యవిషయం అనారోగ్యమే. అడపాతడపా ఉద్యోగాలకు కాల్పు వస్తే తపాలా సౌకర్యము లేదు. మినుకుమినుకు దీపాలే తప్ప కిరెంటు సౌకర్యము లేదు 34 ఎండ్ల ప్రజాపాలనలో మా గ్రామము చీకటిని తప్ప వెలుగు చూడలేదు.

యం. రాఘవులు, గుర్రంపేట పోస్టు ములుగు తా॥ (వరంగల్)

యోగ సెంటర్ వార్షికోత్సవం

అనకాపల్లి, సెప్టెంబరు 28 : అనకాపల్లి యోగా సెంటరు ద్వితీయ వార్షికోత్సవం యీ నెల 11న జరిగింది. యోగా సెంటరు అధ్యక్షులు డా.జి.సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రారంభ మైనది. ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు కె. ఎన్. స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగా సెంటర్ వెయిల్మెర్ డా.బి. సీతారామారావు తన ఉప న్యాసంలో యోగ విద్య ప్రాముఖ్యత గురించి యోగ విద్యా అవసరాన్ని గూర్చి ఉపన్య సించారు. తరువాత యోగ సెంటర్ విద్యా ర్థులు యోగాసనములు ప్రదర్శించారు. ఇమ్మడి సెట్టి పార్థసారథి వందన సమర్పణలో సమావేశం ముగిసింది. (కం)

తష్కెన్ బుర్తికనే జార్జియా రిపబ్లిక్ అట. దీన్ని మంచి ఆశ్వికుల మాత్రం అడగలరు.

మరిచిపోలేని 2 వారాలు
రష్యాయాత్రానందం
వీరాజీ

(గతసంచిక తరువాయి)

28

కొంత కాలం క్రితం సంపన్నురాలు ఒకామె వివరీతంగా పిల్లుల్ని పెంపేదిట-పిల్లలులేని ఆమె యింటి నిండా రకరకాల జాతుల పిల్లులు .... ఆస్తిపాస్తులలో అధికాంశం మార్జాల సంతతి పోషణకే వినియోగించిందంట- ఆమె యింటిమీది నల్ల పిల్లి బొమ్మని ఏర్పాటు చేసుకుంది... అదో విచిత్రంగా టూరిస్టులు చూస్తూంటారు — మరో మూడు వరస యిల్లున్నాయి. వాటిని యివ్వడు రిపేరు చేస్తున్నారు.... ముగ్గు రన్నదమ్ముల యిండ్లు అంటాడట. 1818 లో నిర్మించిన యీ గృహాలు యివ్వడు గవర్నమెంట్ స్వాధీనంలో ఉన్నాయి. వీటి వి పడగొట్టడానికి మారుగా పూర్వపు స్థితికి పునరుద్ధరిస్తు న్నారు.... 800 సంవత్సరాల చరిత్ర వున్న 'రీగా' నగరంలో 24 పాత కాలపు పెద్దఇళ్ళు యివాళ సామాన్యుల గోదాములుగాను, యితర ప్రజోప యోగ సౌకర్యాలకి వాడుతున్నారు.

కొత్త రీగాలో 200 లైబ్రరీలు వున్నాయి. 200 మంది సభ్యులున్న రచయితల సంఘం ఉంది. 20 మంది పేరెన్నికగన్న శిల్పులున్నారు.

"వూరినిండా కచేరి థియేటర్ లున్నాయి. సంగీతానికి ప్రాణం యిస్తారు రీగావాసులు .... (లాత్వియ నులు) అని శ్రీ అలెగ్జాండర్ యెమి ల్యేవ్ గారన్నాడు. తన పట్నం గురించి చూపించి చెబుతున్నప్పుడు ఆయన ఆనందోద్రేకంతో ఆనంద ఆవేశం తోను ఎగురుతూ మాట్లాడుతూ వుంటే "ఎంత ప్రేమ తన దేశం మీద. తన పట్నం మీద యీయనకి అనిపిస్తుంది. పట్నంలో మధ్యగా ప్రపంచయుద్ధంలో రాతిపీఠిపోయితంగా పోరాడిన "రైఫిల్ యోధులస్మారకచిహ్నం"గా నిర్మించిన ముగ్గురు యోధుల విగ్రహం దాని చుట్టూరా తీర్చిదిద్దిన పూల చదరాలు, గరిక మెత్తలు మన దృష్టిని ఆకర్షి స్తాయి. లెనిన్‌గారి విగ్రహం చాలా గంభీరంగా ఉంటుంది. శనిఆదివారాల్లో లాత్వియన్‌లు యీ విగ్రహం ముందు 'పూలు' తెచ్చిపెట్టి శ్రద్ధాంజలి ఘటిస్తారు.

పట్నంలో కళ సైన్సు. చెట్టవట్టా లేనుకుని పెరుగుతున్నాయి పార్కుల శోభ చూడాలి .... కాని యిది లాత్వి యనాలు దిసిరీ రైలు యింజనులు రిపబ్లికేటరీలు, అతి సున్నితమైన ట్రాన్సిస్టర్ రేడియోలు రకరకాల గాజు సామాన్లు చేస్తారు. చేపలు పట్ట డంలో అదునిక పద్ధతులు వాడుతారు.

రీగాలో ట్రాము (ఎంత దూరమైనా 8 కోపెక్కులు) ట్రాలీ బస్ (4 కోపె క్కులు) సిటీ బస్ (5 కోపెక్కులు) కాని ఒక రోజు "మనం ట్రాము యెక్కుదాం అన్నాను" — ఎలాగా? మన దగ్గర టిక్కెట్టులు లేవుగా .... అన్నాడు మన మిత్రుడు.

ట్రామ్, ట్రాలీ బస్, సిటీ బస్సు లలో దేనికైనా, మనం హోటలులో గాని, ఏదైనా లోకల్ పేపింగ్సు బ్యాంకులో గాని, లేదా యీ సావనీర్లు అమ్మే కొన్ని షాపులలో గాని కొను క్కోవాలి — మునిసిపాలిటీ వీటిని నడుపుతుంది — అయితే మాస్కోలో లాగ యిక్కడ బస్సెక్కి అందులోని స్లాట్ మెషీన్‌లో 'మూడు కోపెక్కులు' పడేస్తే టిక్కెట్ వచ్చే సౌకర్యం లేదు....కండక్టర్ వుండే బ్రశ్నే లేదు! అందుచేత మన పేరూ పూరూ నమోదు చేసి ముందుగా టిక్కెట్‌ల పుస్తకం ఒకటి కొనుక్కొని వీటిమీద ప్రయాణం చెయ్యాలి : అంటే టిక్కెట్ ఎవరికి యివ్వాలి బస్‌లలో ఒక పంచింగ్ మెషిన్ గోడకి వుంటుంది— దానిలో మన టిక్కెట్‌ను గ్రుచ్చి 'పంచ్'చేసి తీసుకుంటాం .... అది నిరుపయోగం అయిపోతుంది — ఆశ్చర్యంగా వుంటుంది మనకి. కలకత్తా నుంచి విశాఖపట్నం దాకా టిక్కెట్‌లు కొన కుండా టి ట్రాన్స్‌పోర్టుని వాడుకునే అలవాటున్న మన దేశవాసులకి ఏస్టే అనుభూతం లాంటిదే నాకు వచ్చింది- కాని సోవియట్ యూనియన్ పౌరులు క్రమబద్ధమైన జీవితానికి అలవాటు పడ్డారు అయినా అప్పుడప్పుడు "చెకింగ్"లు జరుగుతాయట టికెట్ లేకుండా పట్టుబడితే ఒక రూబులు ఫైను-మాట్లాడకండా కట్టేస్తారు. కాని సాధారణంగా యిట్లాంటి కేసులు తక్కువ .... శ్రీ అలెగ్జాండర్ యామి ల్యేవ్ ఏ. పి. యన్. సంస్థ స్థానిక అధిపతిగా, 66 సంవత్సరాల వయస్సున్న పెద్దవారిలాగ గాక, నా స్వంత క్లాసు మేటులాగా కలుపుగోలుగా, ఆత్మీ యంగా మాట్లాడుతూంటే నాకు కొత్త బలం ఏదో వచ్చినట్లయింది-ఈయనకి మన దేశం మీద ఏదో గొప్ప అభి ప్రాయం-అదే నా మీద వాత్సల్యంగా మారింది—

స్వయంగా పాలడబ్బా ఒకటి తీసి టీలో పాలు కలిపి. పంచదార వేసి తేనీరు అందిస్తూ "నాకు తెల్సు మీ యిండియన్స్ యిలాగే త్రాగుతారు టీ" అన్నాడాయన, ఆయన దగ్గర లెమన్ ఎస్సెన్సు, ట్యూబులున్నాయి. మంచి నీళ్ల ముందు యిచ్చి బిస్కెట్‌లు పెట్టిన మహామిత్రుడు అలెగ్జాండరుగారు నేను యిచ్చిన "నెమలిపిట్ట" బొమ్మని రీగా ఏ. పి. యన్. కార్యాలయం లైబ్రరీలో అద్దాల బీరువాలో పెట్టి "అది దాని ఖరీగా యిండియన్ సోవనీర్"కి "పై అరా" సరియైనచోటు అన్నాడు- ఎంత మంచి మనసున్నవాడో అతను! అంత క్రమశిక్షణ గల అధికారి ఇంత సందడి హడావుడిలోను గిడియారం వేపు చూసి "నాలుగున్నర అయింది. మన పూంపా యివ్వరు టెలివిషన్ స్టూడియోలో ప్రెస్ కాన్ఫరెన్సుకు హాజరవ్వాలి — అతన్ని వదిలేద్దాం" అన్నాడు "పూంపా" టక్కున నాలి క్కర్చుకుని "యస్ మిస్టర్ వీరాజీ గుడ్ బై" అంటూ పేక్ హాండ్ యిచ్చి క్షణం వృధాచెయ్యకుండా వెళ్ళి పోయాడు. అతని దగ్గర నేనిచ్చిన మన "విధ్వరూపాయి" సోవనీర్ గా ఉన్నది. "మాదు నింపాలేమిటని ?" అతను అడిగిన ప్రశ్నకి నేను హడావుడిలో యివ్వలేకపోయాను సమాధానం ఇంకా నాదగ్గరే వుండిపోయింది అవును— రూపాయి కాసుమీద భారతదేశం మ్యాపు ఉందొచ్చుగా? యీ మూడు (పారీసులుగా !) నింపాలేమిటి ?

+ + + +

"షాపింగు" చాలా కష్టం. గ్రామ ఫోను రికార్డు షాపులురద్దీగాఉంటాయి. లేపెస్టు హిట్‌లన్నీ వాటి అమ్మకాల క్రమంలోను, తాజాగా విడుదల అయిన పదునలోను షాపులోపల బోరుమీద పెట్టివుంటాయి.... మనం సెలక్టుచేసు కుని రికార్డు అడిగితే (క్యూలో నిలబడి) అది తీసి అందులోని "మకుటాలు" మాత్రం 'మెకానికల్‌గా' వినిపించి, ప్యాక్‌చేస్తుందిపెల్పుఅమ్మడు. "కబుర్లు" చెప్పడం కనబడరీ లేచేత సరుకులు కొని పించడం కొనం, చిరునవ్వడం లాంటి అవసరాలులేవుకదా....."షోరూమ్స్"లో టెలివిషన్‌లు చూశాను.... పాకెట్‌లోని సైజునుంచి పెద్ద కిటికి అంత సైజుల దాకా వున్నాయి.

(ఇంకా వుంది)

ఆంధ్రులమహారాష్ట్రులసంబంధబాంధవ్యాలు

2

(నిన్నటి సంచిక తరువాయి)

ఆంధ్రదేశంలో ప్రవహించే రెండు జీవ నదులు మహారాష్ట్రలో పుట్టుతాయి. కృష్ణానది మహాబలేశ్వరంలోనూ. గోదావరి నాసిక్ త్ర్యంబకంలో పుట్టు తాయి. వర్షాభావ భూముల్లో కష్టించి జొన్నలు సజ్జలు ప్రధాన ఆహారంగా బ్రతికి రాటుదేలిన మహారాష్ట్రులు, రాయలసీమ తెలంగాణాలవారిని తోలు తారు. అట్లనికళల్లో వీరు వెనుకంజ వేయలేదు. అజంతా కుడ్య చిత్రములు వీరివి. అమరావతి శిల్పాలు మనవి. అ చిత్రములు బల్లవరపు అయితే. ఈ శిల్పాలు మనవరిమాణాలు అంతే తేడా. విషయం, ఆకృతి సౌందర్య ములో అవి సమానాలు.

మహారాష్ట్రుల నాట్య సంగీతం విశిష్టమైంది. ఆ పాటలు వింటుంటే మన తెలుగు నాటకపు పాటలు వింటు న్నట్లే వుంటుంది నేటి మన దేశంలో అన్ని ప్రాంతాల నాటకాలలో కెల్లా మరాటీ నాటకాలలోనూ, తెలుగు నాటకాలలోనూ పాటలూ, పద్యాల వుధృతం ఎక్కువగా వుండటం గమ నింప దగిన విషయం. వారి పాటల్లో "తిలంగ్" రాగం ఎక్కువగా ఉంటుంది. "తిలంగ్" రాగం, తెలుగుదేశపు రాగం మరాటీ నాట్యగాయకులైన బాల గంధర్వ గోవిందరావు తంబెలవలె మన జొన్నవిత్తుల శేషగిరిరావు రఘు రామయ్య పాడేవారు. వారి గ్రామఫోను రికార్డులు వినవచ్చు. మహారాష్ట్రులకు ఆంధ్రుడైన పండితరాయల జగన్నాథ రాయల ఇతివృత్తమంటే మహాప్రీతి. మనకు సక్కుబాయి కథ ఇష్టం.

మహారాష్ట్రులకూ మనకూ ఒకే ఉగాది. అది వారి "గుడిపడువా" ఇది మన "గుడి పండుగ" బాల క్రీడా విశేషమైన చిల్లా-కిట్టే (గిల్లీ-దండా) వారి పిల్లలు ఆడే విధంలోనూ. మన పిల్లలు ఆడే విధంలోనూ సామ్యా లున్నాయంటారు.

మహారాష్ట్రలోవుంది స్థానికాత్మద యానికిపాలుపడి అచటిపౌరుకృతజ్ఞతకు పాత్రులైన ఆంధ్రప్రముఖులున్నారు. ఆంధ్రసంస్కృతి వైశాలికులైన కామ రాజు లక్ష్మణరావుపంతులు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు అట్టివారిలో అగ్రేసరులు. ఇప్పటికీ మహారాష్ట్ర లోనూ బొంబాయిలోనూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే ఆంధ్రప్రము ఖులు ఎందరోవున్నారు. బొంబాయి కాల్పొరేషనుఅసిస్టెంటు కమీషనరుగా ఉంటూఉండిన తెలుగు హృదయరహస్యజ్ఞుడు సోమంచి యజ్ఞన్నశాస్త్రిని ఎవరు మరచిపోగలరు? దాదాపు శతేంద్ర క్రింద మహారాష్ట్రలోని శివసేనవర్గం వారు బొంబాయిలోవుండే దాక్షిణాత్యు లపై ధ్వజమెత్తియుండిరి. దాక్షి ణాత్యులు వలసవచ్చి బొంబాయిని దోచేస్తున్నారని వారిని శివసేనాయ కుడు బాలథాక్రే చడామడా తిట్టేవారు. ఒక్క ఆంధ్రులుమాత్రమే మహారాష్ట్ర అభ్యుదయానికి దోహదంచేసినవారని ఆయన అంతలేసిమాటల్లోనే అన్నారు. తిట్టేవానినుంచి వచ్చిన ప్రశంసకంటే వేరే యోగ్యతాపత్రమెందుకు? ఆంధ్రు లకూ, మహారాష్ట్రులకుగల సన్నిహిత సంబంధ బాంధవ్యాలను స్థాతివులాక న్యాయంగా, విహంగావీక్షణ దృశ్య ప్రాయంగా వ్రాసినాను. విశదపరిశోధన చాలా ఆసక్తికర విషయాలావిష్కరించ గలదు.

అయిపోయింది

—సర్దేశాయి తిరుమలరావు

విద్యార్థులకు సాంస్కృతిక కార్యకలాపాల ప్రాముఖ్యం

మంటాడ, సెప్టెంబరు 28 : కృష్ణాజిల్లా ఉయ్యూరు రోటరీ క్లబ్‌వారు స్థానిక రామ కృష్ణా రిక్రియేషన్ ఆడిటోరియంలో, అంతర్జాతీయ రోటరీ సంస్థచే నిర్వహించ బడుతున్న రోటరీ వారోత్సవాల సంద ర్భంగా పురస్కరించుకుని రోటరీ యువజన వారోత్సవాల ఉత్సవమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయవాడ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డైరెక్టరు శ్రీ పి. శ్రీని వాసన్, రోటరీవారు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీలు ఆటల పోటీలలో విజేతలుగా వచ్చిన యువకులకు బహుమతి ప్రదానం గావించిన పిమ్మట మాట్లాడుతూ బాలబాలికలు ప్రతివారు తప్పనిసరిగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో సంఘ సేవా కార్యక్రమములలో పాల్గొనాలని, అందు వల్ల వారిలో మేధాశక్తి పెరిగి భావిభారత దేశమునకు భావి నాయకులుగా మేధా వంతులుగా తయారగుదురని, సభా పరికిక్షణం పోయి, ధైర్యంగా ప్రతి సభలోనూ మాట్లాడు శక్తి అలవడును. కాన ఉపాధ్యాయులుకూడా విద్యార్థులను అటువంటి కార్యక్రమా లలో పాల్గొనుటకు అవకాశం కల్పించి వారిలో ప్రేరణా శక్తిని కలిగించాలని హితవు చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రోటరీ క్లబ్ ఇన్‌చార్జి అధ్యక్షులు శ్రీ బోడెంపూడి ఆంజనేయులుగారు అధ్యక్షత వహించారు. రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీ ఇండేటి జగన్నాథరావుగారు వేదికపై ఆసీనులైరి. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మా నించు ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీ కె. ఆర్. జి. కృష్ణమూర్తిగారు వేదికపై ఆసీను లయ్యారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పి. శ్రీని వాసన్‌గారిని, రోటరీ మాజీ అధ్యక్షులు శ్రీ యు.ఎన్. వి. ప్రసాదరావుగారు సభకు పరిచయం గావించారు. రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ పి. వి. కృష్ణయ్యగారు నివే దిక సమర్పించి క్లబ్ చేసిన సేవా కార్య క్రమములను తెలిపారు.

తాడంకి హైస్కూలులో అసిస్టెంట్ హెడ్‌మాస్టరుగా పనిచేయుచున్న సీనియర్ ఉపాధ్యాయుని ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి, రోటరీ క్లబ్‌వారు ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని ఈ యువ జన వారోత్సవాల ఉత్సవంలో, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు, ది కె. సి. పి. లిమి టెడ్ ప్లాంట్ మేనేజర్‌గారు శ్రీ ఇండేటి జగన్నాథరావుచే దుశ్శాలువతో ఘనంగా సత్కరించినన్మానించారు. సన్మానితుడు, ఉపా ధ్యాయుడు విద్యార్థి అనుఅంశంపై మాట్లా డారు. ముఖ్య అతిథి శ్రీ పి. శ్రీనివాసన్ గారికి శ్రీ ఇ. జగన్నాథరావు ఒక మెమెంటో బహూకరించారు. కార్యక్రమ ములో స్థానిక రామకృష్ణా సేవా మహిళా మండలి శ్రీ దుర్గాంబ మహిళా మండలి సభ్యురాండ్రు, శ్రీ రామకృష్ణా రిక్రియేషన్ సభ్యులు, రోటరాక్టు, ఇంటరాక్టు క్లబ్ సభ్యులు, హైస్కూలు ఉపాధ్యాయులు బాలబాలికలు అనేకమంది పాల్గొని కార్య క్రమమును జయప్రదం చేసి, మద్రాసుకు చెందిన బాలుడు చిరంజీవి ఆర్. శ్రీనివాస్ మ్యూజిక్ కచ్చేరితో సభికులను ముగ్ధులను గావించారు. ది కె. సి. పి. అగ్రికల్చరల్ ఆఫీసరు శ్రీ ఎన్. ఎస్. చంద్రశేఖరరావు వందన సమర్పణ గావించారు. శ్రీ ఎం. ఎం. హక్ రక్తదానం గావించినందుకు సన్మానించబడిరి. (కం)

యువజన కాంగ్రెసు హర్షం

మచిలీపట్నం, సెప్టెంబరు 28 : ముఖ్య మంత్రి శ్రీ కె.విజయభాస్కరరెడ్డి మంత్రి మండలిలో రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీపానుమంతరావునుచేర్చుకున్నం దుకు స్థానిక యువజన కాంగ్రెసు అధ్య క్షులు శ్రీ తోట్ల భాస్కరరావు అధ్యక్ష తను యువజనకాంగ్రెసు సమావేశం జరిపి ముఖ్యమంత్రికి, ప్రధాని ఇందిరాగాంధికి, రాజీవ్‌గాంధీకి కృతజ్ఞతలుతెల్పుతూ తీర్మా నించారు.

యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ ఎం.వి.వి. కుమారబాబు విడిగా తను హర్షం ప్రకటిస్తూ ఒక ప్రకటన చేశారు.

సంచార వైద్యాలయము

నిడదవోలు, సెప్టెంబరు 28: ఇక్కడకు 3 కి. మీ. దూరంలో ఉన్న డి. ముప్పవరం గ్రామంలో ఆంధ్రకేసరిప్రకాశంసంచార వైద్యాలయం అటవీ శాఖా మంత్రి రిబ్బను కత్తిరించడంతో ప్రారంభమైంది.కొవ్వూరు డిప్యూటీ ఆరోగ్య వైద్య శాఖాధికారి శ్రీ గోపాలరావు సంచార వైద్యాలయంలోని విశేషములు వివరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ దానం అధ్యక్షత వహించారు. జిల్లా ఆరోగ్య వైద్యశాఖాధికారి డా. వెంకట సుబ్బయ్య పల్లె ప్రాంతాలకు కేవలంవైద్య సదుపాయం అందుబాటులో లేనివారి కొరకు ఈ సంచార వైద్య శకటం ప్రవేశపెట్ట బడిందని అన్నారు. మంత్రి శ్రీ అజీజ ఉపన్యసిస్తూ, ఈ పథకం బీద ప్రజలకు ఉపయోగపడుతుందని, దాని విజయము వైద్యుల మీద ఆధారపడి ఉందని అన్నారు.

కలెక్టరు దానం ఈ పథకంలో లోగడ గిరిజన ప్రాంతాలలో పనిచేయుచున్నదని, ఇప్పుడిది గ్రామీణ ప్రాంతాలకు విస్త రించిందని, దీనికి ఒక సంఘం ఉందని ఆ సంఘం కార్యక్రమం నిర్ణయిస్తుందని ఆప్రకారం ఈ శకటం సంచారం చేయుచూ వైద్యం చేస్తుందని, 3 డాక్టర్లు దీనికి ప్రత్యేకంగా ఉంటారని, దీని విలువ 5 లక్షలని తెలిపారు. స్థానిక ప్రభుత్వవైద్యులు శ్రీమతి అనసూయ ప్రారంభ దినాన వైద్యు లుగా పనిచేశారు.

డి. ముప్పవరం పంచాయతీ స్వాగతం పలికారు. ప్రముఖులు శ్రీయుతులు అల్లూరి బాపిరాజు, కోదూరి శివరావుకృష్ణప్రసాదు, కడియాల సత్యనారాయణ (ఉంగుటూరు) శాసనసభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. సర్పంచి శ్రీ వాగిరెడ్డి రాములు వందనసమర్పణ చేశారు. (కం)

నూతి వెంకటస్వామి ప్రకటన

ఖమ్మం, సెప్టెంబరు 28 : యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. హనుమంత రావుకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించినందుకు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ నూతి వెంకట స్వామి శ్రీ రాజీవ్‌గాంధికి ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. (కం.)

కొత్త పార్టీ శాంతిరంగ నాయకుని ప్రకటన

నేను జనతా పార్టీకి రాజీనామా ఇచ్చి శాంతిరంగ అనే నూతన పార్టీ పెట్టి నాను. నీలిరంగు జెండా మధ్యలో తెల్ల రంగు పావురము గుర్తుగల పతాకాన్ని ఎంపిక చేయడమైనది.

విజయదశమి నాడు చిత్తూరులో రాష్ట్ర వెనుకబడిన వర్గాల, మైనా రిటీల సదస్సు జరిపి సంపూర్ణమైన పార్టీ ప్రణాళికను విడుదల చేయబడును. కాని నూతన పార్టీ తరపున ప్రజలకు యీ క్రింద సందేశాన్ని మా పత్రిక ద్వారా యివ్వదలచుకున్నాను. ఆ సందే శంలో పార్టీ ప్రణాళికలోని కొన్ని ముఖ్య మైన అంశములు వున్నవి. మీరు ఈ నూతన పార్టీ కార్యకలాపాలను ప్రచు రించుటకు సహకరించాలని అభ్యర్థిస్తు న్నాను.

ఆశయము— దురుద్దేశముతో వ్రాసి పెట్టుకొని వున్న రాజ్యాంగమును అడ్డము పెట్టుకొని, పార్టీ ప్రజాస్వా మ్యమని పేరు పెట్టుకొని కొన్ని కొన్ని పార్టీలు కొన్ని కొన్ని రాష్ట్రాలలో ఒకటి లేక రెండు కులాలవారి ప్రాబల్యమునకు లోబడి వున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరా కాంగ్రె సులో రెడ్డిప్రాబల్యము ఎక్కువగా వున్నది. కమ్మవారి ప్రాబల్యము రెండవ స్థానములోవున్నది. తెలుగుదేశములోరెడ్లు రెండవస్థానంలోనున్నారు. జనసమితిలో రెడ్ల ప్రతిపక్షాలలోవున్నది. రాజీబంధుత్వాలకు, పార్టీలు, సిద్ధాంతాలు అడ్డము లవు. రూలింగ్ పార్టీ ఉండిన ప్రతి పార్టీలు పవరుకు వచ్చినా రెడ్లు, కమ్మ వారే పాలకులు. వారికి కావలసింది పవరు. ప్రజా శ్రేయస్సు వారికి ముఖ్యం కాదు.

జాతీయ పార్టీలు నార్త్ ఇండియాలో కొంతమంది వ్యక్తులు స్థాపించారు. వారికి ఇష్యరికము చేసి, ఆంధ్రదేశములో రెడ్లు, కమ్మవారిలో కొన్ని గ్రూపులుగా చీలి ఒక్కొక్క గ్రూపు ఒక్కొక్క పార్టీకి నాయకులైనారు. రామారావు మాత్రం నార్త్ ఇండియా వాళ్లకు ఇష్యరికము చేసేది ఇష్టము లేక స్వంత పార్టీ పెట్టు కున్నాడు. కానీ అటు జాతీయ పార్టీలు కాని, ఇటు ప్రాంతీయపార్టీలు గాని, హరిజనులకు రిజర్వేషనులు కల్పించి తమ ఇష్యరికము చేయుమనే దానికి తెలుపలేదు గాని, వెనుకబడిన తరగతులు మైనారిటీలకు రిజర్వేషన్లు (రాజకీయ రంగములో) కల్పించాలని సంకల్పించ లేదు. ఎందుకంటే ఆ రెండు వర్గాలువారి జనాభాలో 60 శాతం వున్నారు. 60 శాతము పదవులు వారికి రిజర్వు చేస్తే నార్త్ ఇండియాలో సంపన్న వర్గాలకు గాని, ఆంధ్రప్రదేశ్‌లో రెడ్లు, కమ్మ వారికి గాని పెత్తనం వుండదు. దేశ వ్యాప్తముగా వెనుకబడిన వర

...తలకు సాధన అవసరం

...బాద్, సెప్టెంబర్ 28: ...తలకు సాహిత్యాన్ని తీర్చిదిద్దగా ...పరిశీలించినట్లయితే ఎటు వాదన ...అరికూడా అరంచేనుకొనాలి ...కేంద్ర యూనివర్సిటీ తెలుగు ...శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు ...సాహిత్య సమాజ రచయితల ... పాత్ర మౌలాలివంశపు ...ద్దేశిస్తూ ఉద్బోధించారు. ...కూడి సాంఘికరావు ...అందారు.

...రావు మాట్లాడుతూ ...సాంఘికాలు సాహిత్యంలో ...నాం వాటిస్తున్నాయి, ...వారి కవితల్లో కూడా ...ప్రదర్శించదని, రచయిత ...ముఖ్యంగా ఖాసిలాలని ...శ్రీ పాండవరావు మాట్లా ...అడుగుకు రచనా ...సంతోషం, అనుభూతి కూడా ...తని విధానం వ్యక్తి ...ద్వారా స్పష్టంగా చెప్పా ...

...ఇంగ్లీష్ రత్నాకర్, ...శ్రీ జి. యస్. రాహా ...అందిన మన్నుగురు తమ ...కవితలు చదివారు. శ్రీ పాండు ...ఎకపాత్రాభినయం, శ్రీ ...పద్యపఠనం చేశారు. ...శ్రీ రమణరావు శ్రీ ...మూర్తి వక్తలకు స్వాగతం ...శ్రీమతి ఇంద్రాణి రత్నాకర్ ...కృతజ్ఞత కోరారు.

...ధి జవకాశాలు

...చి సదను

...లాబాద్, సెప్టెంబర్ 28: ...బాలిక వంశీయుడు ...రోజు 21 నుంచి 23 ...అనుకరణగంలో ఉపాధి ...అన్వేషణ' పై ఒకనదస్సును ...అధ్యక్షులు శ్రీ ఎం. ...గారి ప్రకటిస్తున్నారు. ...గురించి చర్చ ...

...ఐ.సి. ఆఫీసర్ల ...కార్యవర్గం

...లాబాద్, సెప్టెంబర్ 28 ...

...ఎం. ఎస్. రాష్ట్రీ ...పదవులు

...హైదరాబాద్, సెప్టెంబర్ 28: ...ఎన్నికల ఆర్డర్ 2 3, తేదీలో ...రామారావు అధ్యక్షత ...శ్రీ జరుగుతాయి ...200 అసెంబ్లీ సంఘ ...చెంచు సమూరు పేయబడింది ...

...కార్యక్రమం ప్రసిద్ధులు ...కార్యక్రమం ఒక్కసారి ...కార్యదర్శి శ్రీ టి. వి ...శ్రీ ప్రకటిస్తున్నారు.

...గౌరీశంకర్ ...శాస్త్రులు

...పుష్కరణ పరిషత్ ...ఇటీవల ...గారి జరిగింది, అష్టావ ...అధ్యక్షత సహిం ...తెలుగు సంస్థ ...శ్రీ పండితోత్తరం రామ ...ముఖ్య అతిథిగా పాల్గొ ...అకాడమీ ఉపాధ్యక్షు ...రామానుజరావు ...పాల్గొంటారు ఆంధ్ర ...అధికార భాషా సంఘం ...డాక్టర్ వి. నారాయణరెడ్డి ...స్వీకరించారు.

...డాక్టర్ కె. కె. రంగనాథాచార్యులు ...స్వాగతం పలికారు. కుమారి ...శ్రీ, కుమారి సంగీత, కుమారి ...పూర్వరంగంలో ప్రారంభమైన ...డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం. ...రాజ్యాన్ని సమీక్షించారు ...కార్యదర్శి శ్రీ కె. గౌరీశంకర్ ...సమావేశం చేస్తారు.

...యోగాసనాలు — ...పరగతులు

...ప్రాణాయామంపై ...సుల్తాన్ బజార్ ...సర్వత్ర తర ...ఉదయం ...సాయి ...గంటలు 5 నుం ...3 ...గుతాయి.

సంగారెడ్డిలో బడి పిల్లలు మొక్కలు నాటుతున్న దృశ్యం.

కరువుతో వెయ్యి కోట్ల నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 28: రాష్ట్రములో కరువుపరిస్థితి విలయతాండవంచేస్తున్నదని, దీనివల్ల సుమారు వెయ్యి కోట్ల రూపాయల నష్టం ఏర్పడిందని, ఒక్క రాయలసీమ జిల్లాల నష్టమే రు. 500 కోట్లకు మించి వుంటుందని తెలుగు దేశం పార్టీ నాయకుడు డా. ఘంటసాల వెంకటరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అత్యధిక ప్రాంతాల్లో పంటలే వేయలేకపోగా, వేసిన బహుకొద్ది చోట్ల ఎండిపోయాయని, ఇక పశువులు సంగతి వేరే చెప్పాల్సిన పనిలేదని, వాటిని మేపలేక అయినకాడికి అమ్ముకొంటున్నారని, పశుగ్రాసాలు అంచి వచ్చిన జలాశయాలు వాటిని కనీసాలకు తోలుతున్నారని ఆయన వివరించారు.

కేటాయింపబడుతున్న నిధులు నామమాత్రంగా ఉన్నాయని, కనీసం దీనిని తట్టుకోనేందుకు కేంద్ర ప్రభుత్వం రు. 500 కోట్లు విడుదల చేసేటట్లు, రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించాలని ఆయన సూచించారు.

ఉపాధి చూపించగల మరియు ఉత్పాదక శక్తికి దోహదపడే భారీ, మధ్యతరహా, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకు తగిన నిధులు కేటాయించాలని, గ్రామీణాభివృద్ధి పథకాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన సూచించారు.

కొత్తగా గొట్టపు బావులను తవ్వించి, ఉన్న వాటి బాగుచేయాలని, మామూలు బావులను లోతు చేయాలని, బావుల పడని ప్రాంతాలకు ట్రాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఆయన కోరారు.

పశు గ్రాసాన్ని పెద్ద ఎత్తున కరువు ప్రాంతాలకు తరలించాలని కూడా ఆయన కోరారు. పశువుల రక్షణకు శిబిరాల నిర్వహించాలని ఆయన సూచించారు.

నిత్యావసర వస్తువులను సబ్సిడీపై చౌకగా సరఫరా చేయాలని, ప్రతి కార్యాలయాల్లో కంట్రోలు కేంద్రాలను ఏర్పాటుచేసి, మరియక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, బ్యాంకులు,ఇతర ఆర్థిక సంస్థల ద్వారా పెద్ద ఎత్తున రుణసహాయం అందేట్లు చూడాలని ఆయన సూచించారు.

కేంద్ర నిల్వలకు 13 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సమకూరుస్తూ, కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రైతాంగం రు 1500 కోట్ల ఆదాయాన్ని ముట్టచెబుతున్నదని, అందువల్ల ఈ కష్టకాలంలో వారికి సహాయపడేందుకు కేంద్రం వెంటనే స్పందించాలని డా. ఘంటా కోరారు.

తెలంగాణకు అన్యాయం'

సంగీతం వెంకటరెడ్డి ఆవేదన

కాకినాడ, సెప్టెంబరు 28: కుల రాజకీయ ప్రాబల్యం బలిసిపోతున్న ఈ రోజులలో కుల సంఖ్యాబలమే బలపరమ కోవాలని,అందుకు గాను గ్రామస్థాయినుండి యువకులు ముందుకు రావాలని, పదవి ఆశించి కులానికి అన్యాయం చేసే వ్యక్తి లేదని మన్న రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ సంగీతం వెంకట రెడ్డి కాకినాడలో జరిగిన తెలగ అభ్యుదయ సభలో ప్రకటించారు.

1978 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ)కి వ్యతిరేకంగావుండి ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్ (అర్స్) కానీ సభ్యులు తెల్లానికి చీమలు పట్టిన మాదిరిగా పార్టీలో చేరినవారు అధికారమోటిట్టి ఆనాటి కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను బయటకు గెంటుతున్నారని, ఏ కులానికీ అయినా అన్యాయం చేసినప్పుడు ప్రతిఘటించవలెనని ఆయన అన్నారు.

జిల్లాలోని అయిదు నందికి మంది పర్సంటేజీలో నేనే సమావేశం జరిగిన సూర్య కళామందిరం క్రిక్కిరిసి పోయింది. మాజీమంత్రి శ్రీ పల్లి వెంకట్రావు సభకు అధ్యక్షత వహించారు. కాపు కులానికి ప్రాతినిధ్యం లేదు పోవడం ఉద్యమానికి దారి తీస్తుందని శ్రీ ఇబ్రాహీంపంద రెడ్డికి పర్యవసానం పంపించామని ఆయన అన్నారు. (ఆం)

ఎరుకల సంఘం ...కార్యవర్గం

...ర్మగూడెం ఎరుకల సంఘం ...సర్వసభ్యసమావేశం శ్రీ ఆర్. పోత ...గారి అధ్యక్షతన జరిగింది. ఈ శ్రీ ...పాత మాతృకార్యవర్గంగా ...గ్రీంగా ఎన్నికయినారు.

అధ్యక్షులు: శ్రీ ఆర్. ...వారం, ...ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. ...శ్రీ యస్. మరియన్న, కార్యదర్శి: శ్రీ కె. రామస్వామి, ...దర్శులు: శ్రీ ఆర్. కోటారావు, ...శ్రీ ఎం. రాజగిరి, అడ్వకేట్: శ్రీ ఆర్. ...యు. రాంచందర్ ...కార్యవర్గం కార్యనిర్వాహక ...శ్రీ ...రావు తదితరులు ...పరిశీలకులుగా ...పాల్గొన్నారు.

ఎన్.యస్.యు.ఐ. అభినందనలు

భారత జాతీయ విద్యార్థి యూనియన్ (ఎన్. ఎస్. యు ఐ) రాష్ట్ర కాలేజీలవారి విద్యార్థి సంఘాల ఎన్నికలలో యూనియన్ పద్దతులపై విజయం పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపింది. ఇటీవ వివిధ రాష్ట్రాలలో విద్యార్థి సంఘాలలో చాలా ...కి పట్టుకు అంది వచ్చినట్లు, వారు విజయం పొందినందుకు ఎన్.యూ.ఐ.యన్ హర్షాన్ని వెలిబుచ్చింది.

ఆర్.టి.సి. ఆఫీసర్ల కార్యవర్గం

ఆర్.టి.సి. ఆఫీసర్ల అసోసియేషన్ ఈ కింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొంది. అధ్యక్షులు శ్రీ కె. వి. రామిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎల్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. కృష్ణారావు, కోశాధికారి శ్రీ ఎం. సత్యనారాయణ, కోశాధికారి శ్రీ ఎం. పవనచంద్ర.

పడ్డ కులాన్ని పెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి

అనంతపురం, సెప్టెంబర్ 2: పద్దెకలాలను షెడ్యూలు తెగల జాబితాలో చేర్చాలనికోరుతూ ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డికి అనంతపురం జిల్లా పడ్డ సంఘం వారు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరారు.

ముఖ్యమంత్రి సానుకూలమైన కేంద్ర ...పంపగలని వారికి ...

పందులపై కాకినాడ కౌన్సిల్ నిషేధం: కోర్టులో 'స్టే'

కాకినాడ, సెప్టెంబరు 28: పురపాలక సంఘం పరిధిలో పందులు తిరగరాదని నిషేధించిన నిషేధం తాత్కాలికంగా కోర్టువారిచే నిలిపివేయబడిందని. ఆరోగ్యాధికారి శ్రీ వి. సూర్యనారాయణ తెలిపారు. అయితే యజమానులు తమ పందులను పట్టణానికి కనీసం 3 కి. మీ. దూరంలో ఉంచాలని, పుర వీధులలోకి రాకుండా చూడాలని, ...

ఏమాటా నిజాలు

ప్రపంచంలో అతివేగంగా మాట్లాడే రికార్డు నమోదైన వ్యక్తి ఒకనాటి అమెరికా అధ్యక్షుడు శ్రీ కె. ఆన్. ఎఫ్ కెనెడి అయిన విషయానికి 3-7 నిమిషాలు మాట్లాడి రికార్డు నమోదైంది.

★ ★ ★

రోడ్డు ప్రమాదాల్లో అతి ఘోరమైనది తేదీ 1978 లో జరిగిన ఇండోనేషియా గ్యాస్ ప్రమాదమని గిన్నిస్ ప్రపంచరికార్డుల పుస్తకంలో పేర్కొన్నారు. ఒక బస్సు కాలువలో పడి 127 మంది మరణించారు.

రాష్ట్రీ అవార్డు పొందిన ఉత్తమ ఉపాధ్యాయుడు

ఆలోని, సెప్టెంబరు 28: అలోని మునిసిపల్ హైస్కూలు శ్రీ ఇ. అనిల్కుమార్ శ్రీ యస్. మహమ్మద్ వర్కరీ సెప్టెంబరు 5న ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాష్ట్రీ అవార్డు పొందారు.

రాష్ట్రీ అవార్డులు 66 గురికి ప్రదానం జరిగింది. అందులో 4 అవార్డులు జిల్లాకు అందుకోగా ఇద్దరికి వచ్చాయి. రెండు అవార్డులు మునిసిపల్ హైస్కూలుకు వచ్చాయి. ఇది అనిల్ కుమార్ ...

భారత్-పాక్ సంబంధాలపై షుట్టో యాకూబ్ చర్చలు

న్యూయార్క్, సెప్టెంబర్ 28: పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ యాకూబ్‌ఖాన్ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జార్జి షుట్జ్‌తో సమావేశమయినప్పుడు భారత పాకిస్తాన్ సంబంధాలు గురించి కూడా చర్చించారు. సంబంధాలు మామూలుస్థాయికి తెచ్చడానికి సాగవన్న ప్రయత్నాలు గురించి వివరించారు. గంటన్నర సేపు జరిగిన ఈ సమావేశంలో అఫగనిస్తాన్, మధ్య ప్రాచ్యంపై అభిప్రాయాలు పరస్పరం తెలియపరచుకున్నారు. అమెరికా పాకిస్తాన్ సంబంధాలు కూడా ప్రస్తావించారు.

వీ వెంబరులో జరగబోయే జియాఉల్ హక్ అమెరికా పర్యటనకు ప్రతిగా ఎదురు చూస్తున్నట్లు శ్రీ షుట్జ్ శ్రీ యాకూబ్‌ఖాన్‌ను తెలిపారు. శ్రీ ఖాన్ బీరూట్ హత్యాకాండపట్ల పాకిస్తాన్ ఆగ్రహాన్ని తెలిపారు. ఆఫ్ఘానిస్తాన్‌లో శీఘ్ర పరిష్కారం కలిగించి శాంతి తీర్మానాలకు ఏర్పాటుగల సమస్యలను ప్రస్తావించారు.

సమితి సర్వసభ్య సమావేశం అధ్యక్షుని ప్రతినిధిగా మీనన్

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 28: ఐక్యరాజ్యసమితి 37వ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడిని ప్రతినిధిగా శ్రీ వి. పి. మీనన్ ఎన్నిక అయినారు. ప్రసుతం సమితి ప్రధానకార్యదర్శి ఎడిసన్-ఇన్‌చార్జిగా ఆయన పనిచేస్తున్నారు.

సమితి సర్వసభ్య సమావేశం అధ్యక్షుడుగా హంగరీ విదేశాంగ మంత్రి శ్రీ ఇమ్రీ హెల్లాయ్ ఉంటారు. సమితి సర్వసభ్య సమావేశం అధ్యక్షుని ప్రతినిధిగా శ్రీ మీనన్ వ్యవహరించనున్నారు. ఇరవైఐదవది, 4 సంవత్సరాల ప్రత్యేకయుగోస్లావియాకు అధ్యక్షుడి పదవి లభించినప్పుడు ఆయన అధ్యక్షుడి ప్రతినిధిగా పనిచేశారు. శ్రీ మీనన్ 1974 నుంచి సమితిలో పనిచేస్తున్నారు.

అభ్యుదయ ప్రాచ్య సాయం కళాశాల విద్యార్థి సంఘం కార్యవర్గం

హైదరాబాద్, సెప్టెంబరు 28: జియాగూడలోని అభ్యుదయ ప్రాచ్య సాయం కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలలో 1982-83 సంవత్సరానికి క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ టి. సన్నింగరావు, ఉపాధ్యక్షులు శ్రీ డి. రామకోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ టి. మురళీధర స్వామి, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ ఎం. సన్నింగరావు, కోశాధికారి శ్రీ ఎం. ఉపేందర్ కుమార్, శ్రీల ప్రతినిధి కుమారి జి. మల్లేశ్వరి, పత్రికా సంపాదకులు శ్రీ విజయకుమార్ తదితరులు. (హిందీ లెక్చరర్ శ్రీ టి. జయరాములు (తెలుగు లెక్చరర్ (కం)

జాతీయ ప్రబోధానికై ప్రచారప్రతిజ: హిదయతుల్లా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: జాతీయ సమస్యల విషయంలో తగు ప్రచారానికి ప్రభుత్వం అన్ని మార్గాలు అన్వేషించాలని, పాలిత్య ప్రకటనల వెనుకఉండే ప్రజ్ఞాపాటవాలను అనుసరించాలని ఉపరాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా నేడు సూచించారు.

13వ ఆసియా అడ్వర్టయిజింగ్ కాంగ్రెసుకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, ప్రకటనలో రెండు అంశాలుంటాయని, ఒక్కొక్కసారి వ్యాపార దృష్టి లేకుండా ప్రచారం చేయడంగా మాత్రమే ఉంటుందని ఆయన అన్నారు. ఈమాదిరి ప్రచారంతో ప్రజలకు ఆరోగ్యం, కుటుంబనియోజన, మున్నగు అంశాలను ప్రస్తుత సమాచార యంత్రాంగం ద్వారా ఎంతఎక్కువగాబోధిస్తే దేశానికిఅంతఎక్కువ మంచిదని శ్రీ హిదయతుల్లా అన్నారు.

ఐదు రోజులు జరిగే ఈ సమ్మేళనంలో దేశ, విదేశీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

ప్రకటనల ప్రపంచానికి సంబంధించిన వాస్తవాలతో సాగిన తమ ప్రసంగంలో శ్రీ హిదయతుల్లా వీ వ్యాసంగంలోనైనా ప్రస్తుతం ప్రచారం తాలా ప్రాముఖ్యం వహిస్తున్నదన్నారు.

ప్రచార కళకు అవధులు లేవని, రాజకీయాల్లోను, ప్రభుత్వ వ్యవహారాల్లోనూ దానిని వాడవచ్చునని ఆయన అన్నారు.

ఘంటసాల షష్ట్యబ్దికి ఏర్పాట్లు

గుడివాడ, సెప్టెంబరు 28: పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు స్మారక సాంస్కృతిక సంఘము గుడివాడ శాఖారు గుడివాడలో సమావేశమై ది. 4.12.82వ గుడివాడలో "ఘంటసాలగారి షష్ట్యబ్ద" (60 వ) జయంతి మహోత్సవము విస్తృత పరిధిలో జరుపుటకున్నూ, జయంతి సభ నిరు ప్రచురించుటకున్నూ తీర్మానించిరి. అంతేగాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు 1983 వ సంవత్సరమును "ఘంటసాలగారి షష్ట్యబ్ద జయంతి సత్సరము"గా ప్రకటించవలసినదిగా కోరుచూ తీర్మానించిరి. సాధ్య నీరుకుగాను రచనలు ధా. ఘంటసాల, ఓంకార విద్యాపీఠం, లేళ్లపూరు పోస్టు (వయా) అవనిగడ్డ, కృష్ణాజిల్లా అను అడ్రసుకు పంపవలసినదిగా కోరుతూ తీర్మానించిరి. నాటాట్యా భాగవతుల రామమోహన్‌రావు స్వాగతం పలుకగా డా. ఘంటసాలగారు సభకు అధ్యక్షత వహించిరి. అట్లూరి సుబ్రహ్మణ్యేశాయి కార్యక్రమం వివరించిరి. తబలా ఆర్టిస్టు శ్రీ ఏ. వై. శాస్త్రి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

గడ్డివామిలో బాలిక శవం

తెనాలి, సెప్టెంబరు 28: ఇక్కడకు సమీపంలోని యడ్లపల్లి గ్రామంలో దారి కనుల అను పేరి ఏండ్ల బాలిక శవం వారి ఇంటికి దగ్గర్లోని ఒక గడ్డి వామిలోమొప్పు కనుగొనబడింది. ఈ బాలిక 23 న పొటలాకు వెళ్ళి తిరిగి ఇంటికి రావలసిన కలత చెందిన వారి తల్లి తండ్రులు బాలిక కోసం అన్ని చోట్ల వెదుకుచుండగా మొప్పు శవం కనబడింది. బాలిక చెవులకు బంగారపు పోగులు, కాళ్ళకు వెండి పట్టీలున్నాయని, వీటికోసం దుండగు డెవడో బాలికను చంపి ఉండవచ్చునని భావిస్తున్నారు. బాలికను చంపి గడ్డివామిలో దాచి ఉండవచ్చునని కుంటున్నారు. ఆస్థానంటు పోలీసు మాపారం చెండెంటు శ్రీ యస్. పి. హుదా, అర్బన్ పి. ఇ. శ్రీ యస్. రాధాకృష్ణమూర్తి, యస్. ఐ. శ్రీ పి. మార్కండేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ...

సత్తువ బాధా నివారణకు
పెన్‌జాన్
కేవలం రూ.

ఇంకా ఆలస్యించకండి
ఖేతాన్
ఫాన్‌లను కొనుటకు
☐ అప్-సీజన్ తగ్గింపు ధరలు
☐ ప్రతి ఫాన్‌తో ఉచిత బహుమతులు
విక్రయ దారులు:
ఎమరాల్డ్ ఎంటర్‌ప్రైజెస్
మెయిన్ రోడ్, మలక్‌పేట,
హైదరాబాద్

సంపూర్ణ ఆరోగ్యం పొందండి
అన్ని విధములైన మూలవ్యాధులు, నరముల బలహీనత లకు ఆధునిక పరికరాల ద్వారా చికిత్సకు వెంటనే డాక్టర్ రాజా (గుప్త వ్యాధుల నిపుణుని) ను సంప్రదించండి. అర్జెంటు కేసుకు 12 నుంచి సమయం పొదుము. వేళలు: ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటలు.
రాజా డిస్పెన్సరీ
కాచిగూడ స్టేషన్ రోడ్, ప్రభాత్ టాకీస్ వద్ద, హైదరాబాద్-27. ఫోన్: 52519
Dr. RAJA (M.A.)

కావలెను
మా ఉత్పత్తులైన పాలిథిలీన్ టార్పాలిన్లు విత్‌రాయ్ కెమికల్ కార్పాస్, గ్రే కార్పాస్, బెల్టింగ్ క్లాత్, హై డెన్సిటీ పాలిథిలీన్ టార్పాలిన్లు, ఎక్స్‌పోర్టింగ్ మెషినరీ కరకు, మొదలైన వాటికి ప్రభుత్వంనుంచి మరియు జిల్లా అధికారులు సేకరించడానికి ఫారాలమైన కమిషన్ పద్ధతిపైనా లేదా జీతము పద్ధతిపైనా ఏజెంట్లు కావలెను. అనుభవముగల వారికి, ఎల్.ఐ.సి. ఏజెంట్లకు ప్రత్యేక ప్రాధాన్యత యివ్వబడును. సంప్రదించండి:
Manufacturers : M/s Noble Tarpaulin Industries
P.B.No. 229, Ashoka Road, Davangere-577002,
Phones : No. 4414, 4178, 3680, 3593. Telex : 0814-225
ఇంగ్లీషులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపండి.



టెక్స్‌మో మోనోబ్లాక్ పంప్‌సెట్లు
టెక్స్‌మో మోనోబ్లాక్ పంప్‌సెట్లలో మోటరు మరియు పంపు ఐక్యముగా పొందు బరచబడియుంది
ఏ విధమైన లెవెల్లింగ్ తొందరలు లేక సులభముగా ప్రతిష్ఠించుటకు వీలగును.
చిరకాలము మన్నికతోకూడిన పనికి
(అతి తక్కువ సంరక్షణాశ్రమకూ పేరుపొందియున్నవి)
TEXMO టెక్స్‌మో ఇండస్ట్రీస్
కొయముత్తూర్-641 029
తమిళనాడు, ఆంధ్రాలలో మైన్ డీలర్లు
170 తంబు స్ట్రీట్, మద్రాసు-600 001
4-3-129 హిల్ పోర్ట్, సికింద్రాబాద్-500 003
255, వెస్టమాసి స్ట్రీట్, మదురై 625 001
12-4-2 పార్క్‌రోడ్ విజయవాడ 520 001
61, అయనవరం అవెనీ స్ట్రీట్, సేలం-636 001
19-9-2 ప్రకాశం హైరోడ్, గుంటూరు ఆంధ్ర ప్ర. 517 001
82, వెస్టబాల్యార్డ్ రోడ్, తిరుచినాపల్లి 620 008

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Bachegar Bagh, ...
Editor: S. Radha ...

ఏజంట్లు కావలెను

ఈ క్రింది ఊరిలో ఆంధ్ర పత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు స్టాల్ ఏజంటు కావలెను.

ఊరు	జిల్లా
భువనగిరి	నల్గొండ
రామన్నపేట	,,
రామాయంపేట	మెదక్
హనన్‌పర్తి	వరంగల్

బిజినెస్ మేనేజరు.
ఆంధ్ర పత్రిక

అందరికీ హెచ్చరిక

దొంగలకు దొంగ కలర్

శతదినోత్సవ చిత్రం

తారాగణం: కృష్ణ...జయప్రద, మోహన్‌బాబు
అల్లు రామలింగయ్య మొదలగువారు

పై చిత్రం కోస్తా, తెలంగాణా జిల్లాలకు లీజు రైట్స్ 28-8-82 తో ముగిసినవి. 29-8-82 నుండి పైన పేర్కొన్న ఏరియాలో ఎవరైనా యీ చిత్రము ప్రదర్శించిన యెడల మేము తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించిడమైనది.

ఇట్లు,
త్రివార్తి ప్రొడక్షన్స్,
118, జి. యన్. చెట్టిరోడ్,
టి. నగర్, మద్రాసు-17

Phone 445277

Veekay

అక్టోబరు 2 విడుదల
11 గం. ఆటలు మాత్రమే

పుట్టణ్ణ దర్శకత్వంలో వెంకట్ కృష్ణన్ ఫిలిమ్స్

మహానటి

నిర్మాతలు: బెల్లంఅప్పారావు, C.H.V.రాజు

శ్రీశారదా బిల్డింగ్ పూజ

దేవత

ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు!
విజయవాడలో వసూళ్లచరిత్రలో
చరిత్ర సృష్టించిన చిత్రం!

విజయవాడ: అలంకార్ A.C. లో
14 రోజుల్లో 59 ఆటలు (ఆంధ్రప్రదేశ్ రికార్డు)
59 ఆటలు HOUSEFULL (అద్వితీయమైన రికార్డు)
14 రోజులలో వసూలు
రూ. 1.61.754-40 లు
(విజయవాడలో సరికొత్త రికార్డు)
ఈ శుభసమయంలో దర్శక నిర్మాతలకు
ప్రేక్షకులకు సంబంధీకులకు
మా అభినందనలు!
ఇట్లు అలంకార్ A.C. థియేటర్, విజయవాడ.

ఏ వారు విన్నా ఇదే మాట
అత్యధిక వారం చిత్రాలలో
చలన్మనోహరం
నాలుగు చిత్రాలతో మకుటం

రాసలీల నారాయణరావు

మేఘసందేశం

కర్నూలుజిల్లా వసంతనగర్‌లో రు. 1 లక్షతో నిర్మించిన పాఠశాల భవనాన్ని కర్నూలు సమితి అధ్యక్షులు కె. రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, శ్రీ టి. జి. వెంకటేశ్ - జనరల్ మేనేజర్ ఎస్. ఆర్. పి. ఎం. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ నర్సింహ్మారెడ్డి, బి. డి. ఒ. శ్రీ యల్లప్ప, శ్రీ మహాదేయ్య, ఉపేంద్రపాడు వి. ఎం. శ్రీ సూర్యనారాయణ రెడ్డి ప్రభృతులను చూడవచ్చు.

మద్రాసు మార్కెట్

తమిళనాడులో వేరుశనగకు దెబ్బ

మద్రాసు, సెప్టెంబరు 28: శీతాకాలపు వేరుసెనగ పంటలు అత్యధిక భాగానికి ఆధారమయిన నైరుతి ఋతుపవనం తమిళనాడులోని వేరుసెనగ పండించే జిల్లాలలో విఫలం కావడం, సైర్లు ముఖ్యంగా ఉత్తరఆర్కాట్ జిల్లాలో దుర్భిక్షం వల్ల, తెగుళ్ల వల్ల దెబ్బతిని పోవడం జరిగాయి. ఒక్క ఉత్తర ఆర్కాట్ జిల్లాలోనే మామూలుగా ఈపంట పండించే విస్తీర్ణంలో 50 శాతంలో ఈపంట వేయబడింది. తమిళనాడులో ఈసారి శీతాకాలపు వేరుసెనగ పంట. మామూలుగా ఉండే పంటలో 40 శాతం కన్నా తక్కువ ఉండవచ్చు.

దిగుమతి చేసుకున్న శాక నైలాన్లతో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు, సహకార, పంపిణీ వ్యవస్థలో యితోధికంగా సరఫరాలు చేయడంతోబాటు ప్రైవేటు వర్తకమార్గాల ద్వారా పెద్ద ఎత్తున సరఫరాలు జరపవలసి వున్నది.

ఏప్రిల్ వేరుసెనగ సోమవారంనాడు 300 టన్నులు దాగా గురువారంనాడు 175—180 టన్నులు వచ్చింది. ఆ తర్వాత మళ్ల 250—270 టన్నులకు విడుదల పెరిగింది. 80 కిలోల బస్తా పక్కా ధర వారాంతానికి 450—455 రూపాయలకు పెరిగింది.

వేరుసెనగ నూనె ధర శుక్రవారం క్వింటాల్ 1250—1260 రూపాయల మధ్యఉంది. క్రయవిక్రయం లావాదేవీ లేవీ జరగలేదు. శనివారం మధ్యాహ్నం ధర 1250 రూపాయలు. ఉన్నది.

వేరుసెనగ పిట్టు ధర సంచి, పన్నుతో సహా 118 రూపాయలకు (30 రూపాయల మేరకు) పెరిగింది.

మార్కెట్ ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 27: గత వారం మార్కెటు ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

బియ్యం మొదటి రకం: వెల్మారు:	
75 కె.జి. (పాతవి)	రూ. 240—250
కొత్తవి	రూ. 225—230
జయ క్వింటాల్	రూ. 255—260
పొన్ని (75 కె.జి)	రూ. 275—280
ఆంధ్రముసిరి 100 కెజి.	రూ. 310—340
చిల్లర (కె. జి.)	రూ. 3.20—4.00
ఉప్పుడు బియ్యం	రూ. 240—250
మసూరి	రూ. 250—260
చిల్లర కె. జి.	రూ. 2.80—3.80
ముతక ధాన్యాలు:	
జొన్న క్వింటా	రూ. 120
జొన్న క్వింటా	రూ. 125
రాగి క్వింటా	రూ. 147
తూరు 100 కె.జి.	రూ. 295—305
తూరుపప్పు 100 కె.జి.	రూ. 358—368
చిల్లర ధర కిలో	రూ. 4.00
బఠాణీలు క్వింటా	రూ. 350—360
కందులు క్వింటా	రూ. 420—450
కందిపప్పు క్వింటా	రూ. 565—683
చిల్లర ధర కిలో	రూ. 6.50—7.00
మినుములు క్వింటా	రూ. 350—400
మినపప్పు 90 కె.జి.	రూ. 523—563
చిల్లర ధర కిలో	రూ. 5.80—6.00
పెసలు	రూ. 360—310
పెసరపప్పు	రూ. 380—430
చిల్లర కె. జి.	రూ. —500
మిరప (రాయదీ) క్వింటా	
కొత్తవి	రూ. 840—940
పాత	రూ. 850—900
చిల్లరధర కె.జి.	రూ. 10.00—11.00
ధనియాలు గుంటూరు	
కొత్తవి క్వింటా	రూ. 570—610
గుంతకల్లు	రూ. 560—570
చిల్లర ధర కిలో	రూ. 7.50—8.00
వెల్లుల్లి కొత్తవి క్వింటా (పెద్దవి)	రూ. 530—540
పప్పు	
చిల్లరధర కిలో	రూ. 6.00—8.00
చింతపండు క్వింటా	
1981 (పత్యేక క్వింటా)	రూ. 780—800
1 వ రకం	రూ. 750—760
2 వ రకం	రూ. 700—720
1982 (పత్యేక క్వింటా)	రూ. 870—900
1 వ రకం	800—820
రెండవ రకం	750—770
చిల్లరధర కె.జి.	రూ. 8.00—10.00
బెల్లం క్వింటా కొత్తది	రూ. 240—250
మొదటి రకం	రూ. 230—235
రెండవ రకం	రూ. 210—220
చిల్లర ధర కె.జి.	రూ. 2.80—3.50
గోధుమరంగు పంచదార.	
మొదటి రకం క్వింటా	రూ. 190—200
రెండవ రకం	రూ. 170—180
కుంకుళ్లు	
1 వ రకం	630—640
2 వ రకం	600—610
చిల్లరధర (కిలో)	7.00
పసుపు	
సేలం	7.00
ఈరోడ్	630—640
చిల్లరధర (కిలో)	8.00—9.00

మళ్లీ వెలుగుతున్న నిన్నటితార



ఈమె ఒకనాడు భారతచలన చిత్ర పరిశ్రమను ఏలిన నటి. ఇప్పుడు చిత్రసీమ నుంచి నిష్క్రమించినా మరో రంగంలో స్టార్‌గా ప్రకాశించడం మొదలు పెట్టింది. సినిమాల్లో మాను కోగానే గాల్స్ అటు అభ్యాసం మొదలు పెట్టి అచిరకాలంలోనే ఎంతో నైపుణ్యం, బోలెడన్ని కప్పులు, పతకాలు సంపాదించుకుంది. ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు నగరాల్లో జరిగిన అనేక పోటీల్లో పాల్గొని ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ఆడవాళ్ళు ఎక్కువగా ఈ ఆట ఆడేట్లు చేయడానికి ప్రచారోద్యమం సాగిస్తోంది. ఇటీవల ఈమె నాయకత్వంలో దక్షిణ భారతస్థాయిలో మహిళల గాల్స్ పోటీలు దిగ్విజయంగా జరిగాయి. ఇంతకీ ఈమె ఎవరింటూరా; ఇంకెవరు నిన్నటి ప్రఖ్యాతనటి వైజయంతిమాల.

గాల్ఫర్లబీ, బంతులు అన్ని విదేశాలనుంచే రావాలని ఒక సెట్ కనీ వేల రూపాయలు అవుతుందని, అందుకే ఈ ఆట మన దేశంలో ఎక్కువగా ప్రచారంలోకి రావడంలేదని అన్ని భారతదేశంలోనే తయారు చేసి ఈ ఆట అందరికీ అందుబాటులోకి వచ్చేట్లు చెయ్యడం అవసరమని వైజయంతిమాల అంటోంది.

బొంబాయి మునిసిపల్ పనివారి సమ్మె విరమణ

బొంబాయి, సెప్టెంబరు 28:

బొంబాయి నగర మునిసిపల్ ఉద్యోగులు ఒక వంటికి పైగా సమ్మె చేసి సోమవారం ఉదయం విధులలో చేరారు. వీరి ప్రారంభించారు వారి డిమాండ్లపై ఒప్పందం జరిగిందంటూ నమ్మి చేరినట్లు.

నగర పాలక సంఘం అధికారులు, మునిసిపల్ మజ్దూర్ యూనియన్ నాయకుల మధ్య 14 గంటల పాటు జరిగిన సుదీర్ఘ చర్చలలో వివరాలు అదనంగా వేతనాల క్రింద రు. 16 కోట్ల ఇవ్వడానికి ఒప్పందం జరిగింది.

గత మంగళవారం "హెచ్చరికగా" ప్రారంభించిన సమ్మె తదుపరి పరిణామాలు సమ్మెగా మారింది. యూనియన్ నాయకులు రు. 25 కోటు అదనంగా వేతనాల క్రింద చెల్లించాలని ప్రారంభంలో కోరారు. అధికారులు రు. 5 కోట్లకు దిగి ఇవ్వజూపడంతో సమ్మె ప్రారంభమైంది.

వాహనాల సమ్మె నిరసనలో శిక్షణ

హైదరాబాదు, సెప్టెంబర్ 28

వాహనాల నిర్వహణలో వైద్యాధికారులకు ఆరోగ్యశాఖ రవాణా సంస్థ శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఇంజన్, సెల్ఫ్, బాక్స్, కూలింగ్ సిస్టం, బ్రేకులు మొదలయిన వాటి నమూనాలు ప్రదర్శించబడినవి. కొన్ని సాంకేతిక పిల్మాలు చూపబడినవి.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టరు శ్రీ వి. ఆర్. రెడ్డి ఈ శిక్షణకు ప్రారంభం చేశారు. వాహనాల నిర్వహణ గురించిన పుస్తకాలను విడుదల చేశారు. ప్రభుత్వ వాహనాలు సక్రమ స్థితిలో వుండాలంటే ఈ శిక్షణ తప్పనిసరి అవసరమన్నారు.

ఆరోగ్యశాఖ రవాణా అధికారి శ్రీ ఎ. వి. విశ్వనాథం వాహనాల నిర్వహణలో వైద్యాధికారుల పాత్రను వివరించారు. వైద్యులు తగు జాగ్రత్తలు తీసుకుంటే మరమ్మత్తులు, విద్యుత్ ఖర్చులు తగ్గుతాయన్నారు. రాయలసీమ జిల్లాల నుండి 30 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు.

మక్కాలో ఇరానియన్ యాత్రికుల పై లాఠీ ఛార్జి:

[illegible]

జెద్దా, సెప్టెంబరు 28:

మక్కాలో ఇరానియన్ యాత్రికుల గుంపును పోలీసులు చెదర గొట్టినట్లు ఎఫ్.బీ.ఐ. వార్తా సంస్థ వెల్లడించింది. అయితే బాష్పవాయువు ప్రయోగం, లాఠీ ఛార్జి జరిగిందన్న టెహరాన్ రేడియో వార్త నిరాధారమని తెలిపింది. అయితే ఇప్పటి వరకు ఎటువంటి ఘర్షణలు, మరణాలు, ఈ ఘటనను ప్రదర్శించారని వారిని చెదర గొట్టవలసి వచ్చిందని అంతర్జాతీయ పత్రికా సంస్థ ప్రతినిధి తెలిపిన వార్తను ఈ వార్తా సంస్థ విడుదల చేసింది. జెద్దాలోని ముఖ్య ప్రతినిధి సహా సుమారు [illegible] యాత్రికులు అరెస్టయారని టెహరాన్ రేడియో అంటోంది. ఆ గుంపు వద్దనుండి భాయీ చిత్రాలు, కరపత్రాలు, దూర్తవిజ్ఞాన పాదనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సౌదీ వార్తాసంస్థ పేర్కొంది.

గుంపుకు ఎదురుగా ఒక వేదిక నమ్మర్వారని, ఉపన్యాసాల కోసం ఇలా ఏర్పాటు చేశారని, కాని ఈ ప్రదర్శన మనిషం యాత్రికులకు సంబంధించిన చట్టానికి విరుద్ధమని సౌదీ అంతరంగిక శాఖ వివరించింది.

ఇరానియన్లకు భారతీయుల మద్దతు సమీకరణ

హైదరాబాదు, సెప్టెంబర్ 28

అనవసర ఆందోళనైన, అభివృద్ధి నిరోధకమైన బొంబాయి పరిణామాలను వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు జాతీయ ప్రతిపక్షపార్టీలతో కలిసి శాంతియుత ఉద్యమాలు చేపడుతోన్న పోరాటాన్ని మెచ్చుకుంటూ జన సంఘర్షణ సమితి కన్వీనరు శ్రీ ఆర్. ఎం. అంజయ్య ఒక ప్రకటన చేశారు.

దేశరాజధానిలో ఇరానియన్లను దారుణంగా హింసించడం, దౌర్జన్యం జరుగుతున్నందున ఆ విషయాన్ని బహిర్గతపరుచుటలో ప్రసారసాధనాలు పక్షపాతధోరణి వహించడం, పార్లమెంటు సభ్యులు, పార్టీలు, స్వాతంత్ర్యసంఘాలు, రాజకీయ పార్టీలు ఇరాన్ దేశంలో ప్రజాభిప్రాయాన్ని కూడగట్టకపోవడం లేదని అంజయ్య మండిపడ్డారు.

భారతీయ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఇరానియన్లు జరుపుతున్న పోరాటాలకు ప్రజల మద్దతును సమీకరించడానికి జనసంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఒక ఉద్యమాన్ని చేపట్టనుందని శ్రీ అంజయ్య

చర్చిల్ కుమార్తె సారా మరణం

లండన్, సెప్టెంబర్ 28

బ్రిటన్ ప్రధాని ఇంగ్లాండ్ సర్ విన్‌స్టన్ చర్చిల్ కుమార్తె, రచయిత్రి సారా చర్చిల్ మరణించినట్లు ఆమె బంధువులు తెలిపారు. ఆమెకు యాభై ఏళ్ల ఆమెకు కొంతకాలంగా మధుమేహ వ్యాధి ఆమెకు లేదని అని బయటపడింది.

కుమారి సారా చర్చిల్ జీవితంలో చాలాసార్లు సంచలనం సృష్టించారు. 21వ ఏట బ్రిటిష్ హుస్సార్స్ విత్ ఆలివర్‌తో కలిసి ఆమె కారిడోయి నవలను మొదటిసారి ఆమె లోకానికి ఎక్కించింది. ఆ తరువాత ఆమె నటిగా, రంగస్థలనటిగాను మారింది. ఆ తరువాత కవయిత్రి, రచయిత్రి అయింది. ఆమె మూడుసార్లు పెళ్ళి చేసుకుంది.

బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ కుమార్తెగా ప్రతిష్ఠకెక్కినప్పటికీ ఆమె ఒక్కరే. చర్చిల్ కుమారుడు రాండోల్ఫ్ 1968లోను ఇంకో కుమార్తె డయానా 1963లోను మరణించారు.